International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2, March -2016, ISSN(O):2455-1678

# Journal Of Indian Languages & Literature

www.joill.in

## VOLUME 1 ISSUE 2 MARCH 2016

Copyright@ International Journal of Indian Languages and Literature

No portion of the material published in the International Journal of Indian Languages and Literature should be reproduced in any way form without the written permission of the editor.

Disclaimer

The views expressed by the authors do not necessarily represent those of the editor or publisher, or the management of International Journal of Indian Languages and Literature. Though every care has been taken to avoid errors, this journal is being published on the condition and understanding that all the information provided herein is merely for reference and must not take as having authority of or binding in any way on the authors, editor and publishes who do not owe any responsibility for any damage or loss to any person, for the result of any action taken on the basis of this work. The publisher shall be obliged if mistakes are brought to their notice.

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2, March -2016, ISSN(O):2455-1678

# Journal of Indian Languages & Literature

## ADVISARY COMMITTEE FOR JOILL

**Prof. V Kutumbashastry**
**President**
**International Association of Sanskrit Studies (IASS)**
**Former Vice Chancellor**
**Shri Somnath Sanskrit University**
**Veraval, Gujarat**

**Prof. Mudigonda Veera Bhadraiah**
**Retd. Professor & H.O.D.**
**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**

**Prof. Y.V. Ramana Rao**
**Retd. Professor, H.O.D.& Dean**
**Department of Hindi**
**School of Humanities**
**University of Hyderabad**

**Prof. D. Muni Ratnam Naidu**
**Director,**
**MVKR. International Telugu Centre**
**P.S.Telugu University**
**Hyderabad.**

**Prof. S Lakshminarasimham**
**Director of Research**
**French Institute of Pondicherry**
**Puducherry-605001**

**Dr. U. Vara Lakshmi,**
**Retd. Reader & H.O.D.**
**Department of Telugu**
**Bapatla Arts Collage**
**Sri Mallapragada Sreemannarayana Murthy,**
**Retd. Lecturer,**
**Editor For Kanaka Durga Prabha,Viswajanini and ManujaGeeta**

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2, March -2016, ISSN(O):2455-1678

# EDITORIAL BOARD for JOILL

**Editor in Chief**
**Ramabhadra Rao.Maddu Contact No: +91 767 596 9655**

**Managing Editor**
**Dr. S.L.V. Uma Maheswara Rao.**
**M.A., M.Phil., Ph.D.**
**Senior Diploma in Sanskrit**
**Department of Telugu. Contact No: +91 949 025 6347**
***E.Mail Id: managingeditor@joill.in***

**Members**
**Dr. T.Lakshmi Suguna,**
**Principal,**
**Matrusri Oriental Collage,**
**Jillellamudi. Contact No: +91 949 175 5866**

**Dr.Y. Reddy syamala,**
**Associate Professor,**
**Department of Lexicography,**
**P.S.Telugu University,**
**Hyderabad. Contact No: +91 984 969 7688**

**Dr. V. Bhasker Reddy,**
**Ph.D. in Telugu, H.O.D.,**
**Department of Telugu,**
**S.R.K.Government Collage,**
**Yanam, Puducherry. Contact No: +91 944 012 7967**

**Dr. K. Karuna Sri,**
**Ph.D. in Telugu,**
**Lecturer in Telugu,**
**D.K.Govt.College for Women,**
**SPSR Nellore. Contact No: +91 944 154 0317**

**Dr. N. Suresh Babu,**
**Ph.D. in Sanskrit, Ph.D. in Telugu,**
**Lecturer in Sanskrit,**
**Andhra Layola Collage,**
**Vijayawada. Contact No: +91 986 628 2107**

**Dr. Satya Narayana,**
**Ph.D. in Telugu,**
**Lecturer in Telugu,**
**Government Degree Collage,**
**Kovur, SPSR Nellore. Contact No: +91 944 073 2210**

**Dr. S.V.B.K.V.Gupta,**
**Ph.D. in Sanskrit,**
**Research Associate,**
**(Under Prof. S L Narasimham),**
**Department of Sansktit,**
**French Institute of Pondicherry,**
**Pondicherry. Contact No: +91 944 178 8551**

**Dr. Hema Chandran. Khara,**
**Ph.D. in English,**
**University of Cambridge(U.K.),**
**Associate Professor,**
**Department of English,**
**IIT – Chennai. Contact No: +91 944 596 8854**

**Dr. Mahesh Chandra Prajapati,**
**Ph.D. in Hindi,**
**JNV-Shajahanpur. Contact No: +91 945 458 5052**

**Dr. T. Sai Sankar Reddy,**
**Ph.D. in Telugu,**
**President, Telugu Bhasha Parirakshana Samiti.**
**Contact No: +91 944 163 3845**

**Mr. V. Eswara rao,**
**Associate Editor,**
**Sarat Chandrika Monthly Magazine.**
**Contact No: +91 975 540 6203**

**Mr. D. Mohan Babu,**
**H.O.D., Member in Board of Studies,**
**Department of Telugu,**
**Oakridge International Schools,**
**Hyderabad. Contact No: +91 988 559 2478**

*****

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2, March -2016, ISSN(O):2455-1678

# 'ఆశ'యం

వెయ్యి మైళ్ళ ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుంది. కానీ! చాలాసార్లు మొదటి అడుగు పడడమే కష్టమౌతుంది. దానికి కారణం, వెయ్యాలన్న ఉత్సాహం ఉన్నా, వేసే సామర్థ్యం ఉన్నా అవకాశం లేకపోవడమే. ఎవరైనా ఆ ఒక్క అవకాశం ఇవ్వగలిగితే బహుశా ఆ అడుగుకు ఆకాశమే హద్దు కావచ్చు. ఆ అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఎన్నో యువ అడుగులకు అవకాశం కల్పించడమే ఈ పరిశోధనా పత్రిక ఆకాంక్ష, ఆశయం. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సాగుతున్న సాహితీయజ్ఞం ఇది.

పుస్తక ప్రచురణ లేదా పత్రికా ప్రచురణ ప్రత్యేకించి సాహితీ పరిశోధనా పత్రిక ప్రచురణ అంటే చేతి చమురు భాగోతమే'. అది ఇంతకుముందు కానీ! ఇప్పుడు కానీ! ఇకముందు కానీ! అందువల్ల ఈ పత్రిక ప్రచురణకు తలా ఒక చెయ్యి వేసుకోక తప్పని పరిస్థితి. కేవలం అంతర్జాల నిర్వహణ, పత్రిక రూపకల్పన, ముద్రణకు అవసరమయ్యే ఖర్చుల్ని మాత్రమే వ్యాసకర్తల నుండి తీసుకోవడం జరుగుతుంది. ఈ పత్రిక కేవలం పుస్తకరూపంలో కావాలనుకొనే పాఠకులు మాత్రమే డబ్బు చెల్లించాలి. పుస్తకం అవసరంలేని పాఠకులకు అంతర్జాలంలో ఆన్‌లైన్ ఎడిషన్ (అంతర్జాల సంచిక) ఉచితంగా అందుబాటులో ఉంటుంది.

'చద్ది కంటే ఊరగాయ ఎక్కువ'న్నట్లు, ఒక విమర్శ / పరిశోధనా పుస్తకం లేదా వ్యాసం రాయడానికి పడే కష్టం కన్నా, దాన్ని ప్రచురించుకోవడానికి పడే కష్టం ఎక్కువ. ప్రథిత విమర్శకుల పరిస్థితే ఇది. యువ పరిశోధకుల సంగతి కైముత్యమే. కొన్ని నిబంధనల ప్రకారం కళాశాల అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు తమ వ్యాసాల్ని ప్రచురించచక తప్పని పరిస్థితి.

ఈ సంపాదక వర్గంలో ఒకరు రాసిన విలువైన ఒక పుస్తకం, కొన్ని వ్యాసాల్ని ప్రచురింపజేయడానికి అక్షరాలా ఒకటిన్నర సంవత్సరం కష్టపడాల్సి వచ్చింది. కొసమెరుపు ఏంటంటే, అంత కష్టపడ్డప్పటికీ ఆ పుస్తకం, వ్యాసం ప్రచురణకు నోచుకోలేదు. దానికున్న ఒకే ఒక్క కారణం ఆ పుస్తకం ఆర్థికంగా లాభసాటి కాకపోవడమే. అటువంటి ఇబ్బంది ఏ యువ పరిశోధకులకు, విమర్శలకు ఎదురు కాకూడదనే సత్సంకల్పమే ఈ పత్రికాప్రచురణకు పునాది.

**"నేను సైతం ప్రపంచాబ్జపు తెల్లరేకై పల్లవిస్తాను"**



# INDEX


| | | |
|---|---|---|
| 1. | శ్రీమద్రామాయణం - అత్యుతమ నాటకం<br>శ్రీ వాడ్రేవు సుందరరావు<br>డా॥ ఆర్. రామమోహన్ రావు<br>శ్రీమతి టి.ఎస్.వాణి | 1-16 |
| 2. | విశ్వనాధ వారి కైకేయి<br>డా॥ కె. కరుణశ్రీ | 17-21 |
| 3. | సంగీత రహస్య కళానిధి - భట్టు మూర్తి<br>డా॥ పులపర్తి శ్రీనివాసరావు | 22-29 |
| 4. | "శ్రీకృష్ణ చంద్రోదయం" కావ్య పరిశీలన<br>డా॥ కె.జ్యోతిలక్ష్మి | 30-40 |
| 5. | స్త్రీ వాద నవలలు - సామాజిక చైతన్యం<br>డా॥ దొడ్డి ప్రవీణ | 41-46 |
| 6. | తెలుగు నీతిశతకాలు - ఆపద్బాంధవ పథకాలు<br>డా॥ ముద్రబోయిన రామచంద్రరావు | 47-53 |
| 7. | మనుచరిత్ర - సాంఘికవిలువలు<br>డా. (శ్రీమతి)ఎం.ప్రఫుల | 54-58 |
| 8. | సామాజిక చైతన్యం<br>డా॥ నారాయణ సురేశ్‌బాబు | 59-64 |
| 9. | గురజాడ కవిత్వంపై ఆశుసాహిత్య ప్రభావం<br>డా॥ కె.వి.సత్యనారాయణ | 65-72 |
| 10. | స్మృతులు - ఆధునిక జీవనశైలి<br>డా॥ ఎస్.దివిజాదేవి | 73-79 |
| 11. | పద్మశ్రీ ఇనాక్ గారి కథల ముగింపు - విశ్లేషణ<br>డా॥ గోపవరం పద్మప్రియ | 80-85 |
| 12. | కవిత్రయ మహాభారతం - భగవద్గీత<br>డా॥ ఎస్.ఎల్.వి.ఉమా మహేశ్వరరావు | 86-101 |

# INDEX

13. करण - सम्प्रदान - अपादानानां तद्धितप्रदर्शनम् 102-106
Dr. S.V.B.K.V.Gupta

14. अलंकारशास्त्रे उपयोक्ताः लौकिकन्यायः 107-112
Avula Priyanka

15. कुमारसम्भव महाकाव्ये पर्यावरणस्य परिशीलनम् 113-119
Chanda Prakash

16. कृष्णायजुर्वेदीयधर्मसूत्रेषूपवर्णिताः -''सन्न्यासाश्रमधर्मा''120-127
Dr. Asavadi Sudhama Vamsi

17. नैषधीयचरिते वर्णाश्रमधर्माः 128-133
Dr. Anupama Ryali

18. Head of the country in the past and present scenario with special reference to Agni Purana 134-140
L. Sreelatha

19. Geeta and Free Will 141-150
Satish Kumar Dogra

20. महाभारते पूरुषार्थ चतुष्टयम् 151-161
Dr. S.L.B.Sankara Sarma

21. द्रौपदी - आदर्श नारी 162-165
Vangara Padmasavitri

# శ్రీమద్రామాయణం – అత్యుత్తమమైన నాటకం

**1. వాడ్రేవు సుందర్రావు, వాణిజ్య శాస్త్రోపన్యాసకుడు**

**చరవాణి: 9441540317**

విద్యుల్లేఖ: *vadrevusundarrao@gmail.com*

**2. డా॥ ఆర్ రామమోహనరావు, రీడర్, తెలుగు విభాగం**

**3. టి.ఎ.ఎస్. వాణి, స్కూల్ అసిస్టెంట్, (తెలుగు)**

వాల్మీకి గిరి సంభూతా రామసాగర గామినో ।
శ్రీమద్రామాయణే గంగాపునాతి భువనత్రయమ్ ॥

వాల్మీకి అనే పర్వతాలలో పుట్టి, రామసాగరం వైపు ప్రవహించిపోయే, ఈ రామాయణ గంగ ముల్లోకాలనూ పావనం చేస్తోంది అంటున్నారు పెద్దలు. రామాయణం మహాకావ్యం. అంతేకాదు, అది ఆదికావ్యం కూడా! భారతీయ సంస్కృతికి అచ్చమైన ప్రతిబింబం రామాయణం. భారతీయతకు అది సూక్ష్మమైన సూత్రం, విపులమైన వ్యాఖ్యానం కూడా. వేలాది సంవత్సరాలుగా జాతి మనుగడకు అవసరమైన సకలధర్మాలనూ ప్రతిపాదిస్తూ, దారి చూపిస్తున్న దివ్యకావ్యం అది. రామాయణం ఒక మతానికో, ఒక జాతికో చెందిన కావ్యం కాదు, అది సమస్త మానవాళికీ ధర్మనిర్దేశం చేసే కావ్యం. ఆ కావ్యంలోని ప్రతిపాత్రా తనదైన రీతిలో, తగిన పద్ధతిలో ప్రవర్తిస్తుంది. తన ధర్మాన్ని తగిన సమయంలో, తగు విధంగా ప్రదర్శిస్తుంది. రామాయణ పాత్రల్లో ఏ పాత్ర గొప్పదనం ఆ పాత్రదే. ఎవరి ప్రత్యేకత వారిదే. అయినా అన్ని రామాయణ పాత్రల్లోకి మిన్నగా కన్పించేది, రామపాత్ర. శ్రీరామచంద్రుడు మర్యాదా పురుషోత్తముడు. మాననీయుడు. భారతీయ సాహిత్యంలో,... ఒక్క భారతీయ సాహిత్యంలోనే కాదు విశ్వసాహిత్యంలోనే అంత గొప్పపాత్ర మరోటి కన్పించదు. ధర్మమే ఆతడు. ఆతడే ధర్మం. అందుకే వాల్మీకి మహాముని రామాయణంలో ఈ విధంగా అంటాడు

రామో విగ్రహవాన్ ధర్మ: సాధు: సత్యపరాక్రమ: ।
రాజా సర్వస్య లోకస్య దేవానాం మఘమానివ ॥ 1

మానవాళికి అత్యంత ఆవశ్యకాలైన స్వధర్మం, పుత్రధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం... మీదు మిక్కిలి మానవ జీవన ధర్మాన్ని ఉపదేశిస్తూ గొప్పకావ్యంగా, గొప్ప

ధర్మగ్రంథంగా, గొప్ప ఇతిహాసంగా విలసిల్లుతోంది శ్రీమద్రామాయణం. ఇంత గొప్పదైన శ్రీమద్రామాయణానికి శిరస్సు వంచి వినమ్రంగా నమస్కరిస్తూ, నాటకం గురించి పరామర్శిద్దాం.

ఆంగికం భువనం యస్య
వాచికం సర్వ వాఙ్మయం ।
ఆహార్యం చంద్రతారాది
తం వందే సాత్త్వికం శివమ్ ॥ 2

నాటకం… ఈ మాటే ఎంతో మధురమైనది. మరెంతో మహత్త్వపూర్ణమైనది. ఈ సృష్టి ఎంతగొప్పదో నాటకం అంతగొప్పది. సృష్టి నిర్మాణంలో ఎంతటి సంఘర్షణను చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు అనుభవించాడో, నాటక నిర్మాణ, ప్రయోగాలలోనూ దర్శకుడు అటువంటి ప్రయాసనే పొందవలసి వస్తుంది. భగవత్ సృష్టిలోని మహోన్నత, విలక్షణత, సంక్లిష్టత లోకంలోని అన్ని సాహితీ ప్రక్రియలకన్నా నాటకంలోనే ఎక్కువగా ప్రతిబింబిస్తాయి. అందుకే “కావ్యేషు నాటకం రమ్యం” అన్నారు పెద్దలు. నిజానికి సకల భాషలలో వెలువడ్డ అనంతమైన సాహిత్యంలో నాటకానికి సమానమైన ప్రక్రియ మరొకటిలేదు. ముఖ్యంగా మానవజీవన సమస్యల్ని, సంఘర్షణల్ని విశ్లేషించి, వివరించి, ప్రతిబింబించి, పరిష్కారాల్ని సమర్థవంతంగా సూచించడంలో నాటకానికి మించిన సాధనమూ లేదు. ఆయుధమూలేదు. నాట్యవేద ప్రణీతయైన భరత మహాముని ఈ మాటను ఎన్నడో విస్పష్టంగా పేర్కొన్నాడు.

యోయం స్వభావో లోకస్య సుఖ దు:ఖసమన్విత: ।
సోఙ్గాద్యభినయోపేత: నాట్యమిత్యభిదీయతే ॥ 3

సుఖదు:ఖ సమన్వితమైనది ఈలోకం. అసలు జీవన లక్షణమే సుఖదు:ఖాల కలయిక. అవి రెండూ ఒకదానితో మరొకటి కలిసే వుంటాయి. ఆ రెండింటి సమ్మేళనమే మానవజీవితం. అటువంటి లోకస్వభావాన్ని అంగాభినయాదులతో ప్రదర్శించడమే నాట్యము లేదా నాటకం అవుతుంది. ఈ సుఖదు:ఖ సమ్మిళమైన లోకవృత్తిని ప్రదర్శిస్తూనే, మానవవ్యక్తిత్వాలకు రూపకల్పన చేస్తూనే, మానవుల అంతర్గత ఆర్ద్రతల్నీ, వేదనావేదనల్ని, ఆవేశకావేశాల్నీ, జీవశక్తితో అభివ్యక్తం చేసే కళాత్మక చేతనా చిత్రమే నాటకం. ఒక్కమాటలో చెప్పాలంటే నాటకమే సాహిత్య వికాసంలో చివరి అంకం. అందుకే “నాటకాంతం హి సాహిత్యం” అన్నారు విజ్ఞులు.

నాటకం భారతదేశంలో ఒకనాడు ఎంతగానో గౌరవించబడిన గొప్పప్రక్రియ. ప్రాచీన అలంకారికులు నాటకాన్ని, నటనను ఎంతో ఉన్నతంగా చూశారు. వారి దృష్టిలో నాటకం "మహాయాగ సమానమైన ప్రక్రియ." నాటకాన్ని నాటక ప్రయోగ సంబంధమైన సమస్త విజ్ఞానాన్నీ, విశేషాల్నీ "నాట్యవేదం" అంటూ, నాటక ప్రయోగానికి ఎనలేని గౌరవమిచ్చాడు భరత మహాముని లోకశ్రేయస్సును కాంక్షించి చేసే క్రతువులకెంత గౌరవముందో, నాటకానికీ అంత విలువనిచ్చి "నాటకం ఓ విశిష్టమైన క్రతువు" అంటూ నాటకాన్ని ప్రస్తుతించాడు. ఇక సాక్షాత్తూ కవికుల గురువైన కాళిదాసు, నాటకాన్ని "చాక్షూషమైన యజ్ఞం" అంటూ, నాటక ఔన్నత్యాన్ని హిమాలయాలంత ఎత్తున నిలిపాడు.

## శ్రీమద్రామాయణం – భారతీయ నాటకం :

వాల్మీకి మహాముని రామాయణ మహాకావ్యరచన చేసిన నాటికి, మనదేశంలో... నాటకం అనే ప్రక్రియ వెలుగు చూసినట్లు ఆధారాలు లేవు. మనకు లభిస్తున్న సుప్రసిద్ధమైన సంస్కృత నాటకాలన్నీ తదనంతరం కాలానికి చెందినవే. ప్రసిద్ధ సంస్కృత నాటకకర్తలు, నాటక రచనలు చేయకముందే వాల్మీకి రామాయణం వెలువడింది. అయితే ఆదినుండి, ఫలశ్రుతి వరకూ, ఆదికాండం నుండీ ఉత్తర కాండం వరకూ అద్భుతమైన రీతిలో నాటక లక్షణాలను, నాటకీయతను ప్రదర్శించింది. కథా సంవిధానంలో, రచనాశైలిలో, సంభాషణల్ని తీర్చిదిద్దడంలో, పాత్రపోషణలో, పాత్రల ఔచిత్య పరిపోషణలో, సన్నివేశరూపకల్పనలో, రససృష్టిలో, రసనిర్వహణలో ఇలా... ఒక్కటేమిటి... సర్వవిధాలా శ్రీమద్రామాయణంలో అపూర్వమైన నాటక నిర్మాణ, సంవిధాన ప్రతిభ కన్పిస్తుంది. వేటిని నాటకలక్షణాలుగా అలంకారికులు ప్రవచించారో ఏవి నాటకానికి అతిముఖ్యమైనవని భావించి నాటకకర్తలు తు.చ తప్పక అనుసరించారో, ఆ నాటక లక్షణాలన్నీ శ్రీమద్రామాయణంలో ఎంతో అందంగా కన్పిస్తాయి. ఎంతో గొప్పగా పోషించబడ్డాయి కూడా! ఇది చాలా చిత్రమైన విషయం. నిజానికి ఆనాటికి నాటకం ఆవిర్భావమే జరగలేదు. నాటక లక్షణాలను ఎవరూ నిర్దేశించలేదు. అలంకారికులు చెప్పిన నాటకలక్షణాలు, శ్రీమద్రామాయణంలో ఏ విధంగా దర్శనమిస్తాయో, శ్రీమద్రామాయణంలో నాటకీయత ఎలా పోషించబడిందో చూసే ఓ చిన్నప్రయత్నమే ఈ వ్యాసం.

## నాంది, ప్రస్తావన – వాల్మీకి రామాయణం:

ప్రారంభ సూచకమైనది నాంది. నాటక లక్షణాలలో నాంది కెంతో ప్రాముఖ్యత ఉంది.

నాందిలేని నాటకం లేదు, ఉండదు, ఉండకూడదు కూడా! నాంది ఎలా ఉండాలి? శ్లోకరూపంలోగానీ, పద్యరూపంలోగానీ, గీతారూపంలో గానీ నాంది ఉండాలి. ఈ నాందిలో శ్రీకారంగానీ,

ఆశీర్వచనంగానీ, నమస్సుగానీ, వస్తునిర్దేశంగానీ ఉండాలి. "నందయతీతి నాంది" అని, బహుళప్రచారంలో ఉన్నమాట. నాందీ పద్యంలో ఎనిమిదిగానీ, పన్నెండుగానీ, ఇరవై రెండుగానీ పదాలుంటాయి.

నాంది తరువాత ప్రస్తావన ఆరంభించబడుతుంది. దీనిని సూత్రధారుడు నటితోగానీ, విదూషకుడితోగానీ, మారిషుడితోగానీ నిర్వహిస్తాడు. ఇందులో ఆనాటకానికి సంబంధించిన అనేక అంశాలు, కవికాలాదులు, కృతిభర్త పరిచయం వంటివి ఎన్నో ఉంటాయి.

వాల్మీకి రామాయణంలో నాంది ఎంతో గొప్పగా రూపుదిద్దుకొంది. కావ్యం యొక్క బాహ్యవస్తువునే కాక, అంతర్గత భావనను కూడా ఎంతో హృద్యంగా ప్రకటిస్తుంది వాల్మీకి రామాయణంలో నాంది. ఈ నాందిని రెండు కోణాలలో దర్శించవచ్చు.

1. రామాయణ తొలి శ్లోకం దృష్టిలో నాంది. 2. వాల్మీకి తొలిశ్లోకం దృష్టిలో నాంది.

## వాల్మీకి రామాయణం – బాలకాండలో తొలిశ్లోకం – నాంది:

వాల్మీకి రామాయణం బాలకాండలో ప్రథమసర్గలో తొలిశ్లోకంలో మొదటి అక్షరమే ఓమ్ అని ప్రారంభమవుతుంది. సకలసృష్టికీ ఆధారభూతమైన ఓంకారంతోనే, వాల్మీకి రామాయణం ఆరంభమవుతుంది. కవి చెప్పబోతున్న గొప్ప కథ గురించిన, నాంది ఈ తొలిమాటలోనే కన్పిస్తుంది. తన ఆశ్రమానికి విచ్చేసిన తపస్స్వాధ్యాయ నిరతుడు, వాగ్వేత్తలలో శ్రేష్ఠుడు, ముని పుంగవుడు అయిన నారదుడ్ని ప్రశ్నించాడు వాల్మీకి.

ఓమ్ తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్ ।
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్ముని పుంగవమ్ ॥ 4

తొలిశ్లోకమే ఒక గొప్పకథకి నాంది పలికింది వాల్మీకి పరిపప్రచ్ఛ అంటాడు. పరిప్రశ్నము అంటే ఆత్మజ్ఞానాన్ని గురించి శిష్యుడు గురువును అడిగే ప్రశ్న. లోకం దృష్టిలో ఈ శ్లోకం నరుడి గురించిన చర్చ, లోపలి దృష్టిలో అది బ్రహ్మను గురించిన చర్చ.

ఆ తరువాత మూడు శ్లోకాలలో వాల్మీకి మహాముని, రామచంద్రుడి గురించి మరింతగా ప్రస్తావిస్తూ, సకలసద్గుణ సంపన్నుడు, సదాచార పరుడు, సకలప్రాణులకు హితము గూర్చేవాడు... అంటూ పదహారు లక్షణాలు చెప్పి, ఇంతగొప్పవ్యక్తి ఎవరో చెప్పండి నారదా? అని అడిగాడు. ఇలా వాల్మీకి మహాముని ప్రశ్నించడంలోనే, రామాయణ కథలోని నాయకుడి ఔన్నత్యం మన కళ్లముందు కన్పిస్తుంది. ఇదంతా వాల్మీకి నారదుల మధ్య సాగిన సంభాషణకు సంబంధించిన కథ.

మరి వాల్మీకి నోట అసంకల్పితంగా వెలువడిన శ్లోకం దృష్టిలో రామాయణంలో నాందిని చూద్దాం. నారదమహర్షి అంతా చెప్పి వెళ్లిపోయాక, ఒకనాడు తమసానదీ ప్రాంతంలో, స్నానానికి వెళ్లిన వాల్మీకి మహామునికి ఓ హృదయ విదారకమైనదృశ్యం కన్పించింది. ఓ క్రౌంచపక్షుల జంట, ఆనందంతో విహరిస్తూ, ప్రేమ సూచకంగా మధుర కూజితాలు చేస్తున్నాయి. మనోహరమైన ఆదృశ్యాన్ని చూసి వాల్మీకి మహాముని ఎంతో పొంగిపోయాడు. అంత అందమైన దృశ్యం క్షణంలో మటుమాయమైపోయింది. ఒక బోయవాడు వేటకువచ్చి, ఆపక్షుల్ని చూసి, వాడి మొనకలిగిన బాణంతో మొగపక్షిని కొట్టగానే, అది నేలమీద పడి, గిలగిలా తన్నుకొంటోంది. అంతవరకూ ఆ పక్షితో క్రీడిస్తున్న ఆడపక్షి, ఆ హఠాత్సంఘటనకు తట్టుకోలేకపోయి, కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. హృదయ విదారకమైన ఆ దృశ్యాన్ని చూసి, వాల్మీకి హృదయం కరిగిపోయింది. ఇంతలో ఎదురుగా బోయవాడు కన్పించగానే, వాల్మీకి ఆవేదన క్రోధమయ్యింది. ఆ క్రోధం నుండి అసంకల్పితంగా వాల్మీకి నోట ఓ శ్లోకం వెలువడింది. ఇదే వాల్మీకి రామాయణాన్ని, మొత్తంగా మనకళ్ల ముందు చూపించే అద్భుతమైన శ్లోకం.

మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ్ష శాశ్వతీ: సమా: ।
యత్ క్రౌంచమిథునాదేకమ్ అవధీ: కామమోహితమ్ ॥ 5

ఈ శ్లోకంలో వాల్మీకి మహాముని ఆ బోయవాడిని శపించినట్లు కన్పిస్తుంది. దుర్మార్గుడైన బోయవాడా! ఇంత ఆనందంతో ఉన్న క్రౌంచపక్షుల జంటలో ఓ పక్షిని చంపిన నీవు, ఇక ఎక్కువకాలం జీవించవు. అంటే అల్పాయుష్కుడి అవుతావు అని. కానీ, ఈ మంగళాచరణ శ్లోకం (నాందీశ్లోకం) లో, గొప్ప అంతరార్థం ఇమిడి ఉందని, వాల్మీకి ఈ ఒక్కశ్లోకంలోనే, రామాయణ కథని వెల్లడించాడని అంటారు పండితులు.

1. మా+నిషాద = లక్ష్మీదేవి అవతారమైన సీతాదేవిని చేపట్టిన రామా!
   ఇది బాలకాండలోని సీతాకళ్యాణం కథ.
2. ప్రతిష్ఠాం, త్వం, ఆగమ: = పితృవాక్యపాలనచేసిన రాముడు.
   ఇది అయోధ్యకాండ.
3. శాశ్వతీ: సమా: = ఆడిన మాట తప్పకుండా పదునాల్గేండ్ల అరణ్యవాసం.
   ఇది అరణ్యకాండ.

4. క్రౌంచమిథునాత్ = ఇది వాలివధ.

కిష్కింధా కాండ కథ సూచితము

5. ఏకమ్ = ఏకైక వీరుడు, అసహాయశూరుడైన ఆంజనేయుడు.

ఇది సుందరకాండ

6. అవధీ: = రావణవధ,

యుద్ధకాండ.

7. కామమోహితమ్ = వనవిహార ఆసక్తి చూపిన సీతకథ.

ఉత్తరకాండ వృత్తాంతము.

ఇలా రామాయణంలోని తొలిశ్లోకమే సర్వవిధాలా నాందిని ప్రతిష్ఠించడం స్పష్టంగా కన్పిస్తుంది.

## శ్రీమద్రామాయణం – ప్రస్తావన:

మెల్లిగా ఆశ్రమానికి చేరాడు వాల్మీకి. అతడి కళ్లముందు రక్తంలో గిలగిలా కొట్టుకొంటున్న పక్షే కన్పిస్తోంది. అంతులేని దుఃఖంతో ఉన్న వాల్మీకి మునిశ్రేష్ఠుడి ముందు ప్రత్యక్షమయ్యాడు బ్రహ్మదేవుడు. బ్రహ్మదేవుడ్ని అంత హఠాత్తుగా చూసి, ఆశ్చర్యపోయాడు వాల్మీకి. చతుర్ముఖుడికి సకలమర్యాదలూ చేసాడు కానీ, ముని మనస్సులో ఆ దృశ్యమే కదలాడుతోంది. అనుకోకుండా మళ్లీ “మానిషాద” అన్న శ్లోకాన్ని పఠించాడు. ముని మనస్సులో విషయాన్ని గ్రహించినట్లుగా, ఒక చిరునవ్వునవ్వి, రామాయణ కథను క్లుప్తంగా ప్రస్తావించి, రామాయణ కథని, తప్పకుండా రచించు అంటూ ఆనతిచ్చాడు బ్రహ్మదేవుడు.

నాటకానికి ప్రస్తావన వంటిది ఈదృశ్యం. అంతేకాదు శ్రోతలకి పెద్దనాటక కథని క్లుప్తంగా చూపిస్తూ, నాటకం చూడాలనే ఆసక్తిని ద్విగుణీకృతం చేసే ప్రయత్నం వంటిది ఈ సన్నివేశం. నీచేత వ్రాయబడుతున్న రామాయణం ఎంతోగొప్ప కావ్యం అవుతుంది. భూమి మీద పర్వతాలు ఎంతకాలం నిలచిఉంటాయో, నదులు ఎంతకాలం ప్రవహిస్తాయో రామాయణం అంతకాలం నిలుస్తుంది. నీ కీర్తి ప్రతిష్ఠలు ముల్లోకాలలో వ్యాప్తిస్తాయి అంటూ దీవించి, విరించి అంతర్ధానం అయ్యాడు. యావత్ స్థాస్యంతి గిరయ: సరితశ్చ మహీతలే ।

తావద్రామాయణకథా లోకేషు ప్రచరిష్యతి ॥6 బ్రహ్మ మాట యథార్థమయ్యింది.

## శ్రీమద్రామాయణం - ఇతివృత్తం:

ఏ నాటకానికైనా ప్రధానంగా కావలసింది గొప్పకథ. అది మానవజీవనానికి దగ్గరగా ఉండే కథ కావాలి. ఇంకా ఆ మాటకొస్తే, మానవజీవన వేదనావేదనల్ని, జీవన సంఘర్షణల్ని స్పర్శించే కథ కావాలి. మానవుల బరువు బాధల్ని, కష్టనష్టాల్ని ప్రతిబింబించే కథ కావాలి. వాటన్నింటితోనూ సాగుతూ, గొప్పస్ఫూర్తిని పంచే కథ కావాలి. వాల్మీకి రామాయణకథ, అచ్చంగా ఇటువంటికథే. ఈ కథ నిండా మనది అనుకొనే ఆత్మీయమైన స్పర్శ కన్పిస్తుంది. చెప్పలేనంత దగ్గరతనం దర్శనమిస్తుంది. అంతేకాదు, నిజానికి రామాయణ కథ కూడా అంతగొప్పది.

నాస్తి గంగా సమం తీర్థం, నాస్తి మాతృసమో గురు: ।
నాస్తి విష్ణు సమో దేవో, నాస్తి రామాయణాత్ పరమ్ ॥ 7

గంగవంటి పవిత్రజలం, కన్నతల్లితో సమానమైన గురువు, విష్ణుదేవుని వంటి దేవుడు, రామాయణం వంటికావ్యం లేవు.

తాను చెప్పబోయే కథ గురించి వాల్మీకికి గొప్ప నమ్మకం ఉంది. నిజానికి ఏ నాటక కర్తకైనా ఉండవలసిన గొప్పలక్షణం అదే. తాను తీసుకొన్న ఇతివృత్తంపై గొప్ప విశ్వాసం ఉండాలి. అంతేకాదు, వాల్మీకి చెప్పే ఈ రామాయణ కథ పరమాద్భుతం. భవిష్యత్‌కు మార్గదర్శకం, సర్వకాలీన, ఆచరణయోగ సూత్రాల సమాహారం.

ఆశ్చర్యమిదమాఖ్యానం మునినా సంప్రకీర్తితమ్ ।
పరం కవీనామాధారం సమాప్తం చ యథాక్రమమ్ ॥ 8

అంటూ గొప్ప ఆత్మవిశ్వాసంతో ప్రకటించాడు వాల్మీకి.

నామసార్థక్యం - నాటకం - శ్రీమద్రామాయణం:

ఏ కావ్యమైనా, అది కథ అయినా, నాటకమైనా, నవలైనా నామసార్థకత అనేది ముఖ్యలక్షణం. పెట్టిన పేరులోని కావ్యకథ అంతా ప్రతిఫలించాలి, కావ్యలక్షణం, లక్ష్యం పరిపూర్ణంగా అవగతం కావాలి. సామాన్యుడి నుండి అసామాన్యుడి వరకూ, పండితుడి నుండి పామరుడి వరకూ సర్వులూ ఆ కావ్యాన్ని గుర్తుపెట్టుకొనేలా పేరు పెట్టాలి. వాల్మీకి ఈ విషయంలో చాలా ఆలోచించాడు.

కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్ ।
పౌలస్త్యవధమిత్యేవ చకార చరిత వ్రత: ॥ 9

రామాయణకథలో ఉన్న మూడు ప్రధానమైన సంఘటనలను చూసి వాల్మీకి దీనికి రామాయణమని, సీతాచరిత్రమనీ, పౌలస్త్యవధ అనీ మూడు పేర్లతో పిలిచాడు ఇలా మూడుపేర్లున్నా, ఇది రామాయణం అన్న నామంతోనే జగద్విఖ్యాతి చెందింది. ఇందులోనే కథ యొక్క అర్థం, అంతరార్థం స్పష్టమౌతున్నాయి. ఇది రామస్య అయనమ్, అంటే రాముడి ప్రయాణం అని ఒక అర్థం. రాముడి చరితమని మరొక అర్థం. దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేయడానికి శ్రీరామచంద్రుడు సాగించిన గొప్పప్రయాణమే ఈ రామాయణం. అందుకే ఈ కథ అన్నివిధాలా నామసార్థకత కలిగి ఉంది.

## నాటకం – నాయకుడు – వాల్మీకి రామాయణం:

నాటకానికి నాయకుడు ప్రధానం. నాయకుడు ఎలా ఉండాలి?

భారతీయ కావ్య నాయకుల్ని ప్రధానంగా నాలుగు విధాలుగా పేర్కొంటారు.

1. ధీరోదాత్తుడు, 2. ధీరోద్ధతుడు, 3. ధీరశాంతుడు, 4. ధీరలలితుడు.

రామాయణంలో రాముడికి ఈ అన్ని లక్షణాలు ఉంటాయి. ఆయన మర్యాదారక్షకుడు, పరబ్రహ్మ పరమాత్మ, ధర్మరక్షణార్థం అవతరించిన మహాపురుషుడు. సద్గుణసాగరుడు. రాముడి గొప్పదనాన్ని వర్ణిస్తూ, వాల్మీకి మహాకవి, సాక్షాత్తూ కైకనోట, రాముడు ధర్మజ్ఞుడనీ, జితేంద్రియుడనీ, సత్యవాదీ, పవిత్రుడు అనీ పలికిస్తాడు. అంతేకాదు, వనవాసానికి వెళ్లాలి నీవు అని కైక చెప్పినప్పుడు శ్రీరాముడి ముఖంలో ఎటువంటి విచారం కనబడలేదు సరికదా, ఆయన ముఖకమల శోభ ఎప్పటివలే ప్రకాశిస్తూనే ఉందిట. రామపాత్ర మానవజీవితాలకు దూరంగా సాగే పాత్రకాదు. మహిమలూ, మంత్రాలూ ప్రదర్శించే పాత్రకాదు. మానవులందరిలా ఉద్వేగాలను, ఆలోచనలను ఆవేదనలను, ఉన్నవి ఉన్నట్లుగా ప్రదర్శించేపాత్ర అది. రామపాత్ర నేలమీద నడిచే పాత్ర. పండితపామరులందరికీ సమానంగా ఆత్మీయమైన పాత్ర. వాల్మీకి రామాయణంలో సందర్భాన్ని బట్టి ఎన్నో విధాలుగా హితోపదేశం చేస్తుంది రామపాత్ర. ఆ మాటలు మనందరికీ ఎల్లవేళలా శిరోధార్యాలు. ముఖ్యంగా ఈనాటి యువతీయువకులకు కాలం విలువ గురించి చెప్పే. ఎన్నో మాటలు చెబుతాడు రాముడు.

అత్యేతి రజనీ యాతు సా న ప్రతినివర్తతే ।
యాత్యేవ యమునా పూర్ణా సముద్రముదకాకులమ్ ॥ 10

పోయినరాత్రి తిరిగిరాదు. సముద్రంలో కలిసిపోయిన యమున నీరు తిరిగి యమునలోకి రాదు. అందుకే కాలం చాలా… చాలా… విలువైనది అంటాడు రాముడు.

రాముడు గొప్పనాయకుడు. రామ అన్న పిలుపే మన మనసును పవిత్రం చేస్తుంది. సద్గుణసాగరుడు రాముడు. సత్య, దయ, క్షమ, మృదుత్వ, ధీరత్వ, వీరత్వ, గాంభీర్య, పరాక్రమ, నిర్భయత్వ, వినయ, శాంత, ప్రజారంజకత్వ, లోకప్రియ లక్షణాలు రామభద్రుడిలో అద్భుతంగా వికాసం చెంది, దర్శనమిస్తాయి మనకు. అందుకే నాయకుడి పరంగా, శ్రీమద్రామాయణం అత్యుత్తమైన నాటకం.

## నాటకం - నాయిక - శ్రీమద్రామాయణం :

నాటకపరంగా నాయిక పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. నాయికలేని నాటకాలు, నాటికలు అంత అందంగా ఉండవు. ఒకవేళ అవి, ప్రజామోదాన్ని పొందినా, నాయికలేని వెలితి అందులో ఎక్కడో ఓ చోట కన్పిస్తూనే ఉంటుంది.

రామాయణకావ్యానికి సీతమ్మతల్లి నాయిక. నిజానికి రామాయణంలో సీతమ్మ నాయిక మాత్రమే కాదు. రామాయణ కథకే ఆధారం. ఆమె వల్లనే రామాయణకావ్యం ఎంతో ఉదాత్తంగా రూపొందింది.

స్త్రీలు ఎలా ఉండాలి? పాతివ్రత్యమంటే ఏమిటి? భార్యాభర్తల అనుబంధం ఏమిటి? ఇటువంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానమే జానకీదేవి చరితం...

స్త్రీకి భర్త ఎటువంటివాడు? అన్నదానికి, సీతమ్మ ఎంత అందంగా చెబుతుందో చూడండి.

న పితా నాత్మజో నాత్మా న మాతా న సఖీజన: ।
ఇహ ప్రేత్య చ నారీణాం పతిరేకో గతిస్సదా ॥ 11

ఇహలోకంలోనూ, పరలోకంలోనూ భార్యకు భర్త తోడిదే జీవితం అంటూ తనపాత్ర ఔన్నత్యాన్ని విస్పష్టంగా వెల్లడిస్తూ, అరణ్యవాసానికి తననూ తీసుకువెళ్లమని అర్థిస్తుంది.

అయితే ఆమె ఎంత చెప్పినా, తనతో అరణ్యవాసానికి ఆమెను తీసుకువెళ్లడానికి రాముడు ఇష్టపడడు. అప్పుడు అంత వినయంతురాలైన సీతా, ఓ సాధారణ స్త్రీలాగే భర్తను గమ్మత్తుగా దెప్పిపొడుస్తుంది. వాల్మీకి ఈ ఘట్టంలో ఎంత అందమైన శ్లోకం వ్రాశాడో చూడండి.

కిం త్వా- మన్యత వైదేహ: పితా మే మిథిలాధిప: ।
రామ జామాతరం ప్రాప్య స్త్రియం పురుష విగ్రహమ్ ॥ 12

భర్తమీద చాలా కోపం వచ్చిన ఓ సాధారణ స్త్రీ ఎలా మాట్లాడుతుందో, సీతమ్మ కూడా అలాగే అంటుంది. నన్ను ఇక్కడ వదిలి, నీవొక్కడివే వనవాసానికి వెడితే, నా అల్లుడు ఆకారంలో

పురుషుడు కానీ, స్వభావంలో స్త్రీ అని మిథిల ప్రభువైన మాతండ్రి జనక మహారాజు, తలుస్తారేమో. అంటూ, భర్తలోని పురుషత్వ భావనని వేళాకోళం చేస్తుంది. ఇక్కడ ఆమె తెలివితేటల్ని, సంభాషణాచాతుర్యాన్ని వాల్మీకి ఎంతో అందంగా ప్రదర్శించి చూపించాడు.

ఇలా త్యాగం, శీలం, నిర్భయత్వం, శాంతి, క్షమ, సౌహార్ద్రం, సహనశీలత, ధర్మ పరాయణత అన్నిటికీ మించి, అనన్యసామాన్యమైన పతిభక్తి సీతలో ఎంతో గొప్పగాకన్పిస్తాయి.

శ్రీమద్రామాయణంలోని ఇతరపాత్రలు

రామాయణంలో అసంఖ్యాకమైన పాత్రలు ఉన్నాయి. అందులో చెప్పుకోదగ్గవి ఒక రెండు వందల వరకూ ఉంటాయి. నిజానికి నాటకానికి ఇన్ని పాత్రలు చాలా ఎక్కువ.

వీటన్నింటినీ గుర్తుపెట్టుకోవడం చాలా కష్టం. సముచితమైన ప్రాధాన్యత కల్పించడం ఇంకా కష్టం. వాల్మీకి గొప్పదనం ఇక్కడే కన్పిస్తుంది.

ఆనాటికి నాటకం అనే మాట తెలియకపోయినా, వాల్మీకి ఓ గొప్ప నాటక సూత్రాన్ని పాటించాడు. అన్నివందల పాత్రలు ఉన్నా, అతి ముఖ్యమైన సన్నివేశ నిర్మాణంలో, కొన్ని పాత్రల్నే ప్రవేశపెట్టాడు. సంఘర్షణ అంతా కేవలం ప్రధానపాత్రల మధ్యనే సాగడం చూస్తాం. ప్రముఖ పాత్రలతోనే, ముఖ్యమైన ఘట్టాలన్నీ సాగుతాయి. రెండు మూడు పాత్రల మధ్య నడిచే సంఘటనలన్నీ పూర్తి నాటకంలా కన్పిస్తాయి. కళ్లముందు దృశ్యం కదలాడుతుంటుంది.

దశరథుడు – కైక ఘట్టం ఓ అద్భుతమైన నాటకం. కైక – మంధర, రాముడు – సీత, రాముడు – లక్ష్మణుడు, సీతా–ఆంజనేయుడు ఇలా ఎన్నో సంవాదాలలో కవి పాత్రల్లోకి ప్రవేశించి, పాత్రలచేతనే మాట్లాడించి తాను పాత్రలకు దూరంగా ఉంటాడు. అందువల్ల రామాయణంలో పాత్రలు మాత్రమే కన్పిస్తాయితప్ప కవి కనబడడు. ఇదే గొప్ప నాటకకర్తకి ఉండవలసిన లక్షణం. నాటకమే కనబడాలి తప్ప, నాటకకర్త కనబడకూడదు.

రాముడు, రావణుడు, లక్ష్మణుడు, హనుమంతుడు, సీత, మండోదరి వంటి పెద్దపాత్రలతో పాటుగా వశిష్ఠ విశ్వామిత్రులు, అహల్య, జాంబవంతుడు, తార, సుగ్రీవుడు, వాలి, సుషేణుడు, విభీషణ, కుంభకర్ణులు, త్రిజట, మంధర వంటి పాత్రలు కూడా తమ స్థాయికి తగినట్లు కన్పిస్తాయి. అంతేకాక అంత పెద్ద రామాయణంలోనూ, అహల్య, మంధర వంటి చిన్నపాత్రలూ ప్రేక్షకుల మనస్సుల్లో చిరకాలం నిలిచిపోతాయి. ఈ పాత్రల్లో వాల్మీకి రచనాసామర్థ్యం ఎంతో స్పష్టంగా కన్పిస్తుంది.

**రసపోషణ – నాటకం – రామాయణం:**

నటనకు మూలం రసం. నాటకానికి మూలం రసపోషణ. అంతేకాదు, భారతీయ సాహితీరంగానికి మూలభూతమైనది రససిద్ధాంతం. ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్రాన్ని అనుసరించి చూస్తే, సౌందర్యాస్వాదం అంటే మిశ్రమప్రవృత్తి. దాని సంయోజకత్వాలలో మొదటిది ఆనందం. రెండోది విస్మయం. భారతీయ కావ్యశాస్త్ర మాలసిద్ధాంతాలైన రససిద్ధాంత, అలంకార సిద్ధాంతాలకు ఆధారం ప్రీతి, విస్మయం అనే భావాలే.

రసం గురించి చెబుతూ తైత్తరీయ ఉపనిషత్తు ఇలా అంటోంది।

రసోవైస:। రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి ॥ 13

అది రసరూపం. రసప్రాప్తి వలన మానవుడు ఆనంద నిమగ్నుడవుతున్నాడు.

మహాకావ్యానికి రసమే ఆత్మ అంటూ, ప్రశంసిస్తుంది, అగ్నిపురాణం.

వాగ్వైదగ్ధ్య ప్రధానే పి రస ఏ వ్రాత జీవితమ్ । 14

మరి రసములు ఎన్ని? ప్రాచీన అలంకారికుడైన, భరతుడు తన నాట్యశాస్త్రంలో ఎనిమిది రసాలను ప్రతిపాదించాడు. వీటిని బ్రహ్మదేవుడే ప్రవచించాడు అని భరతుడు పేర్కొన్నాడు.

శృంగార హాస్య కరుణ రౌద్ర వీర భయానకా:।

బీభత్యాద్భుత సంజ్ఞౌ చేత్యష్టౌ నాట్యే రసా: స్మృతా: ॥ 15

భరతమహాముని చెప్పినవి ఎనిమిది రసాలేనని, కాళిదాస మహాకవి కూడా, తన విక్రమోర్వశీయంలో ధృవీకరించాడు.

అయితే మనమందరం విన్నవి, వింటున్నవి "నవరసములు". ఈ నవరసములు అన్నమాటను, తొలిసారిగా చెప్పిన మహనీయుడు ఉద్భటుడు. ఆయన రచించిన కావ్యాలంకార సారసంగ్రహం, చతుర్గవర్గ నాల్గవశ్లోకంలో, భరతమహాముని చెప్పిన ఎనిమిది రసములకు తోడుగా శాంతరసాన్ని చేర్చాడు. దానితో నవరసములన్నమాట నిలిచింది.

తరువాత కాలంలో రుద్రటుడు పేయస్సు పదవ రసమని,

విశ్వనాథుడు వాత్సల్యము పదవ రసమనీ, వివరించారు కానీ,

లోకవ్యాప్తిలో మాత్రం 'తొమ్మిది రసములే" ప్రఖ్యాతి పొందాయి.

ఈ నవరసాలు నాటకానికి ప్రాణసమానమైనవి. అయితే నాటకంలో ఒకటి ప్రధానరసంగా, మిగిలినవి దానికి అనుబంధ రసాలుగా ఉంటాయి. ప్రధానరసాన్ని అంగిరసమనీ, అనుబంధాలను అంగ రసాలనీ పేర్కొంటారు.

ఎక్కడ ఏ రసాన్ని ఎలా పోషించాలో, ఏ సన్నివేశం ఏ రసప్రధానమైనదో వాల్మీకి మహామునికి తెలిసినంతగా ఈనాటివరకూ ఏనాటకకర్తకూ తెలియదంటే అతిశయోక్తి కాదేమో! అంతేకాదు, ఆ సందర్భాలలో ఎంతో అందంగా, మరెంతో హృద్యంగా రసాన్ని పోషించడంలో వాల్మీకిదే అగ్రతాంబూలం.

ఇక రామాయణ మహాకావ్యంలో రసం గురించి చెప్పవలసివస్తే.

ప్రధానరసం కరుణ. అంటే రామాయణ అంగిరసం కరుణం.

భవభూతి మహాకవి కరుణరసం గురించి చెబుతూ, తన ఉత్తమరామచరితలో

"ఏకో రస: కరుణ ఏవ" అంటాడు. రామయణమంతా కరుణరసంతో నిండి ఉంటుంది. మిగిలిన రసాలన్నీ ఆయా సన్నివేశాలలో, అంగరసాలుగా అద్భుతంగా పోషించబడ్డాయి.

అంకవిభజన – నాటకం – శ్రీమద్రామాయణం:

నాటక నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ–

ప్రత్యక్ష నేతృ చరితో బిందువ్యాప్తి పురస్కృత: ।
అంకో నానా ప్రకారార్థ సంవిధాన రసాశ్రయ: ॥ 16

అంటారు అలంకారికులు. నాటకం అంకాలుగా విభజించబడాలి. సాధారణంగా ఐదునుండి పది అంకాలు ఉండాలి అన్నారు అలంకారికులు. రామాయణం ఈ సూత్రానికి గొప్పగా సరిపోయింది. బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కింధాకాండ, సుందరకాండ, యుద్ధకాండ అనే ఏడుకాండలు, ఆ తరువాత ఉత్తరకాండ... ఇలా ఎనిమిది కాండలున్నాయి రామాయణంలో. అన్ని అంకాలలోనూ నాయకీనాయకుల ప్రస్తావన తప్పనిసరిగా ఉండాలి అన్నారు అలంకారికులు. ఈ విషయంలో రామాయణం నూటికి నూరుపాళ్లూ విజయవంతం అయ్యింది.

## భరతవాక్యం – నాటకం – వాల్మీకి రామాయణం:

మంగళాదీని, మంగళమధ్యాని, మంగళాంతాని అని అలంకారిక నిర్వచనం. నాట్యశాస్త్రకర్తయైన భరతుడి మీదుగా నాటకాంతంలో చెప్పే మంగళాశాసనమే, భరతవాక్యం అనే పేరిట ప్రసిద్ధి చెందింది. ఫలశుత్రి రూపంలో వాల్మీకి చెప్పిన శ్లోకమే భరతవాక్యం.
రామాయణ కావ్యపఠనంవల్ల, శ్రవణం వల్ల లభించే ఫలశ్రుతిని వాల్మీకి యుద్ధకాండలో ఈ విధంగా వెల్లడిస్తాడు.

కుటుంబ వృద్ధిం ధనధాన్య వృద్ధిం
స్త్రియశ్చ ముఖ్యా: సుఖముత్తమం చ
శ్రోతవ్యమేత న్నియమేన సద్భి:
ఆఖ్యానమోజస్కరమృద్ధికామై: 17

ఈ రామాయణ మహాకావ్యం సర్వశుభకరము. సకల ప్రయోజనాలను చేకూరుస్తుంది. రామాయణ శ్రవణం వల్ల కుటుంబవృద్ధి, ధనధాన్య సమృద్ధి కలుగుతాయి, ముఖ్యంగా స్త్రీలకు సకల శుభాలు చేకూరుతాయి అంటూ దీవిస్తాడు వాల్మీకి మహర్షి.

**వాల్మీకి రామాయణం – నాటకీయత:**

సన్నివేశాన్ని నాటకీయంగా ప్రదర్శించడంలో, సంభాషణని నాటకీయంగా చెప్పడంలో, వచ్చిపోయే పాత్రల్ని అవసరమైనంత వరకే ఉంచడంలో, వాల్మీకి మహర్షికి సరిసమానులులేరు. ఏ పాత్ర ఎప్పుడు రావాలో, దాని ప్రయోజనం ప్రధానమైన కథకు ఎంత ఉండాలో అంతమాత్రమే ఉండి, ఆ తరువాత అదృశ్యమైపోతుంది. విశ్వామిత్రుడంతటి గొప్పపాత్ర కూడా, సీతాకళ్యాణం పూర్తయ్యాక అదృశ్యమైపోతుంది. పరశురాముడంతటి పాత్ర కూడా, సరిగ్గా సమయానికే ప్రత్యక్షమవుతుంది. ఆ తరువాత ఆ పాత్రకి ముగింపు స్పష్టంగా కన్పిస్తుంది. అలాగే బాలకాండలో, అయోధ్యకాండలో అంత:పురాల గురించి ఎంతో గొప్పగా వర్ణించిన రామాయణంలో, అయోధ్య దాటి సీతారాములు అడవికి వచ్చాక మళ్లీ అంత:పురం, రాజవీధుల కథలు ఉండవు. అలాగే ఏ పాత్రా ఔచిత్యానికి, అవధులకు మించి ప్రవర్తించవు. నిజానికి శూర్పనఖ. రామాయణ కథలో అత్యంత కీలకమైన పాత్ర. అయితే కేవలం ఒకటి రెండు ఘట్టాలకు మించి ఆ కథలో కన్పించదు. ఇరవై నాలుగువేల శ్లోకాల రామాయణకథలో వాల్మీకి మహాముని ఎక్కడా అవసరానికి మించి ఒక్క అక్షరం కూడా ప్రయోగించడు.

రామాయణ కథలో కైక ఎంతో మంచిది. రాముడంటే ఎంతో ప్రేమ, అనురాగం ఉన్నది. రాముడు సత్యవ్రతుడనీ, ధర్మనిరతుడనీ ఎంతో గొప్పగా వివరిస్తుంది కైక. మరి అంతగొప్ప ప్రేమమూర్తిలో, ఈ దుష్టభావనని చొప్పించింది మంధర. కైక పుట్టింటినుండి వచ్చిన దాసి మంధర. అందుకే తన దాసీ మాటలు మన:స్ఫూర్తిగా విని, శ్రీరామ వనవాసానికి కారణమయ్యింది కైక. గొప్ప నాటకీయత కన్పించే సన్నివేశం ఇది. ఈ సన్నివేశంలో మంధర ప్రదర్శించిన తెలివితేటలు, మాటల చాతుర్యం గొప్ప నాటకీయతకి ప్రతిబింబాలు.

రాముడి బాణాలతో దెబ్బతిన్న మారీచుడు, ఆ తరువాత తన రాక్షస ప్రవృత్తిని విడిచిపెట్టి తపస్సు చేసుకొంటూ గడుపుతున్నప్పుడు, రావణుడు అక్కడికి వస్తాడు. సీతాదేవిని అపహరించడానికి. సహాయం చెయ్యమని మారీచుడ్ని అడుగుతాడు రావణుడు. అప్పుడు రాముడి గొప్పదనం గురించి మారీచుడి నోటపలికిస్తూ,

రామో విగ్రహవాన్ ధర్మ: సాధు సత్య పరాక్రమ: । 18

అని అంటాడు. ఒక రాక్షసుడి నోట, ప్రత్యర్థి గురించి ఎంతో గొప్పగా చెప్పించడం, నాటకీయతకు పరాకాష్ఠ.

కిష్కింధాకాండలో నాటకీయతను ప్రతిబింబించే ఎన్నో సన్నివేశాలు కన్పిస్తాయి. సుందరకాండలో ఆంజనేయుడు, అశోకవనంలో సీతమ్మకోసం వెదకడంలో ఎన్నోమార్లు నాటకీయతే కన్పిస్తుంది. అశోకవనంలో తాను హనుమంతుడినని, సీతాదేవికి తెలిసేలా చేయడం గొప్ప నాటకీయత. యుద్ధకాండలో ఇరుపక్షాలలోనూ, ఎన్నో నాటకీయమైన సన్నివేశాలు నడుస్తాయి. ఇక ఉత్తరకాండకు వస్తే సీతమ్మను అడవిలో వదలి రమ్మనడం దగ్గర నుండి, ఆమెను భూదేవి తనతో తీసుకువెళ్లే వరకూ, అన్నీ అద్భుతమైన సన్నివేశాలు. లవకుశుల రామగానమే ఒక మహత్తర భావన. అందునా కన్నకొడుకులే తనని కీర్తించడం, వాళ్లిద్దరూ తనకొడుకులేనని, రామభద్రుడికి తెలియకపోవడం, ఆయనే తమ తండ్రి అని లవకుశులకు తెలియకుండానే గానం చెయ్యడం... ప్రపంచ నాటక చరిత్రలోనే ఇంత గొప్పఘట్టం, ఇంతగా నాటకీయతని ప్రదర్శించిన ఘట్టం మరోటి లేదేమో!

వర్ణన దృష్టిలో, పదప్రయోగం, దృష్టిలో కూడా వాల్మీకి రామాయణం నాటకకర్తలకు ఎన్నో విధాలుగా మార్గదర్శకం. సుందరకాండలో వాల్మీకి చూపిన, ప్రత్యేకతని చూడండి.
హనుమంతుడు ఆకాశమార్గంలో సముద్రతరుణం చేస్తున్నాడు.

శతయోజనాల మేర విస్తరించిన ఆ సముద్రాన్ని దాటడం ఎంతో కష్టం. దానిని వాల్మీకి ఒక గొప్ప శ్లోకంలో... మనముందుంచి, ఆ పనిలోని పవిత్రతని నొక్కి చెప్పడానికి అగ్ని బీజాక్షరాన్ని పున: పునరావృత్తి చేశాడు.

దుష్కరం నిష్ప్రతిద్వంద్వం చికీర్షన్ కర్మ వానర: ।
సముదగ్ర శిరోగ్రీవో గవాంపతిరివాబభౌ ॥ 19

నాటకంలో సంభాషణలకు ఒక ప్రత్యేకమైన నియమం ఏదీలేదు కానీ ప్రాసలు ఉంటే ఎంతో అందంగా ఉంటాయి. ప్రేక్షకుల చప్పట్లను నోచుకుంటాయి. వాల్మీకి ఈ విషయంలో అందెవేసిన చేయి.

సుందరకాండ ఐదవసర్గలో, చంద్రుడ్ని వర్ణిస్తూ, కవి ఎంత గొప్పశ్లోకాలు వ్రాశాడంటే, నాటకరచయితలు వీటిని తప్పకుండా కంఠస్థం చేసి తీరాలి.

హంసో యథా రాజత పంజరస్థ:
సింహో యథా మందర కందరస్థ: ।
వీరో యథా గర్విత కుంజరస్థ:
చంద్రోపి బభ్రాజ తథాంబరస్థ: ।  20

అన్ని పాదాలలోనూ ఒక అందం కన్పిస్తుంది చూడండి. అక్షరాలే కాదు. భావం కూడా ఎంత అందంగా ఉందో వినండి. వెండి పంజరంలోని హంసలా, మందరగిరి గుహలోని సింహంలా, మదపుటేనుగుమీద నున్న వీరుడిలా, అంబరాన దేదీప్యమానంగా చంద్రుడు ప్రకాశిస్తున్నాడట. ఎంత అద్భుతమైన పోలిక.

రావణుడి అంత:పురంలోని ఆడవాళ్లు అందరూ పడుకొని ఉన్నప్పుడు, ఒకస్త్రీ భుజం మరొకస్త్రీకి తగులుతూ, భుజాలనే స్త్రీలతో ఒక దండగుచ్చినట్లు ఉందిట. ఎంత మనోహరమైన వర్ణన ఇది.

అన్యోన్య భుజ సూత్రేణ స్త్రీమాలా గ్రథితా హి సా ।  21

ఒక పాత్రను, ఒక సన్నివేశంలో ఎంత గొప్పగా చూపించవచ్చో వాల్మీకికి తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో! అశోకవనంలో సీతగురించి చెబుతూ ఆమె – శుక్లపక్షాది చంద్రరేఖ, పొగచూరిన అగ్నిశిఖ, పూలుతెగిన తామర తీగ, కుజగ్రహపీడిత రోహిణి, స్వగణానికి దూరమై శ్వగణం మధ్య చిక్కిన ఆడులేడి, సందిగ్ధ స్మృతి, నిపతిత వృద్ధి, విహత శ్రద్ధ, ప్రతిహత ఆశ అంటాడు వాల్మీకి. ఇంతకు మించిన వర్ణన ఇంకేముంది?

ఉపసంహారం

ఇలా ఎన్నో విధాలుగా శ్రీమద్రామాయణం ఒక మహా నాటకాన్ని తలపిస్తుంది. అనేక ఘట్టాలలో శ్రోత తనని తాను మరచిపోయి కథలో లీనమైపోయి కన్నీరుకారుస్తాడు. రామాయణ పాత్రల్ని నుండి ఎంతో నేర్చుకోవాలని, తాను రాముడు కాకపోయినా, కనీసం తన కన్నకొడుకైనా రాముడంతటి ఉన్నతుడు కావాలనుకొంటాడు ప్రతివ్యక్తీ. ప్రతి స్త్రీ తన భర్త రాముడిలా ఏకపత్నీవ్రతుడై, జీవించాలని ఆకాంక్షిస్తుంది.

వేల సంవత్సరాలుగా ఈ దేశంలో రామాయణం అనేక కళా రూపాలకు మార్గదర్శకమయ్యింది. ముఖ్యంగా నాటకానికి ఆధారమయ్యింది. నాటకకర్తలకు పథ నిర్దేశకురాలయ్యింది. భవభూతి మహాకవికి, కవికులగురువైన కాళిదాసుకు, మురారికి, భోజుడికి,

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

మిగిలిన సంస్కృత కవులకే కాక, సమస్త భారతీయ సాహిత్య నిర్మాతలకూ, నాటక కర్తలకూ విజ్ఞాన సర్వస్వంలా వర్ధిల్లుతూ వచ్చింది. సంస్కృతం నుండి దేశీయ భాషల్లోకి రామాయణం ప్రవహించినపుడు నాటకీయతకు అనేక కవులు, రచయితలు పెద్దపీట వేశారు.

రష్యాలో, ఇంగ్లాండులో, ఇండోనేషియాలో, మయన్మార్‌లో, ఆస్ట్రేలియాలో, నేపాల్‌లో మలేషియాలో రామాయణ కథతోనే, ఆయా భాషల్లో నాటకాలు ఉద్భవించి జనావళికి మోదాన్ని, ప్రమోదాన్ని కల్పిస్తున్నాయంటే, అందుకు కారణం శ్రీమద్రామాయణంలోని నాటకీయత, నాటక లక్షణ పోషణే ననడంలో మరోమాట లేదు. ఉండదు. అంతటి గొప్ప కావ్యాన్ని లోకానికి ప్రసాదించిన వాల్మీకి మహామునికి, అనేక భాషల్లో రామాయణాన్ని అవతరింపజేసిన సమస్త కవీంద్రులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

నాస్తి క్షమా సమం సారం  నాస్తి కీర్తి సమం ధనమ్ ।
నాస్తి జ్ఞాన సమో లాభో  నాస్తి రామాయణాత్ పరం ॥

# విశ్వనాథ వారి కైకేయి

డా॥ కె.కరుణశ్రీ

చరవాణి: 9441540317

విద్యుల్లేఖ: *karunasai16@gmail.com*

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు శ్రీమద్రామాయణాన్ని ఒక వృక్షంగా అందులోనూ కల్పవృక్షంగా సందర్శించారు. "ఈ ప్రపంచకమెల్ల యెల్లవేళ తినుచున్న యన్నమే తినుచున్న దిన్నాళ్ళు, తన రుచి బ్రతుకులు తనవిగాన, చేసిన సంసారమే సేయుచున్నది తనదైన యనుభూతి తనది గాన, తలచిన రామునే తలచెద నేనను నా భక్తి రచనలు నావిగాన..." అని ఎందరెందరో రాసిన రామాయణాన్ని తాను మళ్ళీ రాయడానికి గల కారణాన్ని తెలియజేశాడు. నిజమే. 'రసము వేయిరెట్లు గొప్పది నవకథాదృతిని మించి' అని అన్నప్పుడు ఇక ఇందులో చర్చించాల్సిన అంశం ఏమీ లేదు.

కల్పవృక్షంలోని కైకకు, మిగిలిన రామాయణాల్లోని కైకకు చాలా బేధం ఉంది. మనకింతకు ముందు తెలిసిన కైక మిక్కిలి స్వార్థపరురాలు. తన స్వార్థం కోసం, తన కుమారుని పట్టాభిషిక్తుని చేయడం కోసం రాముని అడవికి పంపింది. సర్వజనారాధ్యుడైన శ్రీరాముణ్ణి ఎన్నో బాధలకు గురి చేసింది. ఇదీ కైకేయి గురించి కల్పవృక్షానికి పూర్వం మనకున్న అభిప్రాయం. కానీ కల్పవృక్షంలోని కైకకు రాముని మీద అమితమైన ప్రేమ. రామునికీ కైక మీద అంతే ప్రేమ. నడకొచ్చిన రోజు నుంచీ కైక కొరకే శ్రీరాముడి పరుగూ, అన్వేషణ. నిద్ర లేచినప్పటి నుంచి రాముడు కైక కోసమే వెతుకుతాడు. శ్రీరామునికి విలువిద్యలోని మెలకువలు నేర్పింది కైక. రామునికి 'శస్త్ర విద్యా' గురువు కైకేయి. 'అస్త్ర విద్యా' గురువు విశ్వామిత్ర మహర్షి. వీరిద్దరూ భవిష్యద్దైత్యసంహారకునిగా రాముని తీర్చిదిద్దారు.

> "పటు బాహాపటు మూర్తి స్వామి ధనురభ్యాసంబు
> నిత్యంబు సేయుటయున్ కైకయు వచ్చి చూచుటయు"....
> "ఎలమిన్ తానిది వేళపాళయనిలేదెల్లప్పుడున్ రామచం
> ద్రులు తానన్ దన కార్ముకంబు వడి జేరున్ కైకయా సౌధముల్...."
> "తన విల్లేగతి బట్ట అమ్ము నెటు సంధానింప కైకేయి శా

సనమే శాసనమా రఘూత్తమునకున్” ఈ విధంగా కైక రాముడికి విలువిద్యలోని నైపుణ్యాలన్నీ బోధించింది.

సీతారాముల కళ్యాణంతో తను చేయవలసిన పనిని చేసేసి బరువు దించుకున్నాడు విశ్వామిత్రుడు. కాని కైక పని పూర్తి కాలేదు. రాముణ్ణి అడవికి పంపితేనే కానీ తన కార్యం నెరవేరదు. రాముని అరణ్యవాసంతో కానీ రామాయణం ప్రారంభం కాదు. ఆపని సమర్థవంతంగా చేయగలిగింది కైకేయి మాత్రమే. కల్పవృక్షంలోని కైక పుత్ర వ్యామోహంతో రాముణ్ణి అరణ్యాలకు పంపలేదు. మంథర బోధనలకు లొంగి ఆపని చేయలేదు. సర్వదేవతల ప్రార్థనలతో, శ్రీరాముని ప్రేరణతో చేసింది. ఆ కార్యాచరణలో తనకు కలిగిన మహాదుఃఖాన్ని ఓర్చుకుంది. ఎనలేని అపకీర్తికి తలవంచింది. ఎందుకు? రాముని మీద తనకున్న ప్రేమ కోసం. శ్రీరాముణ్ణి ధర్మబద్ధుని చేయడం కోసం కైక ఎంతగా శ్రమించిందో, కైక పాత్రను ఈ విధంగా తీర్చిదిద్దడం కోసం విశ్వనాథ వారూ అంతే శ్రమించారు. వటువైన రాముడికి కైకేయి “వజ్రపుంజితము వాలుటమ్ము” భిక్షగా పెట్టింది. ఆమె పెట్టింది “సాభిప్రాయమైన భిక్ష. మిగిలిన ఇద్దరు తల్లులు భిక్ష పెట్టినప్పుడు శ్రీరాముడికి కలిగిన సంతోషాన్ని కవి వర్ణించలేదు. కానీ కైక భిక్ష పెట్టగానే-

“మొగమున నింతయై మురిసి పోయెను రాముడు, కైక కన్నులం
దిగము మరింత యింతామయి యేళ్ళులు వారె తదంతరం తర
స్థిగత రఘూద్వహ ప్రవిల సచ్ఛిశుమూర్తి మరింత యింతయై
జగములు పట్టరాని యొక సాహస దీర్ఘ తనుత్వ మొప్పగన్”.

ఈ విధంగా భిక్ష తీసుకోగానే రాముడు మురిసి పోవడానికి కారణం తాను చేయవలసిన కార్యానికి కైక సహాయపడడమే. శ్రీరామచంద్రుడు భవిష్యత్‌లో ‘దైత్య సంహార గాథా పాండిత్య సముద్ర మూర్తి’ కాగలడని కైక విశ్వాసం. ఆ విశ్వాసంతోనే కైక అతనికి చాపవిద్య నేర్పింది. ఆ నమ్మకంతోనే అతణ్ణి అడవికి పంపింది. ఆమెకు కావలసింది భరతుడు రాజు కావడం కాదు. రాముడు అడవికి వెళ్ళడం. రామునికి కావలసిందీ అదే. అందుకే రాముణ్ణి అడవికి పంపించడంలో కైక అందరి చేతా దూషింపబడింది, నిందించబడింది, ఛీత్కరించబడింది, చివరకి విధవ కూడా అయింది. కానీ అన్నీ ఓర్చుకొని శ్రీరామచంద్రుని కోర్కెను సఫలం చేసింది. ఎందుకైతే శ్రీరాముడు జన్మించాడో ఆ ధర్మాన్ని నిర్వహించడానికి సర్వ విధాలా సహకరించింది. ఇంతకన్నా గొప్ప తల్లి ఉంటుందా? ఊరికే మంథర బోధనలకు లొంగి తప్పు చేసిందైతే, దశరథుని దుఃఖాన్ని చూసి

మనసు మార్చుకోదా? లేదూ! వశిష్ఠ మహర్షి చెప్పినపుడు వినేది కదా! కైకకు కలిగింది పుత్రవ్యామోహం కాదు. స్వార్థం అంతకన్నా కాదు. కోప గృహంలో దశరథుడు కైకేయిని చూసి "ఉవిదా! కోపము నందియుంటివని నేనూహించింతిం గాని ఇంతయు శోకంబు వహించితంచెరుగ, నేల ఇంత దు:ఖంబు' అనగా, కైకేయి 'భూధన! కోపంబును శోకమంచనెద, వద్దా వంచన ప్రక్రియల్' అని అంటుంది. ఆ క్షణంలో కైకేయి తన దు:ఖాన్ని బయటకు ప్రకటించలేదు. కానీ వస్తున్న దు:ఖాన్ని దిగమింగుకొని శ్రీరాముని కోరికను సఫలం చేయాలి. అంతే! అభిషేకపుటుత్సాహంతో ఉన్న దశరథుడు కైకేయి తన వరాలు గుర్తు చేయగానే 'కోరు, ఏ పాటిదో నీదు కోరికలు' అన్నప్పుడు కైక ఎంతో సంతోషించాలి కదా! తన కోరికలు తీరుతున్నాయన్న ఆనందంతో తబ్బిబ్బవ్వాలి కదా! కానీ ఆమెలో ఆనందం ఏ కోశానా లేదు. శోకం, కోపం మాత్రమే ఉన్నాయి. "అనినన్ గైకేయి శోక కోపముల పెల్లై యేడ్వ, భూమీశుడున్, వనితా! చిత్తెరకత్తెవౌదు నిదుగో వాంఛింపు మేనిత్తు" అన్న దశరథుని మాటలకు కైకేయి కంపించిందంట. తన కుమారుడు భరతుడు రాజు కాబోతున్నప్పుడు ఇక కైకేయికి శోకమెందుకు? కంపమెందుకు? తన కోరికలు తీరుస్తున్న దశరథుడిపై కోపమెందుకు? ఎందుకంటే శ్రీరాముని వనవాసం నిశ్చయమై పోతున్నందుకు భరింపరాని దు:ఖం. ఆ ఘటనకు తానే కారణమౌతున్నందుకు తనమీద తనకే పట్టరాని కోపం. ఇక ఆ సమయంలో కైక ఏం చేయగలదు? దు:ఖంతో, కోపంతో కంపించడం తప్ప! "కంపంబును బొంది కైక ధరణీంద్రా! యిత్తు నన్నంత చుల్కనగా దిచ్చుట' యన్న రోష గ్రస్తుడై దశరథుడు రాముని మీద ఒట్టుపెట్టాడు. ఇక దశరథుడు ఆడినమాట తప్పలేదు.

కైక తన వరాలు కోరిన తర్వాత దశరథుడు ఎంత శోకించినా, దూషించినా, నిందించినా, ఎన్ని విధాలుగా బ్రతిమాలినా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆ క్షణంలో 'తరుణి కైకేయి దు:ఖ నిస్తబ్ధమయ్యె' అని అంటారు విశ్వనాథవారు. నిజమే ఆ క్షణంలో కైకేయి చేయగలిగిందేమీ లేదు. నిస్తబ్ధంగా, నిస్తేజంగా, నిర్వికారంగా శ్రీరాముని కార్యానికి తోడ్పడడం తప్ప. రేపు పట్టాభిషేకమనగా శ్రీరాముడు మెల్లగా లేచి కైకేయి గృహానికి వెళ్ళాడు. అలా వచ్చిన రామచంద్రుని చూచి భయపడిన కైకతో రామచంద్రుడు ఇలా అన్నాడు.

"అమ్మ సమాధిలో నిటలమందన వేల్పులు వచ్చి నన్నురా  
జ్యమ్మును చేయవద్దనిన యట్లయి తోచిన నేమి తోచకే  
నిమ్మెయి వచ్చితిన్ నిజమదేమియె నాకును గూడనట్టె రా  
జ్యమ్మున యందు కోర్కియనునట్టిది గుండియ బట్టి లేదనన్"

ఆ మాటలు విని కైక రాముని పరిహసించి ఏ విధంగానైనా పంపుదామనుకుంది. ఈ క్షణం ఉన్న ఈ భావన రేపు ఉండక పోవచ్చు పొమ్మంది. జానకిని చూసినప్పుడు ఈ ఆలోచన ఉండదు లెమ్మంది. కానీ రాముడంత తేలికగా విడుస్తాడా. లేదు చివరికి–

"నేను రాజ్యమ్ము చేయుట నిక్కువముగ
లేద వేల్పుల కిష్టలేదనంగ
రామచంద్రుని తీక్ష్ణనేత్రముల జూచి
తాను కైకయి సౌధము లోనికేగె.

ఇదీ అభిషేకం రేపనగా తల్లీకొడుకులు సంభాషణ. అప్పుడు కైక మనస్సులో మొదలైన సంగ్రామం అంతులేనిది. పాపం కైకకు తన దుఃఖాన్ని ప్రకటించుకోవడానికి కూడా వీలులేదు. అందుకే రాముడు ఆమెను చూచి అన్నమాటలివి.

"నీయుపకారముల్ మరువనే, మరియో జననీ"
"ఏ వరయుగ్మమీవడిగితే వరయుగ్మము రాజొసంగనే
నావరయుగ్మ పాలన కృతార్థ జనుష్కుడనైతినేని, నా
యావర పాలనాత్త సుకృతాఖిల దివ్యత యందు తల్లి శ్రీ
దేవతవీవు నన్నునుమతింపుము నీదు పదార్చకుండుగా"

ఆమె పడుతున్న కష్టాన్ని, దుఃఖాన్ని, మనఃక్లేశాన్ని అర్థం చేసుకోగలవాడు, చేసుకున్నవాడు ఒక్క శ్రీరామచంద్రుడు మాత్రమే. అయోధ్యలో ఆనాడు ఆమెని దూషించని వాడు లేడు. ఆమె శిలలాగ మారి పోయింది. అందుకే రాముడు "తల్లీ! బాధ పడకు పుత్రుని కతముననగు బాధల జనని సహింపకయ యేరు సైరింతురు!" అని అంటాడు. చివరకు వనప్రస్థానవేళ కైక పాదాలను తాకి నీ ఆశీస్సులు లేకుండా నేను అరణ్యాలకు వెళ్ళనన్న రాముడితో –

"......................................................పోవోయి నీ
వనముల్, నాకొడుకిందు రాజగును, నీ బాహా ధనుః క్రూర మా
ర్గణముల్ చేయు నుపద్రవంబున మహా కాంతారముల్ ఘోషిలున్"

నిరభిమానను నిర్లజ్జ నిర్భయాత్మ
జేసితివి నన్ను, సర్వ సన్యాసినిన్ వ
నికి జనుమురా! సవతి తల్లినిన్ ననున్ శ
పించి సవతి తల్లిగనె చూపించావు"

అన్న కైక మాటల్లో ఎంత దుఃఖం దాగుందో కదా! రాముడు తన కార్యాన్ని తాను నిర్విఘ్నంగా పూర్తి చేస్తాడు. సర్వ జనులకు సంతోషాన్ని కలిగిస్తాడు. కానీ తానో! నిరభిమానంగా, నిర్లజ్జగా, నిర్భయాత్మగా, కేవలం సవతి తల్లిగా మిగిలిపోతుంది. తాను ఏమైనా కైకకు బాధలేదు. కానీ ఇన్ని దుఃఖాలతో పాటు రాముని ఎడబాటు దుఃఖం కూడా ఉంది. అది కైకకు అన్నిటికన్నా ఎక్కువైంది. రామచంద్రుని బదులు నేనే అరణ్యానికి పోతానన్న భరతుణ్ణి చూచి కైక జాలిపడింది. 'నీవేగి కాననమేమౌదువు? రామచంద్రుడనినన్ భద్రాంశు తేజో నూతన నారాయణ మూర్తి, శాసిత సమస్త ప్రాణి, నీవేగుట తనేగుట ఎక్కడ?' అన్నది కైక. ఆమె పుత్రవ్యామోహ జనిత కాదు. రామాయణ గాథలో రామచంద్రుని నిజస్వరూపం కొందరు ఋషులే ఎరుగుదురు. కానీ కల్పవృక్షంలో ఆ మహర్షుల సరసన కైక కూడా ఉంది. సుగ్రీవాంగద జాంబవదాది మహావానరుల వలే రామకార్యంలోనే తన జన్మ చరితార్థం చేసుకున్న తల్లి కైకేయి.

ఉపయుక్త గ్రంధాలు:

రామాయణ కల్పవృక్షం – విశ్వనాథ సత్యనారాయణ
విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం – కోవెల సంపత్కుమారాచార్య (సంపా)

# సంగీత రహస్య కళానిధి భట్టుమూర్తి 'వసు చరిత్ర'

డా॥ పులపర్తి శ్రీనివాసరావు
చరవాణి : 9491265859
విద్యుల్లేఖ: *telugu.bujji@gmail.com*

"సంగీతమపిసాహిత్యం సరస్వత్యా: స్తనద్వయమ్
ఏకమాపాత మధుర మన్యదాలోచనామృతమ్"

అనే ఆభాణకాన్ని బట్టి ప్రాణికోటికి మధురామృత ఊహల్లో పయనించేటట్లు చేసేవి సంగీతం, సాహిత్యం. ఇటువంటి సంగీత, సాహిత్యాల కలయికతో అద్భుతమైన సాహిత్య సృష్టి చేసిన మహాకవి, సంగీత కళా రహస్య నిధి రామరాజ భూషణుడు. ఆయిన రాసిన 'వసు చరిత్ర' సాహితీ చరిత్రలో ఒక విలక్షణ కావ్యం.

రామరాజ భూషణుడికి, భట్టుమూర్తి, శుభమూర్తి అనేపేర్లున్నాయి. భట్టుమూర్తి శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకడు. భట్టుమూర్తి వసుచరిత్రతో పాటు 'నరసభూపాలీయము', 'హరిశ్చంద్రనలోపాఖ్యానము' కూడా రచించారు.

సంగీతాన్ని సాహిత్యానికి అన్వయించి సాహితీ సహృదులకు 'వసుచరిత్ర'ను అందించిన భట్టుమూర్తి కావ్యప్రారంభంలో –

"సకలామోదక తాళవృత్త గతులన్ సంగీత సాహిత్య నా
మక విద్యాయుగళంబు పల్కు జెలికం బాలిండ్ల జోడై సిరుల్
ప్రకటింపన్ నఖరేఖలందు నిలఘు ప్రస్తారముల్ సేయుస
ర్వకళా కాంతుడు ప్రాచు దిర్మల మహారాయ క్షమావల్లభున్" (1ఆ, 3ప)

అని సరస్వతీ దేవికి స్తనద్వయం అయిన సంగీత సాహిత్యాల ద్వయమే ఈ వసుచరిత్ర.

సాహిత్యానికి సంగీతాన్ని ఆపాదించి చెప్పాలంటే ఎంతో నేర్పుండాలి. సంగీతంలో పండితుడై ఉండడమే కాకుండా సాహిత్యంలో ప్రావీణ్యుడై ఉండాలి. భట్టుమూర్తికి సాహిత్యంలో ఎనలేని ప్రవేశం ఉంది. దానితో పాటు సంగీతంపై కూడా పట్టు ఉంది. సంగీతసామర్థ్యం శుభమూర్తికి సంపూర్ణంగా తెలుసు కాబట్టే వసుచరిత్రను ఇంత సర్వాంగ సుందరంగా, మధురమైన సంగీత సాహిత్య రచనగా తీర్చిదాద్దాడు. శుభమూర్తి సంగీత సంబంధమైన సర్వాంగాలు తెలుసుకున్నవాడు,

స్వయంగా గాయకుడు, స్వరకర్త, స్వరస్రష్ట అందుకే ఈ రెండు కళలను మేళవించి విశిష్ట రచన చేయగలిగాడు.

ముందుగా వసుచరిత్ర రచనా విధానం పరిశీలిస్తే, ఇది శ్లేష కావ్యమని, ధ్వని కావ్యమని, గుణీభూతవ్యంగ కావ్యమని విమర్శకుల అభిప్రాయం. అర్థాలంకారాలలో శ్లేష ఒక భేదంగా చెప్పబడే అర్థాలు వాచ్యార్థంలో ఒకటి కంటే ఎక్కువ ఉంటే అది శ్లేషార్థమవుతుంది. అలా కాక ఒక అర్థం వాచ్యారమై ఉండి, మరొకటి వ్యంగ్యార్థంగా ఉంటే, అందులోనూ వ్యంగ్యార్థం ప్రధానంగా ఉంటే, ముఖ్యంగా ధ్వని ప్రధానంగా ఉండే గుణీభూత వ్యంగ్యం అని చెప్పొచ్చు. ఈ విధమైన పరిశీలనలో వసు చరిత్ర ధ్వని ప్రధానమైన వృత్తాంత కావ్యమనే గ్రహించాలి.

వసుచరిత్ర శ్లేష ప్రబంధమైనప్పటికీ సాహిత్యంతోపాటు సంగీతాన్ని కూడా అన్వయించి చెప్పటంవల్ల అద్భుత సాహితీ చైతన్యంగా మిగిలిపోయింది. అందుకే భట్టుమూర్తి తాను సంగీత కళా రహస్యనిధి అని గుర్తించుకుని, దాన్ని ప్రకటించుకున్నాడు.

"నను శ్రీరామ పదారవింద భజనానందున్ జగత్ప్రాణ నం
దున కారుణ్య కటాక్ష లబ్ద కవితా ధారా సుధారాశి సం
జనితైకైకదిన ప్రబంధ ఘటికా సద్యశ్శత గ్రంథక
ల్పను సంగీత కళారహస్య నిధి బిల్వం బంచి పల్కెం గృపన్" (1ఆ, 16ప)

అందువల్ల వసుచరిత్రలో విశిష్ట సాహిత్యంతో పాటు, అమర సంగీత మాధుర్యం కూడా కూర్చి పెట్టాడు. భట్టు మూర్తి సరస సంగీత సాహిత్య సామ్రాట్టు. అందుకే అతని వ్యక్తిత్వానికి సంపూర్ణత్వం సరస్వతి ప్రసాదించింది.

సాహిత్యం ఉన్నచోట సంగీతం ఉండితీరుతుందని వసుచరిత్రకారుడి విశ్వాసం. అందుకే వసు చరిత్రలో ఈ అంశాల్ని ప్రత్యేకంగా ఆవిష్కరించాడు. వసు చరిత్రలోని సంగీత కళా సందర్శనార్థం, సంగీతానుకూల సాహిత్యం పరికించటం, ఆపైన సంగీత సాహిత్యం సందర్శించటం అన్నిటికన్నా మిన్న సంగీత రహస్య సాహిత్యం సమీక్షంచడమే కర్తవ్యం.

వసుచరిత్రలో సంగీతం, గీతం, గానం, పాడడం ఉద్దేశించిన సాహిత్యం గురించి ఆలోచన కనిపిస్తుంది. ప్రతీ పద్యం సంగీతమయమైంది. ప్రతీ పద్యం గానయోగ్యంగా రాయబడింది. గాన మాధుర్య లక్షణం పరికించడానికి ఎన్నో పద్యాలు వసుచరిత్రలో ఉన్నాయి.

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

"ఉద్దతరిపు నిద్ధతపన
పద్దతి కరిభవన దవనిపటదంబుధి సం
పద్భరణ సముద్ధరణ స
మిద్దరణ రజో ప్రజోద్యది భమద స్మృతికిన్" (1ఆ, 98వ)

పై పద్యంమీద సంగీత పరంగా విమర్శ చేసిన పండితులు చాలామంది ఉన్నారు. ఉద్ధరింపు, నిద్ధతపన, పద్ధతికరి, పద్ధరణస, ముద్ధరణస, మిద్దరణర పదాలు కలిసి సంగీత సముపార్జనకు సహకారం అందించాయి. వీటి కలయిక వల్ల సంగీతం సముద్భూతమైంది. మృదంగ ధ్వని సౌందర్యం సంభావించటం సామాన్యమే! వాస్తవానికి ఈ విరుపువల్ల ఆరేసి మాత్రా కాలాల అవధిలో ఆరు వర్ణ సంయోగాలుండటం వల్ల వాటిని గానం చేయడానికి వినియోగమయ్యే కాలం సమానం కావటగంవల్ల ఏర్పడే గాన మాధుర్యం గొప్పది. అలాగే (కరి) భవన, దవనిలలో మూడేసి మాత్రా కాలాల వర్ణ సంయోగాలు రెండు, రజో ప్రజోలలో రెండు, పటదం, బుధిసం లలో నాలుగేసి మాత్రా కాలాల వర్ణ సంయోగాలు రెండు ఉండటం వల్ల పాడే సమయం సమానంగా లయతుల్యంగా ఏర్పడటం వల్ల ఆవిష్కృతమయ్యే గాన లక్షణం ఉంది.

శ్రీనాథుడు సీసపద్య రచనలో సిద్ధహస్తుడు. కానీ భట్టుమూర్తి సీసద్యాలకు సంగీతాన్ని ఆపాదించి చెప్పడం వలన ఆయా పద్యాలకు కొత్త సొబగు వచ్చింది. వసుచరిత్రలో సుమారు 880 గద్యపద్యాలున్నాయి. వాటిలో నాలుగోవంతు సీసపద్యాలే. శుభమూర్తి సీపసనపద్యం నడక శ్రీనాధున్ని మరిపించేస్తుంది. అయితే వీరిద్దరి పద్య రచనలో ఒక సూక్ష్మ తేడా గమనించవచ్చు. శ్రీనాథుడు సీసపద్య సౌందర్యం గణాల ఎంపికకు సంబంధించింది. అదే భట్టుమూర్తి సీసాలు సౌందర్యంతో పాటు గాన మాధుర్యాన్ని రంగరించుకుంటాయి.

సీసపద్య రచనలో గణాల ఎంపిక చాలా ప్రధానం. గణాల విషయంతో తగు జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఇంద్రగణాలలో ఐదు మాత్రా కాలాల గణాలు నగ, సల, ర,త,లు. నాలుగు మాత్రా కాలాల గణాలు నల, భ, లు సీసపద్యం మొదటి ఆరు గణాలలో నగ, సర, ర, త లు వాడితే సీస పద్యం నడకలో ఒక వయ్యారం కనిపిస్తుంది. దీనితోపాటు వర్ణావృత్తిగాని, పదావృత్తి గాని, యమకం గాని, అనుప్రాసం గాని ముక్తపదగ్రస్తం గాని వస్తే ఆ పద్యానికి సంగీత సామర్థ్యం పెరుగుతుంది. అవే లక్షణాలను భట్టుమూర్తి అక్షరాల తన సీసపద్యాలను ప్రయోగించాడు. అందుకే ప్రతీ పద్యం సంగీత రసానందం కలిగించే విధంగా రమణీయంగా తీర్చిదిద్దబడింది. ఇటువంటి రచనా విశిష్టత ఒక్క భట్టుమూర్తిలోనే దర్శమిస్తుంది.

“లలనా జనాపాంగ వలనా వసదనంగ
తులనాభికాభంగ దో:ప్రసంగ
మలయాని తవిలోలదశ సాసవరసాల
ఫలసాదర శుకాలపన విశాల...” (1ఆ, 25ప)

ఈ పద్యంలో మొదటిపాదంలో లలనా, వలనా, తులనా వర్ణ సంయోగాలు, రెండో పాదంలో మలనా, దళసా, ఫలసా సగణ వర్ణ సంయోగాలు వర్ణావృత్తి కారణంగా సౌందర్యం పొందాయి. ఈ పద్యం గాన యోగ్యతను పొందింది. అంతే కాకుండ “మందయానము నేర్పు నిందింది రాజీవ రాజీవ రాజన్మరాళ రాజి” (3ఆ, 28ప) పద్య పాదంలోని నడకకు సంగీత సంపన్నతకు రకారావృత్తి హేతువు. వసుచరిత్రలో ఏ కఠిన సీసం తీసుకున్నా, ఇంత మృదువుగా సుతిమెత్తగా సుతారంగా తీగలు సాగే రాగంగా ఉంటుంది.

సంగీతమంటే కేవలం గానమే కాదు. నాట్యం కూడా, అందుకే ప్రబంధాలు పాడేవే కాకుండా ఆడేవి కూడా. భట్టు మూర్తి వసంతరుతు వర్ణనలో ....

“అరిగా బంచమ మేవగించి నవాలా లవ్వేళ హిందోళవై
ఖరి సూపం బికజాత మాత్మరవ భంగ వ్యాకులంబై దనీ
ధర నాలంబిత పల్లవ వ్రత విధుల్ దాల్పం దదీయ ధ్వనిన్
సరిగా గైకొనియెన్ వసంతము మహా సంపూర్ణ భావోన్నతిన్” (1ఆ, 29ప)

స్త్రీలు పంచమ స్వరాన్ని వ్యతిరేకించి, హిందోళరాగాన్ని పాడగా, కోకిల సమూహాలు తమ పంచమ స్వరానికి భంగం కలిగిందని కలత చెందాయని ఒక అర్థం. ‘అరి’ అంటే శత్రువు అని అర్థం. ‘నఞ్ +రి = అరి’ అనే సంస్కృత పదానికి ‘రి’ లేదని మరో అర్థం. ‘రి’ ఋషభస్వరం ‘ప’ పంచమ స్వరం స,రి,గ,మ,ప,ద,ని లలోని రి,ప లేని స,గ,మ,ద,ని లతో హిందోళ రాగం పాడారని పర్యవసానం. దీనికి కలత చెందిన కోకిల సమూహం పర్ణ భక్షణంలో తపస్సు చేయగా వసంత కోకిల పంచమ స్వరాన్ని సంపూర్ణ భావోన్నతని పొందిందని ఒక అర్థం.

‘సరి’ అనే పదానికి సమానం అని అర్థం. ‘స+రి = సరి’ అనే సంస్కృత పదానికి ‘రి’తో కూడిందని మరో అర్థం. వసంతానికి ఋషభ స్వరం ‘రి’ కల వసంతరాగం సంపూర్ణ భావోన్నతం. వసంత రాగం సంపూర్ణరాగం, శిశిర వసంత సంధిలో హిందోళరాగం, వసంతకాలంలో వసంతరాగం పాడాలి. శిశిర వంసత సంధికాలంలో హిందోళ రాగం పాడారు. వసంత రాగ వైఖరులు సంగీత

విషయం సంగీత సాహిత్య సమ్మేళనం గావించిన ఇటువంటి పద్యాలతో వసుచరిత్రను రాయడం భట్టుమూర్తి రచనా కౌశలానికి మచ్చుతునక.

వసుచరిత్రలో గిరికకు నడక, పలుకు, నృత్యం, నేర్పే గురువులు ఎవరంటే చిలుకలు, తుమ్మెదలు, నెమళ్ళు. "గొనబు పాటలు నేర్పుగుముద రసామోద సామోద మధుప సిద్ధాంత సమితి" అంటాడు. చివరకు గిరికకు పాఠశాల అయ్యింది. కలువపూల మకరందం కలిగించే పరిమళం వల్ల సంతోషం పొందే ఆడు తుమ్మెదల సమూహం మంచిపాటలు గిరికకు నేర్పుతుంది. ప్రకృతిలోని సహజ సుందరశబ్దం గురువుకాగా గిరికకు సంగీత శిక్షణ లభించడం ఇక్కడ రమణీయం సన్నివేశం. ప్రకృతి పరవశించే విధంగా భట్టుమూర్తి సంగీతాన్ని ప్రకృతిచేతే గిరికకు నేర్పించడం అద్భుత ఆలోచనా సృష్టి.

భట్టుమూర్తి సమకాలంలో ప్రబంధాలు పాడటం అనే ప్రస్తావన చాలాచోట్ల గుర్తించవలసిన అంశం. గిరికతల్లి కూతురికి కవిత్వం నేర్పించడం, తండ్రి వాద్యవాదనలో గాన కలాపంలో శిక్షణ ఇప్పించడం గమనించదగ్గ విషయం. తల్లి దండ్రులు తగిన ప్రయత్నంలో యువతి వ్యక్తిత్వ సంపూర్ణ వికాసానికి సంగీత, సాహిత్య శిక్షణ అవరమనే భావన భట్టుమూర్తి ఆచరణలో పెట్టాడు. అందుకే వసుచరిత్రంతా సంగీత సాహిత్యాలతో రంజింప జేయబడింది.

మంజువాణి వసురాజు దగ్గరకు రాయబారమై వెళ్ళి అధిష్ఠానపురం దర్శించినపుడు కనిపించిన దృశ్యాలలో ఒకటి సంగీత సందర్భంగా పరిశీలించదగ్గది. ఒక స్త్రీ కుచాలపైన ఉన్న ఉదిరి కిన్నర గాలికి దానంతటఅదే శబ్దించసాగింది. దానితో నిద్రమేల్కొన్న ఆ స్త్రీ ఉలిక్కిపడి ఒట్టి బయలునే చేయి మీటుతూ ఉంది.

"ఒకతె చన్నులమీది యుదిరి కిన్నెర గాలి
బలుక నింత చలించి బయట మటు" (4ఆ, 75ప) అని అంటాడు

మేల్కొనే కాదు, నిద్రలో కూడా తన వాద్యం వదలని స్త్రీని ఇక్కడ దర్శింపచేశాడు కవి. దీన్ని బట్టి ఆ రోజుల్లో వాయిద్యాలు వాయించే వాళ్ళలో స్త్రీలు కూడా ఉన్నారన్న విషయం మనం గ్రహించాలి. 'ఉదిరి కిన్నర' అనేది ఆనాటి కాలంలో ఒక వాద్య పరికరం. అయితే గిరికచేత వాయించబడిన ఆ పరికరం నేడు కనుమరుగైంది. ఆధునిక కాలంలో ఆ వాద్యం కనిపించలేదు. కాని పేరు మారి నేడు వేరే పేరుతో పిలువబడి ఉండొచ్చు.

వసు చరిత్రలో వీణావాద్యం అద్భుతంగా పలికించబడింది. వసంత వర్ణనం లోని “లలనాజనాపాంగ’ అనే పద్యం వీణా వాదనకు అనువైనది, మరియు సంగీత ప్రస్తావనానికి సరసమైన ఆకర్షణ కలిగించిన సన్నివేశం. వీణావాదన అనేది మనుచరిత్రలో కూడా ఉంది. కాని మనుచరిత్రలో వీణ వాయించింది వరూధిని అయినా ప్రవరునికి అది పట్టలేదు. అదే వసుచరిత్రలో గిరిక వాయించింది. అది విన్న వసురాజు ఎంతో ఆనందాన్ని పొందాడు.

“వీనుల విందై యమృతపు
సోనల పొందై యమంద సుమ చలదళినీ
గానము క్రందై యాదవ
మానంద బ్రహ్మమయిన నధిపతి పల్కెన్” (2ఆ,14ప) అని చెప్పాడు

తాళ లయాన్వితమైన ఈ పద్యం వసురాజుకి బ్రహ్మానందాన్ని కలిగించింది. ఆనంద బ్రహ్మ జిజ్ఞాస కావించింది. సంగీతపు స్వరాల తొనలు మధుర లాలసలా చెవుకి వీనుల విందును కలిగించేలా భట్టుమూర్తి రాయడం శ్రద్ధతో కూడిన ఆలోచనా రచనా విధానం. సంగీతంలో ఆరితేరిన వాళు ్ళమాత్రమే ఈ విధమైన భావాన్ని పలికించి నిక్షిప్తం చేయగలరు. భట్టు మూర్తి స్వయంగా గానయోగ్యుడు కావడం వల్ల, అలాగే సాహిత్య పండితుడవడం వల్ల నూతన విధానానాకి స్వాగతం పలికి, రెండింటినీ వసు చరిత్రలో మేళవించాడు. ఈ అద్భుత సృష్టిని ఆదరించని వారు లేరంటే అతిశయోక్తి కాదు.

వసు చరిత్రలో భట్టుమూర్తి గిరిక సౌందర్యాన్ని వర్ణించేటప్పుడు సంగీత రసానందాన్ని కలిగించడానికి సహజ పదాలను ఉపయోగిస్తూ పద్యాలను అల్లడం జరిగింది.

“పదమెత్తం గల హంసలీల యదర స్పందంబు. సేయన్ శుభా
స్పదమౌ రాగకదంబకంబు, శ్రుతి చూపన్ శ్రీ విలాసంబు కే
ల్గ దలింపన్ సుకుమార పల్లపనవైలా లక్ష్మి వీక్షింప ష
ట్పదియుం బల్కుదరంచె కన్నె గొనియాడన్ గేయ వాక్పొఢిమన్”(3ఆ 59పే)

పై శ్లేష పద్యంలో రెండూ పకృతార్థాలే. ముందుగా గిరిక సౌందర్యం తరచి చూస్తే సంగీత మాధుర్యం అనంతరం అవగతమవుతుంది. గిరిక నడిస్తే రాజహంస విలతాసం, పెదవి కదిపితే ఎర్రదనం, చెవి చూపితే శ్రీకారం, చేయి చాస్తే ఏలకి తీగల సొగసు, కళ్ళెత్తితే ఆడు తుమ్మెదల స్ఫూర్తి గోచర మవుతాయి. ఇక సంగీత సౌందర్యాన్ని చూస్తే, గిరికపదం పాడితే రాగ విశేష విలాసమే.

పెదవి కదిపితే శోభస్కర స్వర సమూహమే. శ్రుతి అనే స్వరావయవం కనబరిస్తే శ్రీరాగమే, చేయి కదిలిస్తే ఎలా నామక గీత సంపదే, కన్నెత్తితే షట్పది అనే గీత విశేషమే. శ్లేషలో రెండర్థాలిచ్చే పద్యాలున్నప్పటికీ ఈ విధమైన పద్యం కొంత ప్రత్యేమకమైంది. సంగీతమొక అర్థంలో, సాహిత్యమొక అర్థంలో భావాన్ని పరికించడం అనేది విశేషం.

ఒక కావ్యంలో సాహిత్యం ఉండటం అనేది సాధారణ విషయం. కాని సంగీతం ఉండటం విశేషం. కావుననే భట్టుమూర్తి సంగీత సాహిత్యాలకు వసుచరిత్ర పెద్దపీట వేసినప్పటికీ సంగీతాన్ని ఇమిడ్చి రాయడం అనేది కొత్త అంశం కాబట్టి సంగీతానికి కొంచెం ఎక్కువే ప్రాధాన్యం ఇచ్చాడని ఆయా పద్యాలను బట్టి తెలుస్తుంది.

“ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయెన్ లేక రాకాసుధా
రాజశ్రీ సఖమైన మోమును బటాగ్రంబెత్తి, యెల్గెత్తి, యా
రాజీవానవ యేడ్చె గిన్నెర వధూ రాజత్కరాంభోజ కాం
భోజీ మేళ విపంచికా రవ సుధా పూరంబు తోరంబుగాన్” (4ఆ, 25ప)

ఈ పద్యంలో సంగీత వర్ణన చూస్తే గిరిక ఏడ్చిన విధానాన్ని రాగయుక్తంగా వర్ణించబడింది. కిన్నెర స్త్రీల హస్తకమలాలలోని కాంభోజీ మేళం, వీణాస్వనం విస్తరించేటట్లుగా గిరిక ఏడ్చింది. గిరిక ఏడిస్తే వీణా స్వనంలాగా ఉందని, ఆ వీణాస్వనం కాంభోజీ రాగానికి అనుకూలంగా మెట్టు కుదిర్చిన మేళంతో కూడిందని వర్ణించడం జరిగింది. గానానికి మారుపేరైన కిన్నెర స్త్రీల చేతుల్లో ఆ వీణ వాయింపబడటం, అది కాంభోజీ రాగంలో , దానికి తగిన స్థాయిలో మేళం కుదరడం ఒక విశేషం.

గిరక ఏడుపును కాంభోజీ మేళ విపంచిగా వర్ణించి భట్టుమూర్తి ఎక్కువ మార్కులే కొట్టేశాడు. అసలు ఏడుపు అనేది చాలా భాధాకరమైన పరిస్థితి. గిరిక బాధ విరహం. అటువంటి బాధను సైతం సంగీత ధ్వనులతో పెదాలతో సంస్కరించి, సాహిత్యంలో రంగరించడం మామూలు విషయం కాదు. ఇది భట్టుమూర్తి ఒక్కడికే చెల్లింది.

సంగీతం సర్వం వ్యాపించి ఉంటుందని, దాని విశాల రూపం, విరాట్ రూపాన్ని భట్టు మూర్తి సంభావించాడు. ఈ విరాట్ రూపానికి పోలిక అన్నింటా, అంతటా నిండి ఉన్న బ్రహ్మంలో మాత్రమే. అందుకే సంగీత నాద బ్రహ్మమని సంగీత కళారహస్య నిధి శుభమూర్తి వసురాజు కళ్యాణ సందర్భంలో శుభావహంగా విశదీకరించాడు. వసుచరిత్రలోని సంగీతం మూడుకోణాలలో

దర్శనమిచ్చింది. సంగీతానికి యోగ్యంగా ఉన్న సాహిత్యం సందర్శించి, సంగీత సందర్భం కూడి ఉన్న సాహిత్యాన్ని సమీక్షించి, సంగీత కళా రహస్యాలు దాగి ఉన్న సాహిత్యం సంభావించి, భట్టుమూర్తి సంగీత కళా రహస్య నిధిత్వం విశదీకరించడం జరిగింది.

'రామరాజు భూషణుడు' అను బిరుదును ధరించిన భట్టుమూర్తి సంగీత సాహిత్య సరస్వతి ప్రసాదించిన సంగీత నాద బ్రహ్మ, కళాతపస్వి. అందుకే వసు చరిత్ర ప్రబంధాన్ని అద్భుత సృష్టిగా మలిచాడు. ఏది ఏమైనా సంగీత రహస్య కళా నిధిని వసు చరిత్రలో ఆపాదించి పాఠకులను రసాస్వాదనకు గురిచేసి రంజింపచేశాడు భట్టుమూర్తి.

ఆధార గ్రంథాలు :

1. వసు చరిత్ర
2. తెలుగు సాహిత్య చరిత్ర – కొర్లపాటి శ్రీరామమూర్తి
3. తెలుగు సాహిత్య చరిత్ర – జి. నాగయ్య
4. సాహిత్య విమర్శ సిద్ధాంతాలు – వెలమల సిమ్మన్న
5. రాయలనాటి రసికత – రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ
6. ప్రబంధ రత్నావళి – వేటూరి ప్రభాకర శాస్త్రి
7. వసు చరిత్ర వైశిష్ట్యం – కొలకలూరి ఇనాక్

# “శ్రీకృష్ణ చంద్రోదయం” కావ్య పరిశీలన

డా.కె.జ్యోతిలక్ష్మి,

చరవాణి :9494135303,

విద్యుల్లేఖ : *jyothilakshmikalagotla@gmail.com*

“శ్రీకృష్ణ చంద్రోదయం” కావ్యాన్ని శ్రీఉత్పల సత్యనారాయణాచార్య రచించారు. ఈయన 1927 మార్చి 24న వరంగల్ జిల్లా ఖమ్మం మెట్ట గ్రామంలో జన్మించారు. ప్రారంభంలో జాతీయోద్యమ స్ఫూర్తితో రచనలు చేసినా తరువాత ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్ళి శ్రీకృష్ణునికి సంబందించిన రచనలు చేసారు. ఈయన 2007 సంవత్సరం అక్టోబర్ 23న హైదరాబాద్‌లో కీర్తిశేషులయ్యారు.

విష్ణువు చతుర్భుజాల్లాగా ఈ కావ్యంలో నాలుగు ఆశ్వాసాలున్నాయి. ఉత్పలగారు కథ కోసం ఈ కావ్యం వ్రాయలేదు. కృష్ణ జన్మరహస్యం చెప్పుటకు గాను ఈ కథను మిషగా వాడుకున్నారు. ఉత్పలగారు శ్రీకృష్ణ కథా ప్రపంచంలో విస్తారంగా విహరించారు. అటు సంస్కృత ప్రాకృత భాషలలోను, ఇటు హిందీ మొదలైన భాషలలోను కృష్ణకథాజగత్తును అధ్యయనం చేసారు. అందులో శ్రీకృష్ణ జనన ఘట్టాన్ని కావ్యంగా ఎన్నుకున్నారు. నిజానికి మొదటి ఆశ్వాసంతోనే కథ అయిపోతుంది. కాని కావ్యం నాలుగు ఆశ్వాసాలుగా వుంది. కారణం అది ఒక అద్భుత చమత్కారం. ఈ కావ్యాంశమే భగవతార రహస్య దివ్యజ్ఞాన కళా వ్యాఖ్యానం.

“కావ్యం యశస్సేర్థ కృతే, వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్య: పరనిర్వ్రతయే, కాంన్తా సమ్మిత తయోపదేశయుజే”(1)

అనగా కావ్యము వలన యశస్సును, అర్థమును, వ్యవహార జ్ఞానమును, అమంగళ పరిహారము, సద్య:పరనిర్వృతియు ఉపదేశమును కలుగును.

“ధర్మార్థకామ మోక్షేషు వైచక్షణ్యం కళాసు చ
కరోతి కీర్తిం ప్రీతిం చ సాధు కావ్య నిషేవణమ్”

సత్కావ్యము ధర్మార్థ కామ మోక్షములందును, కళలయందును, నేర్పును, కీర్తిని, ప్రీతిని కలిగించును, అంటూ భామహుడు కావ్యమును గూర్చి చెప్పాడు.

ఈ విధంగా కావ్యము ఉపదేశము, ఆనందము ప్రధానముగా ఉండును. అదే విధంగా తిక్కన సోమయాజి – “కావున భారతామృతము కర్ణపుటంబులనారగ్రోలి యాంధ్రావళి మోదముం

బరయునట్లుగా” నని చెప్పుటలో కూడా ఆనంద ప్రాధాన్యమే స్ఫురించుచున్నది. అలాగే “నన్నయభట్టు తెనుంగునన్ మహాభారత రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్” “ఈ బమ్మెర పోతరాజు ఒకడు భాగవతంబు జగద్ధితంబుగన్” అను వాక్యాలలోని జగద్ధితమను మాట ఉపదేశ ప్రాధాన్యతను తెలియజేయుచున్నది.

ఈవిధంగా కావ్యం యొక్క పరమ ప్రయోజనములు ఉపదేశానందములే అని తెలుయుచున్నది. శ్రీఉత్పల సత్యనారాయణాచార్య వారి కావ్యమైన “శ్రీకృష్ణ చంద్రోదయం” పఠితలకు ఆనందాన్ని తద్వారా భక్తిని, అనంతరం మోక్షమార్గాన్ని ఉపదేశిస్తూ – ఉపదేశానంద కావ్యప్రయోజనాన్ని మనకు అందిస్తుంది. ఒక రచన మనము చేసినపుడు కానీ, చదివినపుడు కానీ ఏదో ఒక ప్రయోజనం సిద్ధిస్తూనే, ఆ రచన ప్రయోజనకారి అవుతుంది. లేనిచో అది అనేకనేక సామాన్య రచనలలో ఒకటిగానే వుంటుంది.

ఆధునిక కాలములో మనిషి జీవితము వేగవంతము అయిపోయింది. ప్రతీ విషయాన్ని ధనముతో, కాలముతో కొలతలు వేసుకుంటూ ప్రయాణము చేస్తున్నాడు. తత్ఫలితముగా ఆనందానికి ఆరోగ్యానికి ప్రాచీనులు చెప్పిన మాటలు, చూపిన బాట అయిన యోగ, ధ్యానము, పరోపకారము, ధర్మము, భక్తి మొ!! ప్రశాంత మార్గాలను వదిలివేసి, తను సొంతంగా, ఒక మార్గాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ బాటలో ప్రయాణం, చేస్తూ సుగమం కాని ఆ మార్గంలో వచ్చే కష్టాలు తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతూ, ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రస్తుత సమాజానికి, జ్ఞానవెలుగును ఇచ్చే ‘భక్తి’ కావ్యాలు ఎంతో అవసరము. ఇట్టి స్థితిలో అటువంటి వారికి దారి చూపి సనాతన ధర్మము అయిన భక్తి మార్గాన్ని ఎరుక చేసి భగవంతునికి చేరువ చేసే ప్రయత్నమే ఈ కావ్య ప్రయోజనము.

శ్రీ ఉత్పల వారి రచనలు చాలా మటుకు కృష్ణ పరమైనవే. రాస పూర్ణిమ, శ్రీకృష్ణ శతకము, గజేంద్ర మోక్షము, మొదలగు వ్యాఖ్యానాలు, శ్రీకృష్ణ చంద్రోదయము, గోపినయనోత్పలార్చిత వ్యాఖ్యానాలు మొ!! అన్నీ శ్రీ ఉత్పల కృష్ణ భక్తిని తెలియజేయును.

శ్రీకృష్ణ చంద్రోదయము కావ్యారంభములోనే “స్వామీ! భగవదవతార రహస్య దివ్యజ్ఞానంబు గూడ మోక్ష సాధనమగుచున్నది. కావున మత్కృతంబగు శ్రీకృష్ణ చంద్రోదయ కావ్యంబు నవదరింపవేడదను” అని కృతి పతికి నివేదించుకున్నాడు. అనగా ఈ కావ్యము యొక్క పరమార్థము భగవదవతార రహస్య దివ్యజ్ఞానాన్ని కావ్యంలో ఆవిష్కరించడం. కావ్యారంభములో ఉత్పల గారు ఇలా చెప్పారు.

"సర్వమునకు మూలమును ఆశ్రయమునగుచు

సకల మాకర్షణము సదా జరుపుచుండు" ఈ కావ్యానికి ఇది తాత్త్విక భూమిక – దీని కళాత్మకమైన వ్యాఖ్యానమే ఈ కావ్యము.

ఉత్పలగారి కావ్యం, కథ ప్రధానముగా గలది కాదు. కథను ఒక మిషగా పెట్టుకుని, శ్రీకృష్ణలీలా విలాసాలను విస్తృతముగా, శ్రవణానందమగా రచించారు. సర్వ భూతాంతరాత్మ అయిన భగవంతుని లీలా మానుష విగ్రహుని, ఆహార కల్పనానల్పమైన రచన కౌశలం చేత ఎంతో స్వాభావికముగా సౌకమార్యముగా రచించారు. ఈ కావ్యము నందు నాలుగు ఆశ్వాసాలు కలవు.

ప్రథమాశ్వాసంనందు, శ్రీకృష్ణున్ని అవతారంగా గాక అవతారిగ నిరూపించడానికి ప్రయత్నం చేశారు. చెరసాలలో శ్రీకృష్ణుడు అవతరించబోతున్న తరుణంలో బ్రహ్మదేవుడు, శివుడు, ఇంద్రుడు, యముడు మొదలైన దేవతలు అందరూ చెరసాలలోని దేవకీ దేవికి మ్రొక్కారు అపుడు

మ॥ జలతత్త్వంబది శంఖమై, ప్రభల తేజస్తత్త్వమే చక్రమై
అలఘు శ్రీ భువనాంశంకంబు కమలంబై యొప్పవాయ్వంశ సం
కలనంబే గదయై చతుర్భుజములన్ చైతన్యరూపంబులై
విలసిల్లన్ చెరసాలలోన హరి యావిర్భావ మొందెన్కృపన్ (1-8)

ఈ విధంగా పంచభూతమయమైన ప్రకృతి నుండి స్వీయ రూపాన్ని సృష్టించుకున్న భగవంతుని తీరును కవి అద్భుతముగా వర్ణించారు.

సర్వభూతాంతర్యామిగా వుండే భగవంతుడు, మహర్షుల యోగదృష్టికి కూడా అతని ఆనందమయమైన తత్త్వం, మాంస నయనాంచల గోచరంగా శ్రీకృష్ణునిగా పుట్టాడు.

ఈ విధంగా భగవంతుడు ఆర్తితో ప్రార్థించే వారిని ఆదుకుంటారు. వారికి బిడ్డగా, భగవంతునిగా, అన్నగా తమ్మునిగా వాత్సల్యాన్ని అందిస్తాడు.

మ॥ తనయంతన్ విడిపోయే శృంఖలములున్ ద్వారంబు లవ్వేళ నె
వ్వని నామ శ్రవణంబునన్ బహజను: ప్రారబ్ధ జాలమ్ము వా
యునొ అతండొక బిడ్డ డౌచు నొడిలో నుండంగ నా తండ్రి బం
ధనముల్ వ్రీలుట వింతటే! చెఱనిరస్తం బౌట అబ్రమ్మటే. (1-14)

ఎవరి పేరు వింటే అనేక జన్మల పాపం తొలగునో, అతడే ఒక బిడ్డగా ఒడిలో ఉండగా బంధనములు విడిపోవుటలో ఆశ్చర్యము ఏమీ లేదు. కనుకనే వసుదేవుడు వ్రేపల్లె వెళ్ళుటకు గాను ద్వారాలు, సంకెలలు వాటికవే విడిపోయాయి అంటూ భక్తిభావాన్ని చూపారు కవి.

యశోద ప్రక్కన బాలకృష్ణుని ఉంచి అక్కడ ఉన్న ఆడ బిడ్డను ఎత్తుకున్నాడు వసుదేవుడు అంటూ వ॥ తదంగితాభిజ్ఞుండయి, దైవ నిర్ణయం బెఱింగి వసుదేవుండు తాను దెచ్చిన పసివానిని యశోదకు నవ్వలి ప్రక్క పరుండ బెట్టి నంతనప్పటికందుండిన సచ్చిదానంద సాంద్రాంగుని యందు నైశ్వర్యరూపుండగు నవ్వాసుదేవుండు మేఘంబున మెఱుపుంబులె విలీనంబైన వైనం బెఱుంగకయే యాతండా బాలికంజేటం బెట్టుకొని త్వరిత గమనంబునంజని మధురకు జేరుకొనియె.

సర్వావతారి అయిన శ్రీకృష్ణుని జన్మకథ కొత్త అయిన వారి కోసం ఈ కావ్యం వ్రాయలేదు. కవి తాను చదివిన కృష్ణామృతధారాగాథలలోని అపూర్వ స్ఫురణాంశాలను ప్రస్ఫుటముగా వర్ణించారు కవి. శ్రీకృష్ణుడు దేవికీ గర్భ సంభూతుడు మాత్రమే కాక, యశోద గర్భ సంభవుడుకూడా, అని

కనినందుకు గాను దేవకీమాత, మాతృ స్తన్యమును ఇచ్చినందుకు గాను యశోదా ఇద్దరూ మాతృమూర్తులే అగుచున్నారు అని కాబోలు కవి భావన.

యశోదమాత బిడ్డను తెచ్చి, దేవకీ దేవికి అందించాడు, బిడ్డ పుట్టిన విషయం తెలిసి కంసుడు ఆ పాపను చంపుటకు ప్రయత్నంచేయగా, ఆమె దుర్గావతారంతో అష్టభుజములతో ప్రత్యక్షమయ్యెను. ఆ సన్నివేశాన్ని ఉత్పలగారు క్రింది విధంగా వర్ణించారు ఉత్పల.

కంసుని నెత్తిపై తనదు కాలిడి మెంటికి నెక్కె శత్రు వి
ధ్వంసిని దుర్గ అష్టభుజ వర్గ త్రిశూల కృపాణ పాణియై
కంస! నృశంస! త్రుళ్లకు మికన్ నిను మన్నిగొనన్ సురేశ్వరో
త్తంసుడు జన్మమొందెనని తర్జన గర్జనముల్ వెలార్చినన్. (1-48)

విధిరాతను మార్చుడానికి కంసుడు ప్రయత్నం చేశాడు. అది అసాధ్యము, దైవాజ్ఞను, దైవకార్యమును మార్చుట ఎవరి తరమూకాదు. ఈ విషయాన్ని కవి అద్భుతంగా వర్ణించారు.

ఆ॥ అమరులైన దనుజులైనను నరులైన
నెంత నిపుణులైన నెవ్వరైన
దైవ కార్యచయము దప్పింపగా లేరు,

వలదు దనుజులారా వగువ మనకు (2) అన్న భాగవత విషయాన్ని బలపరుస్తుంది పై సన్నివేశం.

శ్రీకృష్ణుని అవతార సన్నివేశాన్ని పరమాద్భుతముగా వర్ణించారు. కవి పఠితలమనస్సులు భక్తి భావంతో ప్రణమిల్లు సన్నివేశాలు, భావనలు, ఈ కావ్యంలో కోకొల్లలు, దైవం యొక్క అద్భుతత్వాన్ని కవి మన కనులకు కట్టినట్లు వర్ణించారు.

ద్వితీయాశ్వాసం నందు యశోదానందుల పుత్రోత్సాహం వర్ణించబడినది. శ్రీకృష్ణుని రాకతో ప్రకృతి క్రొత్త అందాలను సంతరించుకున్నది. అంటూ ఆ శోభను ఇలా వర్ణించారు :-

సీ॥ మధుమాసమొదవక మల్లెలు పూచెను మామెల్లు పండె గ్రీష్మంబులేక
శారదీయత లేక జల శోభలమరెను ఘనసస్య మొదవె హైమనము లేక
శిశిరమ్ము లేకుండ శిఖులు పింఛము విప్పె రాత్రికాకయె ఉత్పలములు విరిసె
జ్యోతిష శాస్త్రాల రీతి యింతయులేక గ్రహరాజి శుభదాయకంబు నయ్యె

తే॥ శ్రీహరి స్మరణ ధ్యానచింతనములు
జనుల కబ్బె గూరూపదేశమ్ములేక
నందుని యశోద సచ్చిదానందుగనియె
సుంతయేని యును ప్రసవ స్ఫురణ లేక (2-12)

భగవంతుని రాక కోసం ప్రకృతి భక్తి భావముతో, సాకారనీలోజ్జ్వల జ్యోతిర్మయ సుకుమార పరబ్రహ్మ కోసం వింత సొగసులు దిద్దుకున్నది.

ప్రకృతి అంతా సహజ సుగంధాలతో, స్వచ్ఛమైన జలాలతో, సమశీతోష్ణతతో ప్రకాశించినది. శ్రీకృష్ణుడున్న చోట వాయుసంపద, జలసంపద, కాలసంపద, వనసంపదలు విరాజిల్లుతుంటాయి. సంపదలనగా ఇవియే, అంతేకాని వెండి బంగారాలు కావు అంటారు. శ్రీ ఉత్పల 'వేణుగీతం'లో

ఈ విధంగా సాకారుడుగా జన్మించిన శ్రీకృష్ణుని అద్భుతత్వ లక్షణాలు, భావనలు, అడుగడుగునా దర్శనమిస్తూ భక్తిభావాన్ని గాఢతగా చేస్తుందీ కావ్యము.

బాలున్ని చూచుటకు వచ్చిన గోకులాచార్యుడు అయిన శాండిల్య మహాముని నిజపదాశ్రిత చంద్రసూర్యుల నను(గహింపనో శంఖచక్రంబులు పరిగ్రహింపనో కాలుసే తులాడించుచు పరుండిన నందనందునుని చూచి – అంటూ శ్రీ ఉత్పల ఈ సందర్భములో బాలుని కదలికలలో కూడా అవతార పరమార్థాన్ని చూపారు.

ఉ॥ నవ్వుము స్వామి! నీనగవు నం గల మోహకతన్ భజించి దొ
దవ్వుల వారు నీ మృదుపదంబుల వ్రాలుదు రంతరాత్మలన్
నెవ్వగ దీర, ఏకరస నిష్టమునై కనుపట్టునట్టి నీ
నవ్వది నందనందన! అనాదిగ సాగు ననంత కాలమున్ (2-53)

శ్రీకృష్ణుని చిర్నవ్వు, ఎలాంటిదో భాగవతంలో ఇలా వర్ణింపబడింది.

"హాసో జనోన్మాదకరీ చ మాయ"

ఆ మాయాస్వరూపుని నవ్వును కవి తాత్త్వికదృక్పథముతో వర్ణించారు.

మోక్షసాధనకు దగ్గరి మార్గం భగవంతుని లీలలు వినుట, స్మరించుట కైవల్య పదము చేరుటకు మార్గము ఇదియే. ఆధ్యాత్మిక భావనలో వున్న చివరి పదం కైవల్యమే, దానికంటే ఎక్కువైనది ఏదీ లేదు. భగవానుడు దేని మీద ఆధారపడడు. అన్నీ అతని మీదే ఆధారపడతాయి. అతడు దేన్నుండి పుట్టడు. అన్నీ అతని నుండే పుడతాయి. అతడు ఎన్నడు నశించడు. నశించేవన్నీ అతనిలోనే లీనమవుతాయి.

స్వామి నవ్వు ఎందరినో వెలిగిస్తుంది. దరిచేరుస్తుంది. పాదాలపై ప్రణమిల్ల చేస్తుంది. వారి అంతరాత్మలను వెలిగిస్తుంది. ఆ నవ్వు అనంతకాలము సాగుతూనే వుంటుంది. - అంటూ అద్భుతమైన పరమాత్మ తత్త్వాన్ని తాత్త్విక భావనతో వర్ణించారు కవి.

తృతీయాశ్వాసంలో  పరమశివుని బాలకృష్ణుని వద్దకు రప్పించి దేవదేవుని రూప, గుణ, నామ కీర్తనం చేయించి వారిరువురి మధ్య అభేదాన్ని చాటారు ఈ కావ్యంలో యోగివేషంలో ఉన్న శివుడు కృష్ణతత్త్వాన్ని చిన్న చిన్న పదాలతో సులభమైన భావంతో అద్భుతంగా చెప్పాడు యశోదతో-

తే॥ ప్రేమ కృష్ణుడు కృష్ణుడే ప్రేమయగును
ప్రేమ భగవత్స్వరూపంబు ప్రేమ మయుని
యభిహితము మనోవాగ్విషయంబు కాదు
వ్యాఖ్యకందని యనుభవ వస్తువద్ది (3-28)

అంటూ కృష్ణతత్త్వాన్ని ప్రేమతత్త్వాన్ని మాటలలో చెప్పలేమని అది మాటలకందనిదని, కేవలం అనుభవం ద్వారా మాత్రమే తెలుసుకోగలము. అంటూ నామరూపాలు ఎన్ని ఉన్నా భగవంతుడు ఒక్కడే, అతడు ప్రేమ స్వరూపుడు అంటూ భక్తి ప్రేమభావాన్ని వర్ణించారు కవి.

పసి కృష్ణుని ఒడిలోనికి తీసుకొని శివుడు–

తే॥ ఈతడోయమ్మ! సకల యోగేశ్వరుడు
ఏను మాత్రము తల్లి! యోగీ శ్వరుడును,
ఇతడు నాడెందమందుండు నెపుడు, నాకు
నీదు బిడ్డకు భేదమ్ములేదు తల్లి! (3–48)

అంటూ శ్రీ ఉత్పల శివకేశవ అభేదాన్ని చక్కగా చెప్పారు. విష్ణు భక్తి అయినా, శివభక్తి అయినా మానవుల మధ్య సామరస్యాన్ని ఏర్పర్చుటకే, అదే విషయాన్ని కవి ఎంతో చక్కగా చెప్పారు.

"తమీశ్వరాణాం పరమం మహేశ్వరం" ప్రత్యేక బ్రహ్మాండానికి స్వతంత్రుడైన ఒక్కొక్క ఈశ్వరుడుంటాడు. అటువంటి అసంఖ్యాకులైన ఈశ్వరులకు అధిపతి మహేశ్వరుడు ! అనగా అనంత కోటి బ్రహ్మాండాలకు, అనేక యోగాలకు అధీశ్వరుడు అతడే శ్రీకృష్ణుడనీ యోగేశ్వరుడనీ వేదశాస్త్ర పురాణాలు ప్రవచించాయి.

వ్రజపురి పట్టణంలో శ్రీకృష్ణుడు శివుని చేత, లక్ష్మీదేవి చేత అర్చింపబడిన దేవతామూర్తి మనిషి రూపంలో వెలసిన పరబ్రహ్మమతుడు. 'గూఢం పరబ్రహ్మ మనుష్య లింగమ్' అతడు నిగూఢంగా ఉండి తన లీలా విలాసాలు ప్రకటిస్తుంటాడు. (3)

గర్గ మహర్షి బాలునికి శ్రీకృష్ణుడని నామకరణం చేశాడు.

తే॥ నంద! నారాయణుండు నీనందనుండు
కలవు నీపుత్రునికి వేలకొలది పేర్లు
జీవకోటి నాకర్షించి స్వీయపాద సన్నిధి
నొసంగు శ్రీకృష్ణ చంద్రుడితడు (3–61)

పాదాలు గతి ప్రధానమైనవి, ఏ జీవి జీవితంలోనైనా గతికానీ, ప్రగతి కానీ పాదాల మూలంగానే ప్రాప్తమవుతుంది. భగవంతుడు విశ్వరూపుడు సంపూర్ణమైన భగవన్మూర్తికి నమస్కరించడం సాధ్యంకాదు. కనుక పాదాలకు మ్రొక్కి తృప్తిపడతాము. కనుకనే పద్యం నందు భగవంతుని పాద సన్నిధి గురించి కవి భక్తి భావంతో వర్ణించారు.

చతుర్ధాశ్వాసంలో బాల రాధాకృష్ణుల ఏకత్వాన్ని వర్ణించారు. ప్రౌఢకాంతలు బాలకృష్ణుని చుట్టూ చేరి అతనితో ఎన్నో రకాలైన మాటలు ముచ్చట్లు ఆడుతూ ఉన్నారు.

శా॥ నీవే మమ్ముల బ్రోచువాడవని నిన్నేనమ్ముకొన్నాము తం
డ్రీ! వర్ధిష్ణుడవై వ్రజంబున సదా నీముద్దు ముచ్చట్లు మా
కీవె పిల్లన గ్రోవి గాయకుడవై ఇంకెన్నాళ్లకీ వాడుచున్
గోవత్సంబుల వెంట వెళ్లదవొ మాకుం జూడ వేడ్కయ్యెడున్ (4-13) అంటూ

ప్రౌఢకాంతలు బాల కృష్ణుని పరమాత్మ స్వరూపునిగా భావిస్తూ మమ్ము బ్రోచుమయ్య అంటూ వేడుకున్నారు. పరమాత్మను తమ స్వామిగా భావించుకుని ఆ బాలుని శృంగార పరముగా కూడా లాలించారు. మదనగోపాలుడనీ, విరహతాపోదన పరికరమని, సంసార తాపాన్ని పొగొట్టేవాడని అనేక విధాలుగా వారు భావించారు.

ఆ ప్రౌఢకాంతల భావనలలో ఆ బాలుడు పరమాత్ముడే మమ్ము బ్రోచుమయ్యా అంటూ తమ ఆత్మైక్యాన్ని వారు కోరుకున్నారు. పైకి వర్ణన అంతా గోపాలకృష్ణుని పరంగా ఐనప్పటికీ నిజానికి వారు భావించినది పరమాత్మ తత్త్వాన్నే, ఆభక్తి భావన ఇంద్రియ పరితృప్తి కోసం ఆశించునదికాదు. భవబంధ విముక్తి కోసం ప్రవర్తించినది- ఇదే విషయాన్ని శ్రీ ఉత్పల

తే॥ కుసుమగత రజమ్మది రజోగుణము కాదు
మరి తమిస్రమందలిది తమస్సు కాదు
కృష్ణ దర్శన మందు లక్షితమునైన
చంచలత, కాదు ఇంద్రియ చాపలమ్ము (4-18)

అంటూ, అది రజ తమోగుణంకాదు. ఇంద్రియ చాపల్యంబు అసలే కాదు అంటూ వర్ణించారు. "ఈశ్వర:, పరమ:, కృష్ణ:, సచ్చిదానంద విగ్రహ:, అనాది రాది గోవింద:, సర్వకారణ కారణమ్" (4) అని తెలుసుకొని ఆయన్ను కలుసుకోవడానికి పడే వ్యాకులత ఇక్కడ కనిపిస్తుంది.

బాలకృష్ణుడు, బాలరాధల గురించి కవి అద్భుతముగా వర్ణించారు.

ఆ॥ ఇరు చకోరములును ఇద్దఱు చంద్రులు
అగుదు రిద్ద ఱాశ్రయాశ్రితులును
తత్త్వమొకటికాని, తనువులు వేఱయ్యె
మాధవుండనంగా రాధ యనగ (4-38)

కృష్ణుడే రాధ, రాధే కృష్ణుడు వారివురి ప్రేమ వేణువు, పురుషులంతా కృష్ణాంశగా, స్త్రీలంతా రాధాంశగా, బ్రహ్మవైవర్త్య మహాపురాణంలో వర్ణింపబడింది.

"పురుషాశ్యహ శాస్త్రదంతా నిఖిలా:స్త్రియ:
ఆత్మనా దేహరూపాత్వ మస్యాధార స్త్వమేవహి" (5)

ప్రకృతి పురుష సమ్యక్ సమ్మేళనంగా గాఢమైన అవినాభావ సంబంధంగా ఈ రాధామాధవ తత్త్వం బ్రహ్మవైవర్త్య మహాపురాణంలో దర్శనమిస్తుంది.

ఈ భావన్నే కవిపై పద్యము నందు వర్ణించారు.

"ఆత్మరామస్య కృష్ణస్య ధ్రువ మాత్మాస్తిరాధికా" ఆత్మరాముడైన శ్రీకృష్ణుని ఆత్మయే రాధిక.

పరమానందస్వరూపం ఒక్కటే. అద్వితీయంగా అనగా రాధాకృష్ణులుగా క్రీడనార్థం రూపొందిందని శ్రుతి చెపుతున్నది. పరమానందమయి, పరాశక్తి, భగవత్స్వరూపిణి అయిన రాధాదేవి కాయవ్యూహంతో అనేకమంది గోపికలను సృష్టించి రసస్వరూపుడైన శ్రీకృష్ణునికి చమత్కారభరితమైన పరమానాందన్ని ప్రసాదించి సేవిస్తుంటుంది.

కం॥ ఆరాధ్యుడు శ్రీకృష్ణుడు
ఆ రాధిక రాధ వారిదగు లీలా వి
స్తారయె లోకద్భుత సం
సారము ఈ సర్వభవన సామర్థ్యంబున్ (4-43)

రాధ శ్రీకృష్ణుని ఆత్మ స్వరూపిణి, శ్రీకృష్ణుడు ఆమెతో చేసే క్రీడా రహస్యం తెలుసుకున్న మర్మజ్ఞులు శ్రీకృష్ణున్ని 'ఆత్మారాముడు' అంటారు.

"ఆత్మాతురాధిక తస్యతమైవ రమణాదసౌ
ఆత్మారామతయా ప్రాజ్ఞై: ప్రోచ్చతే గూఢవేదిభి:"

రాధ శ్రీకృష్ణుని ఆరాధిస్తుంది. కృష్ణుడామెను ఆరాధిస్తాడు, వారిద్దరు ఒకరికొకరు ఆరాధ్యులు, ఆరాధికలు "నా సౌ రమణోవాహం రమణీ" అన్నది రాధ

"రాధ భజత శ్రీకృష్ణం స చ తాం చ పరస్పరం
ఉభయో: సర్వసౌమ్యం చ సదా సంతో పదన్తిచ"

భక్తులు కూడా రాధ వంటి ఆరాధకులే. వారు భగవంతునికి ప్రేమరసాన్ని నివేదిస్తారు. భగవంతుడు కూడా అలాగే తన భక్తునికి ప్రేమరసాన్ని ప్రసాదిస్తాడు.

రాధకృష్ణులు ఇద్దరూ రసరూపులే. ఇద్దరూ అఖండ ద్వితీయులే. ప్రాతీతక వియోగమే తప్ప వారిది వాస్తవిక వియోగం కాదు. ఇక వారి విరహం అనగా చక్రవాక దంపతుల విప్రలంభ

తాపానికి కోటిరెట్లు తీవ్రతాపం వారిది. సంశ్లేషజన్యమైన ఆనందం కన్న అనంత కోటిరెట్లు ఆనందం వారిది. శ్రీకృష్ణుడు పరమావతారం. రాధ అనురాగ వర్షిణి. రాధ పరమరసవర్షిణి, అయితే శ్రీకృష్ణుడు అద్భుత సుధామయ జలదం అంటారు శ్రీ ఉత్పల. ఈ విధముగా ఈ కావ్యము నందు ఆత్మా పరమాత్మ తత్త్వాన్ని చెప్పారు కవి.

శివ కేశవులకు అభేదం లేదని, భక్తునికి భగవంతునికి పట్ల ఆత్మార్పణ భావం ఉండాలనే అంశాన్ని శివుని పాత్ర పరంగా అద్భుతంగా చెప్పారు కవి. తద్వారా శివకేశవ అభేద సందేశం కూడా ఆ కావ్యం ద్వారా వ్యక్తం చేసారు శ్రీఉత్పల ఈ కావ్యము నందు

"శ్రవణం కీర్తనం విష్ణో:స్మరణం పాద సేవనం,
అర్చనం, వందనం, దాస్యం, సఖ్యమాత్మ నివేదనం"

అని వ్యాసమహర్షి సంస్కృత భాగవతంలో చెప్పిన నవవిధ భక్తులు ఆయా సందర్భాలలో అద్భుతముగా వర్ణించబడినవి. తద్వారా పాఠకునికి భక్తి భావాన్ని కలిగించుచున్నది ఈ కావ్యం, ఇంకా కంసుని పాత్ర ద్వారా వైరభక్తిని, కాళింది, యమునా నదుల పరముగా సేవాభక్తిని, గోపికల ద్వారా మధుర భక్తిని వర్ణించి, కాదేది భక్తికనర్హం' అన్నట్లు ప్రతి ఆశ్వాసమును భక్తి అనే అమృతధారలతో అద్భుతముగా నింపి 'భక్తి' కి గల విభిన్న మార్గాలను ఈ కావ్యం ద్వారా సామాన్యులకు చూపారు కవి. వర్ణననే కావ్య వస్తువుగా, కథా జీవితంగా, కళా సౌందర్యంగా, తత్త్వ గాంభీర్యంగా మలచగల ఒక మంత్రశక్తి ఉత్పల వారి కావ్యమునకు శ్రీకృష్ణభక్తివలన కలిగినది. అందువల్లనే ఈ కావ్య పఠనం మాత్రం చేతనే పాఠకునికి భక్తిభావం కలుగును. దీనివలన ముందు భగవంతుని చేరు మార్గం తెలుసుకుంటాడు, తద్వారా సాక్షాద్భగవానుని చేరుకోగల సోపానమే ఈ కావ్యపఠన ప్రయోజనములని చెప్పవచ్చు.

ఈ కావ్య పరమార్థం మోక్ష సాధనము. అనగా పరమాత్మను చేరుకోవడం ఈ కావ్యము నందలి నాలుగవ ఆశ్వాసములో బాల రాధాకృష్ణుల వర్ణన కలదు. రాధాకృష్ణుల మధ్య ఉన్న అనురాగాన్ని 'మధురభక్తి' అంటూ కవులు అనేక రకాలుగా వర్ణించినా, తాత్త్విక పరముగా కృష్ణుడు పరమాత్మ, రాధ జీవాత్మ, పరమాత్మలో విలీనం కావడమే. జీవాత్మ లక్ష్యం, ఆ లక్ష్య సాధనయే ఈ కావ్య రచన. భగదవతార రహస్య దివ్యజ్ఞానంబు గూడ మోక్షసాధనమగుచున్నది. అనే గద్యతో ప్రారంభమై, రాధాకృష్ణుల యుగళ రూపంబు జనజీవంబుల బాహ్యాభ్యంతరంబుల నమృతమయ రసమయానందమయంబు నొనరింపగలదు.' అనే గద్యతో పరిసమాప్తమవుతుంది. ఉపక్రమంలో

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

మోక్షసాధన ప్రసక్తి, ఉపసంహారంలో మోక్ష స్వరూప నిర్ణయమూ కనిపిస్తూ కావ్యగత సందేశాన్ని చెప్పకనే చెపుతున్నదీ కావ్యము.

----

ఉపయుక్త గ్రంథసూచి :


1) కావ్య ప్రకాశం

2) శ్రీమదాంధ్ర భాగవతం

3) శ్రీమద్భాగవతీయ వేణుగీతం

4) శ్రీమద్భాగవతీయ గోపీ గీతం

5) బ్రహ్మవైవర్త్య మహాపురాణం

# స్త్రీవాద నవలలు – సామాజిక చైతన్యం

డా॥ దొడ్డి ప్రవీణ

చరవాణి : 9290441535

విద్యుల్లేఖ: *praveenaphdtelugu@gmail.com*

## పరిచయం :-

సాహిత్యం ప్రతియుగంలోనూ సమాజాన్ని ప్రతిబింబిస్తూ వుంటుంది. ఆధునిక కాలంలోనూ మారుతున్న సామాజిక స్థితిగతులకు, ఆలోచనా ధోరణులకు అద్దంపడుతూ సాహిత్యం వెలువడింది. ఆధునిక సమాజంలో స్త్రీలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి, హక్కులను సాధించడానికి సాహిత్యాన్ని సాధనంగా చేసుకున్నారు. అదే స్త్రీ వాద సాహిత్యం. స్త్రీ వాద దృక్పథంలో వెలువడిన కొన్ని నవలల పరిశీలనా ప్రయత్నమిది.

## ముఖ్యాంశాలు:-

స్త్రీవాద సాహిత్యం – నేపథ్యం – పి. శ్రీదేవి – కాలాతీత వ్యక్తులు; వాసిరెడ్డి సీతాదేవి – మట్టిమనిషి; రంగనాయకమ్మ – "రామాయణ విషవృక్షం, జానకీ విముక్తి; ఓల్గా "సహజ", "స్వేచ్ఛ", "కన్నీటి కెరటాల వెన్నెల", "మానవి", "ఆకాశంలో సగం", "గులాబీలు", "ప్రయోగం"; మల్లాది సుబ్బమ్మ – "వంశాంకురం", "వేగుచుక్క".

గతించిందేకాదు వర్తమానం కూడా చరిత్రే. సమాజం, రాజకీయం, సాహిత్యాలు చరిత్రకు అంశాలు. సాహిత్యానికి సమాజానికి విడదీయరాని సంబంధం ఉంది. సాహిత్యం అవతరించిన నాటినుండి నేటివరకు ప్రతియుగంలోనూ సాహిత్యం సమాజాన్నిప్రతిబింబిస్తుంది. ఆధునిక కాలంలోను మారుతున్న సామాజిక స్థితిగతులకు ఆలోచనా ధోరణులకు అద్దంపడుతూ సాహిత్యం వెలువడింది. తరతరాలుగా అణచివేతకు గురవుతున్న సామాజిక వర్గాలలో స్త్రీలు ఒక భాగం. అయితే కుల వర్గాలు ఆర్థిక వర్గాలు అణచివేతకు గురవుతున్న విషయం గానీ, క్రమంగానీ, గుర్తుపట్టగలిగినంత సులభంగా స్త్రీల అణచివేతను గుర్తించడం సాధ్యంకాదు. స్త్రీలు ప్రత్యేకంగా తామొక సామాజిక వర్గంగా గుర్తించబడే అవకాశం లేకపోవడమే అందుకు కారణం. వాళ్లు కూడా సమాజంలోని ఏ ప్రత్యేక వర్గానికో, ఆర్థిక వర్గానికో చెంది ఆయా వర్గాలకు సంబంధించిన పురుషులతో పాటుగానే

పరిగణించబడుతుంటారు. ఆధునిక సమాజంలో స్త్రీలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి, హక్కుల్ని సాధించుకోవడానికి, నిరసనను తెలపడానికి సాహిత్యాన్ని సాధనంగా చేసుకున్నారు. అంటే స్త్రీలు ఎంతో చైతన్యవంతులయ్యారని చెప్పవచ్చు.

## నేపథ్యం:–

"ఫెమినిజం" అనే మాటకు తెలుగులో వ్యవహార నామం "స్త్రీవాదం" స్త్రీవాదానికి 150 ఏళ్ళ చరిత్ర ఉంది. స్త్రీ సమస్యలకు కారణం పితృస్వామ్యం, లింగవివక్షత, అణచివేత, వెట్టిచాకిరీ మొదలైనవి. స్త్రీవాదులు ఈ అంశాలను ప్రతిబింబిస్తున్నారు. స్త్రీవాద సాహిత్యం వచ్చేంత వరకు స్త్రీలకు ఒక హృదయం, ఆలోచన ఉంటుందన్న విషయాన్ని గుర్తించలేదు. 1980 తరువాత వచ్చిన కొత్త తరం కవిత్వంలో వచ్చిన రూపపరిణామం వల్ల వ్యక్తీకరణలో ఒక సారళ్యం వచ్చింది. ఈ మార్పులో భాగంగానే స్త్రీ స్పృహ పెరిగింది. కవయిత్రుల సంఖ్య పెరగడంతో పాటు ఈ మనోభావాలకు సంబంధించిన వివిధ కోణాలలో కవిత్వం వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో జరిగిన స్త్రీ చైతన్య ఉద్యమాలు భారతదేశంలో వెలువడ్డ సంస్కరణ జాతీయోద్యమ, అభ్యుదయ విప్లవ ఉద్యమాలు స్త్రీవాద సాహిత్య ఉద్యమానికి కారణమయ్యాయనడంలో అతిశయోక్తి లేదు. స్త్రీవాద దృక్పథంతో కూడిన రచనలు తెలుగు సాహిత్యంలో ముందుగా నవలలు, కథానికల రూపంలో వెలువడ్డాయి. ఈ రచనల్ని స్త్రీలు, పురుషులు చేశారు. సామాజిక పరంగా స్త్రీలు చైతన్యవంతులుగా కావలసిన అవసరాన్ని ఆనాటి రచయితలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను చెప్పారు. స్త్రీలు తమకు సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవలసిన తీరును ఆనాటి రచయితలు స్పష్టం చేశారు. కానీ వీరి భావజాలంలో పురుషద్వేషం కనిపించదు. 1975నుంచి ప్రారంభమై ఒక దశాబ్దికాలంపాటు అంటే 1985 వరకు సాగిన అంతర్జాతీయ మహిళాదశాబ్దిలో స్త్రీవాదం ఒక బలమైన ఉద్యమంగా రూపుదిద్దుకున్నది. స్త్రీవాద దృక్పథంలో వెలువడిన నవలలను గురించిన సూక్ష్మపరిశీలన ఇది.

## కాలాతీత వ్యక్తులు:–

దీనిలో పి.శ్రీదేవి గారు స్త్రీపురుష సమానత్వం, పరస్పర అవగాహన, అనురాగం మొదలైన విషయాలు చిత్రీకరించారు.

## మట్టిమనిషి:–

వాసిరెడ్డి సీతాదేవిగారు దీనిలో – స్త్రీ ఆర్థిక స్వాతంత్ర్యంలో స్వేచ్ఛగా జీవించే విధానాన్ని చాలా చక్కగా వర్ణించారు.

**సమత:–**

ఈ నవలలో కొలకలూరి ఇనాక్‌గారు ఒక స్త్రీ రాజకీయంగా సమాజంలో ఎలా వుందో విపులీకరించబడింది. ఇలాంటివి స్త్రీవాద నవలలు రాయడానికి నేపథ్యంగా చూపవచ్చు.

**రామాయణ విషవృక్షం: –**

ప్రముఖ నవలా రచయిత్రి రంగనాయకమ్మగారు 'రామాయణ విషవృక్షం' సంప్రదాయికులకు చెంపపెట్టుగా పరిణమించింది. 'తులసీదళం కాదు గంజాయి దమ్ము' లాంటి గ్రంథాల ద్వారా ప్రజల్లో మూఢ విశ్వాసాల్ని రేకెత్తించే ఆధునిక నవలల్ని ఎత్తి చూపారు.

**జానకీ విముక్తి :–**

రంగనాయకమ్మగారు ఈ నవల ద్వారా స్త్రీవాదంలోని అనేక ధోరణులను, కోణాలను ఇతివృత్తంలో భాగంగా సక్రమంగాను, సమగ్రంగాను ప్రతిఫలించగలిగారు. పితృస్వామ్య సామాజిక సంస్కృతి ఆడపిల్లగా పుట్టిన జానకిని పెరిగిన క్రమంలో ఒక స్త్రీగా తయారుచేసింది. కనుకనే ఆమె భర్త తనమీద చలాయించే అధికార స్వభావాన్ని అసలు గుర్తించదు. చైతన్యవంతుడైన అన్నయ్య సత్యం సాహచర్య ప్రభావం వల్ల, తన సమస్యలను తాను మననం చేసుకుంటూ విశ్లేషించి చూసుకునే అంతర్ముఖ ఆలోచనాదృష్టిని పెంచుకున్న జానకి భర్త అధికారాన్ని ప్రశ్నించే స్థితికి దానినుండి విముక్తి చెందేందుకు ప్రయత్నించే దశకు ఎదుగుతుంది. స్త్రీ జీవితంలో ఏదీ వ్యక్తిగతం కాదు. వ్యక్తిగతమంతా రాజకీయమే అన్న స్త్రీ వాద భావనను ప్రతిఫలిస్తుంది. సత్యం శాంతల దాంపత్యంలో పిల్లల్ని కనడం మాత్రం స్త్రీ ఇష్టమే అన్న విషయాన్ని శాంతచేత చెప్పించి రంగనాయకమ్మ స్త్రీ వాద ధోరణిలోని ఈ ప్రత్యేకాంశానికి "జానకి విముక్తి " నవలలో ప్రాతినిథ్యం కల్పించారు.

ప్రముఖ రచయిత్రి ఓల్గా గారు 'సహజ', 'స్వేచ్ఛ', 'కన్నీటికెరటాల వెన్నెల', 'మానవి', 'ఆకాశంలో సగం', 'గులాబీలు' అనే ఆరు నవలలు, 'ప్రయోగం' అనే నవలిక రాశారు.

**సహజ : –**

ఓల్గ గారి 'సహజ' నవలను 'చతుర' పత్రికలో జనవరి 1986లో ప్రచురించారు. దీనిలో భార్య భర్తల స్వభావాలు వేరైనప్పుడు భార్య రాజీపడవలసి వస్తుంది. దీని వలన ఆమె సాంఘిక జీవితాన్ని కోల్పోయి అశాంతిపాలవుతుంది. 'సహజ' ప్రధానపాత్రగా స్త్రీవాద భావాలకు ప్రతినిధిగా, రచయిత గొంతుగా ఇతరులకు ఆదర్శ వ్యక్తిగా వుంది కాబట్టి ఈ నవలకు 'సహజ' అనేపేరు సార్థకమైంది.

**స్వేచ్ఛ:-**

ఈ నవల ఫిబ్రవరి 1987లో 'చతుర'లో ముద్రించారు. స్వేచ్ఛకోసం ఆరాటపడిన స్త్రీ జీవితచిత్రణ. అసలైన స్వేచ్ఛా స్వరూప స్వభావాలు ఎలా వుంటాయో దీనిలో చెప్పారు. ఆధునిక మహిళ కోరుకునే స్వేచ్ఛ ఎలాంటిదో అలాంటి స్వేచ్ఛ మన్నించే భర్తలుంటారా అనే ప్రశ్నకు సమాధానం "స్వేచ్ఛ" నవలలో కన్పిస్తుంది. ఒకవేళ స్వేచ్ఛని మన్నించే భర్త వున్నప్పటికీ ఆమెను అసంతృప్తికి లోనుచేసే అంశాలు కుటుంబంలోనూ సంఘంలోనూ వుంటాయని ఓల్గ నిరూపించారు.

**కన్నీటి కెరటాలు:-**

ఈ నవల "చతుర"లో అక్టోబర్ 1988లో ముద్రించారు. ఏ స్త్రీకి అయినా వివాహం జరిగిన తరువాత భర్తే సర్వస్వం అవుతుంది. అటువంటి భర్త మరణిస్తే ఆ స్త్రీ జీవితం శూన్యంగా మారుతుంది. అయితే ఇందులో వితంతువులైన వారు భర్త జ్ఞాపకాలతోనే గడపనవసరం లేదని మనసుకు నచ్చిన మరో వ్యక్తిని వివాహం చేసుకోవచ్చన్న విషయాన్ని ఈ నవల చూపుతుంది. భర్త మరణానంతరం కన్నీటి కెరటాలలో ఉన్న యువతి కాలక్రమేణ ఆనందపు వెన్నెలలను నింపుకోవచ్చని తెలుపుతుంది ఈ నవల.

**మానవి:-**

ఈ నవల "చతుర"లో డిసెంబరు 1989లో ముద్రించారు. భర్త, పిల్లలు సర్వస్వం అనుకున్న స్త్రీ వారినుండి దూరంగా ఉండవలసినపుడు మనోధైర్యంతో "మానవి" ఎలా మారగలిగింది అనే అంశాన్ని చిత్రిస్తుందీ నవల. స్త్రీ ఎన్ని ఆటంకాలు ఎదురైన లక్ష్యసాధనకోసం ఏవిధంగా ప్రయత్నించాలో ఈ నవల చూపుతుంది.

**ఆకాశంలో సగం:-**

ఇది 1992లో హైదరాబాద్ "స్వేచ్ఛ" ప్రచురణ సంస్థవారు ప్రచురించారు. దళిత సాహిత్య ధోరణిలో హరిజనుల సమస్యలను ఈ నవల చిత్రిస్తుంది.

**గులాబీలు:-**

ఈ నవల "చతుర" లో నవంబరు 1993లో ముద్రించారు. సంకుచితత్వం, స్వార్థం కలిగిన మహిళ కాలక్రమేణ ఇతరులపట్ల ప్రేమానురాగాలు పెంచుకునే క్రమం ఈ నవలలో సూచించారు. ఇది ప్రతీకాత్మ నవల, గులాబీలు ధనిక వర్గానికి ప్రతీక వారు క్రింది వర్గాలపై చూపించాల్సిన మానవతా దృక్పథం ఇందులో ఉంటుంది.

**ప్రయోగం:-**

ఈ నవలిక 1994లో ప్రచురితమైంది. ఈ నవలిక వివాహ వ్యవస్థ పితృస్వామిక కట్టుబాటు పై వ్యతిరేకత గల యువతి స్త్రీ పురుషుల అనుబంధంలో కొత్త విలువలకోసం ప్రయోగం చేయడాన్ని చిత్రీకరించారు.

ఓల్గగారి అన్ని నవలలోను కుటుంబ, వివాహ, సాంఘిక భావజాలం నుంచి స్త్రీ ఏవిధంగా చైతన్యవంతులు కావచ్చు అన్నదాన్ని చూపారు.

**వంశాంకురం:-**

మల్లాది సుబ్బమ్మగారు రాసిన వంశాంకురం పెళ్ళి, సంతానం అనేవి స్త్రీల వ్యక్తిత్వ వికాసానికి ఆటంకం కారాదన్న దృక్పథంతో రాశారు. సైంటిస్టు కావాలన్న లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్న యువతి చంద్రం అనే యువకుడిని వివాహం చేసుకుని శాస్త్రజ్ఞురాలిగా తన ఎదుగుదలకు పిల్లలు అడ్డు అవుతారన్న ఆలోచనతో గర్భస్రావం చేయించుకుని చివరకు భర్తనుండి విడిపోవడానికి సిద్ధపడుతుంది. తమ ఆదర్శాలకు, లక్ష్యాలకు అనుగుణమైన పురుషులు దొరికే వరకు స్త్రీలు వైవాహిక సంబంధాలలో చిక్కుకోరాదని, ఒకసారి వైవాహిక బంధంలోకి వచ్చిన తరువాత కూడా అవి ఏమాత్రం తమ వ్యక్తిత్వ వికాసాలకు అవరోధమైనా వాటినుండి బయటపడాలని ఈ నవల చెబుతుంది.

**వేగుచుక్క:-**

మల్లాది సుబ్బమ్మగారు దీనిలో సీత అనే యువతి భర్తను వదిలేసి తన మార్గం తాను చూసుకోవడానికి చేసే ప్రయత్నమే వేగుచుక్క.

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

ఇంకా సుబ్బమ్మగారు "రక్తం కార్చిన కాటుక కళ్ళు" "జీవిత గమ్యం" "సతిమంటలు" వంటి నవలలు స్త్రీలను చైతన్య దిశలో నడిపేవిగా వుంటాయి. కుప్పిలి పద్మగారి "మూడుపాయల జలపాతం", "ఏకాంతంలో ఇద్దరు" వంటి నవలలు స్త్రీవాద ధోరణిలో వచ్చినవే.

పురుషునికీ, స్త్రీకి మధ్య ఉన్న అధికారి – బానిస సంబంధాన్ని ప్రశ్నించే యత్నం స్త్రీవాద దృక్పథంలో ఉంటుంది. లైంగిక వివక్ష, సాంఘిక రాజకీయ, అసమానతలు ఉండకూడదని స్త్రీవాదం భావిస్తుంది. స్త్రీకి ఆర్థిక స్వేచ్ఛ, వివాహస్వేచ్ఛ ఉండాలనే వాదాన్ని బలంగా వినిపించింది. స్త్రీ వాదులంటే స్త్రీలు మాత్రమే కారని, స్త్రీ పురుషులిద్దరూ స్త్రీ వాద దృక్పథాన్ని కలిగి ఉండాలని, సమాజంలోని అన్ని దృక్కోణాల్లోనూ, పునరాలోచన, పునర్నిర్మాణం జరగడమే లక్ష్యంగా స్త్రీవాదం సాగాలని కాంక్షించడం మెచ్చుకోదగ్గవిషయం. ఆధునిక సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పక్షపాత ధోరణిని కవులు, కవయిత్రులు ఇంకా ఎన్నో రకాలుగా చిత్రించి సామాజిక చైతన్యానికి కారకులయ్యారు. స్త్రీవాదం అంటే పురుషద్వేషం అని కాకుండా స్త్రీల సమగ్ర అభ్యుదయానికి చేసే ప్రయత్నం అని భావించడం సముచితంగా ఉంటుంది.

## ఉపయుక్త గ్రంథ సూచి

1. స్త్రీవాద ధోరణులు సమకాలీన సాహిత్యం – యువభారతి
2. స్త్రీవాద వివాదాలు – సం॥ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ.

# తెలుగు నీతి శతకాలు – ఆపద్బాంధవ పథకాలు

డా॥ ముద్రబోయిన రామచంద్రరావు,
చరవాణి : 9299992995
విద్యుల్లేఖ: *drmudraboina9@gmail.com*

**సారాంశం :–** నీతిశతకాలు ప్రజల్లోనుండి పుట్టాయి. సమాజజీవన స్థితిగతులను అద్దంలా వర్ణించే తేలికపాటి కవిత్వమే శతకాలు. వయస్సుతో నిమిత్తం లేకుండా చదివి ఆచరించిన వారి జీవితాలు ఉన్నతశిఖరాలకు చేరుకోవడం తథ్యం. చిన్నతనం నుండి అందరితో నీతి శతకాలు వల్లివేయిస్తే ఎంతో కొంత నీతిని అలవరచుకొని కనీస ధర్మమైనా పాటించడానికి అవకాశం ఉంటుంది. దీని వలన నేడు అతి ప్రమాదంగా విస్తరిస్తున్న ఉగ్రవాదంలోకి యువత ఆకర్షింపబడరు. మానవీయ మూల్యాలు మూలాలనుండి మొదలైతే మానవజీవితం ఋషి జీవితం అవుతుంది. యువత కత్తులు పట్టకుండా, కలం పట్టి గళం విప్పే స్థితి పరిస్థితి వస్తుంది. సమాజంలో పేరుకు పోయిన సాంఘిక దురాచారాలైన వరకట్నం, పరస్త్రీవ్యామోహం, దేశంపై అగౌరవం, గురువులను దూషించుట మొదలగువాటిపైన అవగాహన ఏర్పడుతుంది. నీతి శతకాలు మనిషి మీద చూపే ప్రభావం అమోఘమైనది అనిర్వచనీయమైనది. ప్రతి మనిషికి జీవితంలో నాలుగు అవస్థలు ఉంటాయి. బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యమనేవి. ప్రతి దశలోనూ ఆయాప్రవర్తనల ద్వారా జీవితాన్ని పుణ్యంతో పునీతం చేసుకుంటారు కొందరు. ఏయే కాలంలో ఏమి చేయాలనే విషయాన్ని శతకకారుల పద్యములతో చక్కగా నిరూపించారు.

**ముఖ్యపదాలు :–**

బాల్యం – సమానత్వం, బంధుప్రేమ, భగవంతునిపై భక్తి
యవ్వనం – గురుభక్తి, కష్టసుఖాలు, మంచి స్నేహితుడు
కౌమారం – విచక్షణ, క్షమ, సమయానుకూలం
వృద్ధాప్యం – దైవభక్తి

దేశభాషలందు తెలుగు లెస్స అని లెస్సగా మొదలైన తెలుగు భాషా ప్రస్థానం మహా ప్రస్థానమై హైలెస్సగా దేశంలోనే కాకుండా ప్రపంచభాషా చరిత్ర జెండాలోనే తారవలె వెలిగి

పోతూ ఉంది. ఖండాంతరాలలో తెలుగు ఖ్యాతి చిరస్థాయిగా నిలిచి ఉంది. ప్రజల హృదయాలలో ఓలలాడుతూనే ఉంది. అలాంటి భాషనందు శతక ప్రక్రియ విశిష్టమైనది. శతకమే కాదు కొన్ని అష్టావధానము లాంటి విధానాలు ఇప్పటికీ ప్రపంచ భాషావేత్తలకు, తత్త్వవేత్తలకు అంతు పట్టని రహస్యాలు.

ఒక కావ్యం రాయాలంటే దానికి ప్రణాళిక ఉండాలి మరియు పండితులకు మాత్రమే అర్థమవుతుంది. కానీ శతకాలు ప్రజలలో నుండి పుట్టినవే. సమాజంలో పరిస్థితులే శతకాన్ని వ్రాసేటట్లు చేస్తాయి. శతక నీతిని జీవితానికి అన్వయించుకుంటే వారి జీవితాలే గాక పదిమంది జీవితాలకు వెలుగు పంచవచ్చు. పండితుడు పామరుడు అనే భేదం లేక అందిరినోట్లో నానేవే శతకాలు. అటువంటి నీతి కిరణంతో ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దవచ్చు.

తెలుగుభాష వృషాధిపశతకంతో పురుడు పోసుకొని ఎన్నో శతకాలకు తరువాత కాలంలో జన్మనిచ్చింది. వయస్సుతో నిమిత్తం లేకుండా చదివి ఆచరించినవారి జీవితాలు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తథ్యం. ఎప్పుడైతే ప్రజలు నీతిబద్ధంగా, ధర్మబద్ధంగా జీవిస్తారో అప్పుడే సమసమాజం ఏర్పడుతుంది. సుఖసంతోషాలు ఆ ప్రాంతంలో వెల్లువలా ప్రవహిస్తాయి. ధర్మం నాలుగు పాదాలపై నడిచి దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. నీతిని మనసారా మరియు మనస్సు నిండా ఆకళింపు చేసుకుంటే దుర్మార్గ, దుశ్చర్య భావనలు దరిదాపులకు రావు.

చిన్నతనం నుండి అందరితో నీతి శతకాలు వల్లివేయిస్తే ఎంతో కొంత నీతిని అలవరచుకొని కనీస ధర్మమైనా పాటించడానికి అవకాశం ఉంటుంది. దీనివలన నేడు అతి ప్రమాదంగా విస్తరిస్తున్న ఉగ్రవాదంలోకి యువత ఆకర్షింపబడరు. నీతి శతకాలు మనిషి మీద చూపే ప్రభావం అమోఘమైనది అనిర్వచనీయమైనది. ప్రతి మనిషికి జీవితంలో నాలుగు అవస్థలు ఉంటాయి. బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యమనేవి. ప్రతి దశలోనూ ఆయా ప్రవర్తనల ద్వారా జీవితాన్ని పుణ్యంతో పునీతం చేసుకుంటారు కొందరు. ఏయే కాలంలో ఏమి చేయాలనే విషయాన్ని శతకకారుల పద్యములతో చక్కగా నిరూపించడానికి ప్రయత్నిస్తాను. ముందుగా మహాకవి కాళిదాసు కవిచే రచించబడిన శ్లోకంతో ఆరంభిస్తాను.

శైశవే భ్యస్థ విద్యానాం యౌవనే విషయైషిణామ్ ।
వార్ధకే మునివృత్తీనాం యోగేనాన్తే తనుత్యజామ్ ॥

– రఘువంశం, ప్రథమసర్గ

బాల్యమునందు చక్కగా విద్యలు నేర్చుకోవాలి, యవ్వనమునందు ఏయే విషయాలు తెలుసుకోవాలో వాటి వల్ల శ్రద్ధ కలిగి యుండాలి. ముసలి తనములో ముని వలె జీవించాలి. చివరకు యోగమార్గముతో శరీరాన్ని వదలి భగవంతునిలో ఐక్యమవ్వాలి. దీన్ని మనసా వాచా కర్మణా అనుసరించి, ఆచరిస్తే స్త్రీలపై జరుగుతున్న ఎన్నో అఘాయిత్యాలు అదుపులోకి వస్తాయి.

**బాల్యము :-**

జీవితంలో బాల్యదశే పునాది. ఈ దశలో పెద్దలు చెప్పే నీతి జీవితాంతం పిల్లలకు భాతిని కలుగుజేస్తుంది. కాబట్టి బాల్యంలో అంతా సమానమనే పద్యం నేర్పాలి. ఈ క్రింది పద్యం...

పసుల వన్న వేరు పాలెల్ల ఒక్కటి
పుష్పజాతి వేరు పూజ ఒకటి
దర్శనంబు లారు దైవంబు ఒక్కటే
విశ్వదాభిరామ! వినురవేమ ! (వేమన శతకము)

పశువులు రంగు వేరైనప్పటికి అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానుండును. వేరు వేరు రకాలుగా దర్శించినప్పటికి దైవము ఒక్కటే కదా! కాబట్టి మనుషులు అనేక రకాలుగా ఉన్నప్పటికి అందరినీ సమానత్వంతో చూడాలి అని వేమన బోధించాడు. తరువాత బాల్యదశలో బంధువుల గొప్పదనము గూర్చి భాస్కరశతకములో ఈ విధంగా చెబుతున్నారు.

అక్కఱపాటు వచ్చు సమయంబున జుట్టములొక్కరొక్కరి
న్మక్కువ నుద్ధరించుటలు మైత్రికి జూడగ యుక్తమే సుమీ
యొక్కట నీటిలో మెరక నోడల బండ్లును బండ్లనోడలన్
దక్కక వచ్చుచుండుట నిదానముగాదె తలంప భాస్కరా! (భాస్కరశతకము)

మానవులలో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. బంధువుల యందు ప్రేమ, ఆప్యాయితలు కలిగి ఉండాలి. కష్టసుఖాలలో స్నేహభావము పెంచుకోవాలి. ప్రకృతి ఏ సమయాలలో ఎలా ఉండునో చెప్పలేము. బండ్లు ఓడలగును అంటే నీరు లేని చోట నీరు రావచ్చు. నీరున్న చోట నీరు ఉండకపోవచ్చును. ఈ పరిస్థితులలో ఒకరినొకరు ఆదుకోవాలి. ఈ పద్యం ద్వారా బాల్యంలోనే పిల్లలకు దయార్ద్ర హృదయం ఏర్పడుతుంది. దీనితోబాటు దానధర్మాలు చేసి తరించి ప్రజల హృదయాలలో పదిలంగా పదికాలాలపాటు నిలిచిన మహానుభావుల కథలు కూడా పిల్లలకు చెప్పాలి.

చిన్నవయసులోనే భగవంతునిపై భక్తి శ్రద్ధలు కలిగి ఉంటే, జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్ళటానికి ఎవరికి వారు తమ భవిష్యత్ సౌథాన్ని నిర్మించుకుంటానికి ధైర్యం ఏర్పడుతుంది. అలాంటి భక్తి భావం కోసం ఈ పద్యం...

సీ. అడవిపక్షుల కెవ్వడాహారమిచ్చెను?
మృగజాతి కెవ్వడు మేత బెట్టె?
వనచరాదులకు భోజనమెవ్వడిప్పించె?
చెట్లకెవ్వడు నీళ్ళు చేది పోసె?
స్త్రీల గర్భంబున శిశువు నెవ్వడు పెంచె?
ఫణులకెవ్వడు పోసె బరగ పాలు?
మధుపాళికెవ్వడు మకరంద మొనరించె?
బసుల కెవ్వడొసంగె బచ్చి పూరి?
తే. జీవకోట్లను బోషింప నీవెగాని,
వేఱెయొక దాత లేదయ్య వెదకి చూడ!
భూషణ వికాస! శ్రీధర్మపురనివాస!
దుష్ట సంహార! నరసింహా! దురితదూర! (నృసింహ శతకము)

అడవిలో పక్షులకు, మృగజాతికి, వనచరాలకు, చెట్లకు, శిశువుకు, పాములకు, తుమ్మెదలకు, పశువులకు, సమస్తప్రాణులకు భగవంతుడే మూలాధారము. ఈ విషయాన్ని చిన్నతనంలో చక్కగా వివరిస్తే తరువాత కాలంలో పాపం చేయడానికి భయపడతారు. చిన్నతనంలో నాటిన నీతి మొక్కలే పెద్దాయ్యాక దయావృక్షాలై అనాథలకు, అభాగ్యులకు నీడనిస్తాయి.

## కౌమారం :-

జీవితంలో ముఖ్యమైన దశ కౌమారం. ఈ దశలో తీసుకునే నిర్ణయాలు యావత్ జీవితంపైన ప్రభావం చూపుతాయి. ఆ కౌమారంలో ఎలా ఉండాలో కొన్ని పద్యాలు చూద్దాం...

ఆచార్యున కెదిరింపకు
బ్రోచిన దొర నిందసేయ బోకుము కార్యా
లోచనము లొంటి జేయకు
మాచారము విడువ బోకుమయ్య కుమారా! (కుమారశతకము)

గురువులను గౌరవించాలి, వారికి ఎదురు తిరగకూడదు. కాపాడినవారిని తిట్టకూడదు. ఏ పనినైనా చేయాలనుకుంటే ఒంటరిగా చేయకూడదు. మంచి నడవడికను వదలి పెట్టకూడదు. ఈ కాలంలో ముఖ్యంగా యువత ఆలోచనారాహిత్యమైన నిర్ణయాలు తీసుకుని కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు. ఆ తొందరపాటు వలన జీవితానికి మరియు భవిష్యత్తుకు ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. సముద్రంలో అలలు పైకి లేచి క్రిందపడినట్లు కష్టసుఖాలు సహజమని భావించి ముందుకు దూసుకెళ్ళాలని ఈ పద్యం...

కొన్నాళ్ళకు సుఖము కష్టము
కొన్నాళ్ళు భుజింపకున్న, గొరగాదు సుమీ
పున్నమ దినముల వెన్నెల
యెన్నగ నమాసలందు, నరులు కుమారీ! (కుమారీ శతకము)

కొన్నాళ్ళు వెన్నెల మరియు చీకటి సహజం. అలాగే కష్టసుఖాలు కొన్నాళ్ళే. కొన్నాళ్ళు భోజనము చేయకపోయినా ఫర్వాలేదు. అన్నింటికి మించి డబ్బు ఉన్నా లేకపోయినా ఒకవిధంగానే ఉండాలి. ఇలా ఉండటమే చాలా కష్టం. ఉండగలిగితే జన్మే సఫలం. ఈ దశలో ముఖ్యంగా మంచి స్నేహం అవసరం. చేయవలసిన స్నేహం గురించి ఈ పద్యం....

సత్యసూక్తి ఘటించు ధీ జడిమమాన్చు
గౌరవమొసంగి జనులకు గలుషమడచు
గీర్తి బ్రకటించు చిత్త విస్ఫూర్తి జేయు
సాధు సంగంబు సకలార్థ సాధనంబు. (భర్తృహరి శతకము)

మంచివారి స్నేహంతో బుద్ధిమాంద్యము తొలగును. సత్యమునే మాట్లాడే అలవాటు వచ్చును. పాపములు పోయి, మనసు శుభ్రపడి, గౌరవము పెరిగి, సమాజంలో కీర్తివచ్చును. కాబట్టే మంచి స్నేహితుడిని ఎంచుకోవాలి.

**యవ్వనం :-**

జీవతంలో మొత్తంలో మనిషిగా ఎదిగి, సుఖాలు అనుభవించేది యవ్వనములోనే. అలాగే మానవజన్మ సార్థకత ఈ ధశలో చేసే పనుల మీద ఆధారపడి ఉంటుంది. అందువలన బ్రతుకూ బ్రతికించు అనే నినాదం ముఖ్యం. దానికోసం ఈ పద్యం....

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

వినదగు నెవ్వరు సెప్పిన
విని నంతనె వేగపడక వివరింపదగున్
గని కల్ల నిజము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ! (సుమతీ శతకము)

ఎవరి చెప్పినా వినాలి, వినగానే తొందరపడక నిదానంగా ఆలోచించాలి. అలా ఆలోచించి సత్యమేదో అసత్యమేదో తెలుసుకున్న వారే నీతిమంతులు. ఈ దశలో ఇటువంటి విచక్షణ చాలా అవసరం. ఇంకా ఈ పద్యం ...

క్షమను కడక నెవరు గాపాడుకొందుఱో
క్షమను చిరము వారు కావగలరు
కదలకుండ నెవరికడ క్షమయుండునో
సర్వ కార్యములకు క్షములు వారు. (సభారంజన శతకము)

ఎవరు ఎల్లప్పుడు ఓర్పుతో ఉంటారో, వారు భూమిని కాపాడతారు. ఎవరిలో క్షమ నిశ్చలముగా ఉంటుందో వారు అన్ని పనులలోనూ సమర్థులై ఉంటారు. కాబట్టి క్షమ అనేది మనిషికి ఆభరణము వంటిది. ఈ దశలో ఈ ఆభరణముతో సాధించలేనిది ఏమియునూ లేదు. ఇంకా ఎపుడెపుడు ఎవరి మనసు ఎలా మారునో తెలుసుకోవడం ఈ దశలో పరీక్షను ఎదుర్కోవటమే! దానికోసం ఈ పద్యం...

మిత్రుని విపత్తునందు, గ
ళత్రమును దరిద్రదశను, భ్రాతలగుణమున్
బాత్రాది విభక్తంబున
గోత్రను గనుగొనవలయు గువ్వల చెన్నా! (గువ్వలచెన్నా శతకము)

కష్టాల్లో ఉన్నప్పుడు నిజమైన మిత్రుడెవడో తెలుస్తుంది. ధనహీనులయినపుడు భార్య గుణం తెలుస్తుంది. ఆస్తి పంపకాలపుడు అన్నదమ్ముల స్వభావం చూడాలి. ఇటువంటి ఆణిముత్యాలవంటి విషయాలు యవ్వనంలో చేదోడు వాదోడుగా ఉంటాయి.

## వృద్ధాప్యం :-

ఈ వయసులో అనుభవాన్ని రంగరించి వారసులకు నుదుట గంధంగా దిద్దవలసిన తరుణం. కానీ కొందరు పదవీ వ్యామోహంతో చనిపోయేవరకు కూడా కుర్చీలు వదలటం లేదు.

దీనివలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. పుత్రప్రేమలతో రాజ్యాలకు రాజ్యాలు దోచి పెడుతున్నారు. ఈ వయసులో ఉండవలసిన తీరు గురించి ఈ పద్యం...

శ్రీమన్నామ పయోద
శ్యామ ధరాభృల్లల్లామ జగదభిరామ
రామా జనకామ మహో
ద్ధామ! గుణస్తోమధామ, దశరథరామా! (గజేంద్రమోక్షము)

శ్రీరాముని తలచుకుంటూ ఎటువంటి ఆందోళన చెందక, గడపవలసిన దశలో తరతరాలకు సంపాదించాలనే దృక్పథం సమాజంలో పేద ఉన్నత తరగతులు మధ్య సాంగత్యం సాన్నిధ్యాన్ని దూరం చేస్తుంది. కాబట్టి ముసలితనంలో సలహాలిస్తూ, ధ్యానం చేస్తూ రోగాలబారినపడకుండా హాయిగా తియ్య తియ్యని వారసుల మాటలు వింటూ, వారసత్వానికి విందైన పసైందైన ఉపాయాలను అందించాలి. వారిలో మనోధైర్యాన్ని పెంపొందించాలి.

శతకసాహిత్యం మానవులు పుట్టిన దగ్గరనుండి మరణించే వరకు ఎలా బ్రతకాలో, ఏమి చేయాలో, ఏమి తినాలో నిర్దేశించాయి. శతకకర్తలు అనుభవసారాన్ని పూలబాటగా ముందుతరాలకు పంచారు. ఆ బాటలో నడిస్తే ఆనందం, సంపదలు, మనశ్శాంతి కలుగుతాయి. మానవీయ మూల్యాలు మూలాలనుండి మొదలైతే మానవజీవితం ఋషి జీవితం అవుతుంది. యువత కత్తులు పట్టకుండా, కలం పట్టి గళం విప్పే పరిస్థితి వస్తుంది. సమాజంలో పేరుకు పోయిన సాంఘిక దురాచారాలైన వరకట్నం, పరస్త్రీ వ్యామోహం, దేశంపై అగౌరవం, గురువులను దూషించుట మొదలగువాటిపైన అవగాహన ఏర్పడుతుంది.

----

# మనుచరిత్ర - సాంఘికవిలువలు

డా. (శ్రీమతి)ఎం.ప్రఫుల్ల
అసోసియేట్ ప్రొఫెసర్
విద్యుల్లేఖ: *praphull1963@gmail.com*

సాధారణంగా పాఠకుల దృష్టిలో మనుచరిత్ర ఒక శృంగార ప్రబంధము. రసానందంతో పాటు ఉపదేశాన్ని జోడించడం మహాకవులకు మాత్రమే సాధ్యం. అలాంటి కవి అల్లసాని పెద్దన. కృష్ణదేవరాయల కాలంలో ధనధాన్యసంపత్సమృద్ధి వల్ల ప్రజలు భోగభాగ్యాలతో తులతూగినారన్న విషయం చారిత్రకసత్యం. విషయలోలురు పారమార్థికజీవితానికి దూరమనుతారన్నది ముప్పాతిక శాతం సత్యం. “సమకాలము నాటి సమస్య భోగవైరాగ్యములకు కలిగిన ఘర్షణయే పెద్దన మనుచరిత్ర కావ్యరచనకుద్బోధము కలిగించియుండును”1 అంటారు డా. ముదిగంటి సుజాతారెడ్డి గారు. “తెలుగులో మనుచరిత్ర శృంగారరస ప్రధానమైన శిరీష కుసుమ పేశల సుధా మధుర కావ్యం. అందులో చక్కెర పూసిన మందు గుళికల మాదిరి హితమైన మానవానుష్ఠేయ మార్గములు బోధింపబడినాయి.”2

పెద్దన ప్రవరుని అతిశయమైన సౌందర్యాన్ని వర్ణించే సమయంలో “వాని చక్కదనము వైరాగ్యమున జేసి కాంక్ష సేయు జార కామినులకు భోగ బాహ్యమయ్యె”3 అంటూ భోగ వైరాగ్యాలను ప్రస్తావించాడు. అంటే ఆనాటి సమాజంలో భోగులు ఉన్నారు, విరాగులు ఉన్నారు. ప్రవరుని వామనస్తుతిపరత్వము, అఘమర్షణ స్నానాచరణము, సంధ్యావందనము, గాయత్రీజపము మొదలయిన నిత్య కృత్యములు అతని ఆధ్యాత్మికసాధనలో భాగాలు. అతని తీర్థక్షేత్ర దర్శనాభిలాష కూడ ఇందులో భాగమే. నియమ బద్ధమైన జీవనవిధానం, సహజీవనం సంఘ జీవితానికి ప్రధాన విషయాలు. మానవుడు సంఘజీవి కాబట్టి కేవలం చిన్ని నా పొట్టకు శ్రీరామ రక్ష అనే తీరు పనికిరాదు. మనిషికి వ్యష్టి ధర్మం, సమిష్టి ధర్మం రెండూ ప్రధానమే. మనుచరిత్ర కాలం నాటి సమాజం వేరు, నేటి సమాజం వేరు కావచ్చు. కాని మౌలికాంశాల్లో మార్పు ఉండదు కదా! మనుచరిత్రలోని మౌలికమైన సార్వకాలీనాలయిన సాంఘిక విలువలను వెలికితీయడమే ఈ వ్యాసం ప్రధానోద్దేశం.

**నియమబద్ధమైన జీవనవిధానం :**

ఇది మనకు ప్రవరునిలో స్పష్టంగా కనిపిస్తుంది. క్రమశిక్షణ వల్ల సోమరితనం దూరమవడమే కాక ఇంద్రియాలమీద, మనసుమీద పట్టు కలుగుతుంది. దానివల్ల ధార్మికాధ్యాత్మికజీవితం సుగమమవుతుంది.

వరణాతరంగిణీదరవికస్వరనూత్న
కమలకషాయగంధము వహించి
ప్రత్యూష పవనాంకురములు పైకొనువేళ
వామనస్తుతిపరత్వమున లేచి
సచ్ఛాత్రుడగుచు నిచ్చలు నేగి యయ్యేట
నఘమర్షణ స్నానమాచరించి
సాంధ్యకృత్యము దీర్చి సావిత్రి జపియించి
సైకతస్థలి గర్మసాక్షి కెగి
ఫలసమిత్కుశకుసుమాది బహు పదార్థ
తతియు నుదికిన మడుగు ధోవతులు గొంచు
బ్రహ్మచారులు వెంట రా బ్రాహ్మణుండు
వచ్చునింటికి బ్రజ తన్ను మెచ్చి చూడ. 1 - 54

ఇది క్రమశిక్షణతో కూడిన ప్రవరుని దినచర్య. సూర్యోదయానికి ముందు నిద్రలేవడం, దైవధ్యానం, స్నానం, నిత్యానుష్ఠానం క్రమం తప్పకుండా పాటించేవాడు ప్రవరుడు. చల్లని పరిమళ భరితమైన వాయువులు ప్రసరించే సమయంలో నిద్రలేవడం ఆరోగ్యకరం. విజ్ఞానశాస్త్ర దృష్ట్యా మంచి ఆక్సిజన్ దొరికే సమయమది. వామనస్తుతిపరత్వంతో నిద్రమేల్కొనేవాడు. ఉదయాన్నే రోజువారి కార్యక్రమాన్ని గురించో, జరిగిన సంఘటనల గురించో, చుట్టూ ఉన్న వ్యక్తుల గురించో కాక దైవ ధ్యానంతో నిద్ర లేస్తే మానసికారోగ్యం చేకూరుతుంది. ప్రశాంత వాతావరణంలో దైవ ధ్యానం మానసికంగా శక్తినిస్తుంది. దేవతార్చనకు కావలసిన పూలు, సమిధలు మొదలయినవి స్వయంగా తెచ్చుకోవడంలో తన పని తానే చేసుకునే వాడని తెలుస్తోంది. ఎవరో మనకు పని చేసిపెడతారనే ఆలోచన మనలో సోమరితనాన్ని కలిగిస్తుంది. అంతే కాక వాళ్ళాపని చేయకపోతే కోపం, మనస్సులో అలజడి, వీటి ఫలితం మానసిక అనారోగ్యం.

వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ దీక్షాపరత్వం, అనారతాధ్యాపన తత్పరత్వం, అభ్యాగతసేవ. ఇది ప్రవరుని ప్రవృత్తి. వైరాగ్యం, శమదమాలు ప్రవరుని గుణ శీలాలు. నిర్మలకర్మ అనడం వల్ల ధర్మబద్ధమైన కర్మాచరణమని అర్థం. ప్రవరునిలోని వైరాగ్యం పరదార ధనాదుల పట్ల వైముఖ్యాన్ని తెలియజేస్తుంది. కాని వైరాగ్యం పేరుతో గృహస్థ ధర్మాన్ని నిర్లక్ష్యం చేయలేదు. అతని ఇంట అతిథి, అభ్యాగతుల సత్కారాలకు కొదువలేదు. అతిథులేతేర నడికిరేయైన వలయు భోజ్యాలతో సత్కరిస్తాడు. హిమాలయాలకు పోయినా తలిదండ్రులు, భార్య, శిష్యులు, అతిథి సత్కారాలు, పూజాది నిత్యకృత్యాల గురించే అతని ఆలోచన.

ఇదంతా వ్యక్తినిష్ఠమైనధర్మం. ఇదే కుటుంబం పట్ల బాధ్యత. ఇలాంటి జీవనవిధానం సౌశీల్యాన్ని వృద్ధి చేస్తుంది. సంఘానికి వ్యక్తిమూలం. వ్యక్తుల నియమబద్ధమైన జీవనవిధానం కుటుంబానికి తద్వారా సంఘానికి శ్రేయో దాయకమౌతుంది. న శ్రేయో నియమం వినా అని ఆర్యోక్తి.

## సహజీవనం :

సంఘజీవి అయిన మనిషికి తోటివాళ్ళతో కలిసి బ్రదకడం తప్పనిసరి. అందుకే కొన్ని నియమాలు పాటించాలి. కొన్ని గుణాలను అలవర్చుకోవాలి. తోటివారి పట్ల స్నేహభావము, ఉపకారబుద్ధి, అవసరమైనపుడు సహాయసహకారాలు, వారి కష్టాలకు, బాధలకు స్పందించడం వంటి సద్గుణాల వల్ల జీవితం, చుట్టూ ఉన్న వాతావరణం కూడ ప్రశాంతంగా ఉంటుంది. వరూధిని ప్రవరుల సంవాదంలో వరూధిని ఒకమాట అంటుంది. కావ్యంలోని సందర్భమేదైనా కావచ్చు కాని అది సార్వకాలికసత్యం.

చేసితి జన్నముల్ తపము చేసితినంటి దయావిహీనతన్
చేసిన పుణ్యముల్ ఫలము సెందునె పుణ్యములెన్ని యేనియున్
చేసినవాని సద్గతియె చేకూరు భూతదయార్ద్రబుద్ధి కో
భూసురవర్య! యింత దలపోయవు నీ చదువేల చెప్పుమా! 2-72

దయారహితబుద్ధితో ఎన్ని యజ్ఞాలు చేసినా, ఎంత తపస్సు చేసినా, ఎన్ని పుణ్యాలు చేసినా అంతా వ్యర్థమే. దయారాహిత్యం వల్ల చేసిన పనులకు ఫలితముండదు. శ్రీకృష్ణుడు దైవీగుణాలను తెలుపుతూ దయాభూతేషు అన్న గుణాన్ని చెప్పాడు. నిజానికి సద్గుణాలన్నీ దయా మూలకాలే. నీ చదువేల చెప్పుమా అన్నమాట కొంచెం ఘాటుగా ఉన్నా చదువు సంస్కారాన్నిస్తుందన్న

సత్యం ధ్వనిస్తోంది. సంస్కారం లేని చదువు నిరర్థకం. ఈ నాటి చదువుల్లో ఇదే మృగ్యమయిందనడం అతిశయోక్తి కాదు. వరూధినిలోని ఈ దయాగుణమే స్వరోచికి సంక్రమించింది. వేటాడుతున్న సమయంలో అతనికి మనోరమ ఆర్తనాదం వినిపించింది.

ఆ మొర వేమరు చెవినిడి
భూమండలభర్త కరుణ పొడమగ నయ్యో
ఏ మానినికెవ్వనిచే
నేమాయెనొ యనుచు నచటు వీక్షించు తరిన్. (4-67)

స్వరోచిలోని ఈ కారుణ్యభావమే, తలపున నింపిన యనుకంపయే మనోరమను ఆపదనుండి గట్టెక్కేలా చేసింది. తన వృత్తాంతాన్ని స్వరోచికి చెప్తూ మనోరమ 'ఏ యెడ ననదల మొర వాలాయము వినవలె' అన్న మాటలు మానవీయ మూల్యాన్ని గుర్తు చేస్తోంది. సంఘనియమాలను రక్షించి, శాంతియుత వాతావరణాన్ని కల్పించడం పాలకుని బాధ్యత. 'ధరణీనాయకులకు నార్త రక్షణంబులె క్రతువుల్' అని రాజధర్మాన్ని గుర్తు చేసింది. యుగాలతో సంబంధం లేక ఏనాడయినా సంఘశ్రేయస్సు బాధ్యత పాలకపాలితులిద్దరిదీ.

కావ్యాంతంలో స్వరోచి వేటాడు సమయంలో సూకరమొక దానిపై బాణం ప్రయోగించబోయినాడు. అప్పుడొక ఆడలేడి నృప ఈ క్రోడము నీకే యపకారము సేసె అని ప్రశ్నించింది. ఏ అపకారము చెయ్యని జంతువును హింసించుట పాపము. దయాహీనులే అట్టి క్రూరమైన పనపలప చేస్తారు. "స్వరోచిలోని దయా ప్రవృత్తి మానవులనుంచి జంతుజాలం మీదికి, వృక్షాదుల మీదికీ విస్తృతమైన ఆత్మవత్సర్వభూతాని ......"4 అన్న స్థితిని పొందింది. దయాళుడైన స్వరోచి కుమారుడు స్వారోచిషుడు శాంతి దాంతి దయా సత్య శౌచనిరతుడైనాడు.

ఇంకో సందరరేలో మనోరమ సఖులు శాపనిమిత్తమే తపంబు అంటారు. మనకున్న సంపదను అది తపస్సు, ధనధాన్యాలు, చదువు సంధ్యలు, అధికారాలు, బుద్ధిబలం, భుజబలం ఏదయినా కావచ్చు అది తోటి వారికి ఉపయోగపడాలి. లేదా కనీసం కీడు చేయకుంటే అదే గొప్ప సహాయం. స్వారోచిషుడు ఒక మన్వంతరానికి ప్రవర్తకుడు. ప్రజలకు ఆదర్శంగా ఉండవలసినవాడు. . అతనిలోని సద్గుణాలన్నీ జన్యుసాంక్రామికాలని చక్కగా నిరూపించాడు కవి. ప్రవరునిలోని ధార్మికత, వరూధినిలోని సౌహార్ద్రత స్వరోచికి, స్వరోచి గుణాలు అతని కుమారుడు స్వారోచికి సంక్రమించాయి.

మనుచరిత్రలో ప్రధానంగా రెండే విషయాలను చెప్పినాడు కవి. ఒకటి ధర్మబద్ధము, నియమబద్ధము అయిన జీవనవిధానము. రెండవది దయ. సత్యం, ధర్మం, ప్రేమ, అహింస అనే మానవీయ మూల్యాలన్నీ దయామూలకాలే. మొదటిది వ్యక్తి సంబంధి కాగా, రెండవది సమాజసంబంధి. వ్యక్తి – కుటుంబం – సమాజం ఒకదాని ఆధారంగా మరొకటి ఉంటుంది. ఈ విధంగా వ్యవస్థ సజావుగా సాగడానికి అత్యంత ప్రధానమయిన విలువలు మనుచరిత్రలో కనిపిస్తాయి.

**పాదసూచికలు**

1. డా. సుజాతారెడ్డి ముదిగంటి – మనువసుచరిత్రల తులనాత్మక పరిశీలన పుట 447
2. శేషశర్మ కుంటిమద్ది – సారస్వతస్రవంతి – పుట 20
3. అల్లసాని పెద్దన – మనుచరిత్ర – 1– 52
4. సుదర్శనం ఆర్. ఎస్. – సాహిత్యంలో దృక్పథాలు – పుట 32

# సామాజిక చైతన్యం

డా.నారాయణం సురేశ్ బాబు,
చరవాణి: 9866282107
విద్యుల్లేఖ: *lochansuresh2005@gmail.com*

**ముఖ్యపదాలు: -**
తెలుగుసాహిత్యం-సమాజం, సంఘం-సామాజిక స్పృహ, చైతన్యం- భాష, సమాజం-కవికి ఉండే సామాజిక బాధ్యత-సమకాలీన పరిస్థితులు, సాహిత్యం- సాహిత్యప్రక్రియలు, సమాజం-శతకప్రక్రియ, ఆధునికతెలుగు సాహిత్యం-ఆధునికత, సమాజం.

## 1. ఉపోద్ఘాతం :-

"హితేన సహితం సాహిత్యం' అంటే సాహిత్యం అనేది మానవునికి మంచిని ప్రబోధించేది అని అర్థం. అందువల్లనే ఆదికవి నన్నయ ఆంధ్రమహాభారతం అవతారికలో "సారమతిన్ కవీంద్రులు.....' అనే పద్యంలో "జగద్ధితంబుగన్' అని తన కావ్యరచనా పరమార్థాన్ని సుస్పష్టం చేశాడు. ఆనాటి సమాజంలో బౌద్ధ, జైన మతాల ప్రభావంవల్ల స్త్రీ,పురుష సంబంధాలకు భంగం వాటిల్లింది. ఆ పరిస్థితి నుండీ సమాజాన్ని కాపాడాలనే ధ్యేయంతో ఆంధ్రమహాభారతరచన చేసినట్లు "శ్రీవాణీ గిరిజాశ్చిరాయ......' అనే శ్లోకంలో పేర్కొన్నాడు నన్నయ. కాబట్టి సాహిత్యం అనేది సమాజాన్ని ఉన్నతపథంలో నడిపించేందుకు ఉపకరించాలి. అంతేకాని సమాజానికి హానికరం కాకూడదు. ఎందుకంటే ఒకసమాజం ప్రభావం సాహిత్యంపై ఎలా ఉంటుందో అదేవిధంగా సాహిత్యప్రభావం సమాజంపై అలానే ఉంటుంది. "సహితస్య భావః సాహిత్యం' అని, "శబ్దార్థౌ సహితౌ కావ్యం', "వాక్యం రసాత్మకం కావ్యం' మొదలైన సాహిత్య, కావ్యనిర్వచనాలు ఎంతమంది, ఎన్ని రకాలుగా చెప్పినా అంతిమంగా సాహిత్య పరమార్థం కేవలం జనరంజకమే కాకుండా ప్రజోపయోగంగా ఉండాలి. అప్పుడే ఆ సాహిత్యం ప్రజాదరణ పొంది, ప్రజల నాల్కలపై నాట్యం చేస్తుంది.

"ఆంధ్రదేశమునందు సారస్వతజీవనము దురారాధ్యముగనున్నది. సరస్వతీ ప్రసన్నులకు లక్ష్మీప్రసన్న మపురూపముగ నున్నది. సరస్వతీదేవినుపాసించుటకు గంకణమును గట్టు కొనిన

వారలకు లక్ష్మీకటాక్షము దుర్లభముగ నున్నది. శ్రీమంతులను, రాజులను, మహారాజులను నాశ్రయింపక సరస్వతీదేవినుపాసించుట కవకాశములు లేవు. పూర్వయుగములందట్టి సేవకవకాశములు లేవు. పూర్వ యుగములందట్టి సేవకవకాశములుండినను భౌతికాడంబరమయమైన కలియుగము నందు బొత్తిగా నవకాశములు లేవు. ఈకారణము వలననే సుబ్బారావు గారి వంటి భాషాసేవకులకు సారస్వతజీవనము దుర్లభమై అకాలమృత్యువు సంప్రాప్తమైనది. సుబ్బారావుగారు పిఠాపురమునందును జెన్నపురియందును జీవయాత్రను గడుపు చున్నపుడు వారికి గలిగిన యసంతృప్తి వారి యకాల మరణమునకు మూలము. పిఠాపురమునందు బ్రతిభావంతులైన శ్రీయుత పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారికి బ్రియశిష్యులై రచనాకౌశలమును బడసిరి. శ్రీయుత చెలికాని లచ్చారావుగారి యాదరణ పోషణముల క్రింద నాంధ్ర పరిశోధన మహామండలిని స్థాపించి దాని నిర్వహణము నందపారమైనశక్తిని గనుపరచిరి. ఆంధ్రపరిశోధక మండలి యందు లభించిన యనుభవము వేమన, యాంధ్రవాఙ్మయ చరిత్రము, శతక కవుల చరిత్రము మొదలగు రచనలకు దోడ్పడినది." (దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు-శతక కవుల చరిత్రము-పీఠిక- పుట-2)

లోకంలో రెండు పదాలను సర్వసాధారణంగా సమానార్థకాలుగా ప్రయోగిస్తుంటాం. అవి ఒకటి సమాజం, రెండు సంఘం. సాధారణ పరిభాషలో ఈ రెండింటి మధ్య భేదం లేకుండా వాడుతుంటాం. కాని విస్తృతార్థంలో సమాజం వేరు, సంఘం వేరు. ఆధునిక జీవనవ్యవస్థలో నివసిస్తున్న మనం ఈ రెండింటి అర్థం తెలుసుకోవడం అత్యంతావశ్యకం.

సమాజం అంటే ప్రజలందరినీ ఒకటిగా పరిగణిస్తూ, ప్రజలను ఎటువంటి తరతమ భేదాలతో పరిశీలించని వ్యవస్థ. ఈవ్యవస్థలో మరే యితర ప్రాతిపదికలపై ప్రజలు వివిధ వర్గాలుగా విభజింపబడరు. అనగా వర్గవిభజనలేని వ్యవస్థను సమాజంగా పేర్కొనవచ్చు. కాని సంఘం అంటే ప్రజలంతా కుల, మత, ప్రాంత, భాష మొదలైన ప్రాతిపదికలపై గుర్తింపబడిన వ్యవస్థ. ఒక విధంగా చెప్పాలంటే సమాజంలో ప్రజలను వర్గాలుగా విభజించేదే సంఘం. అందువల్ల నేటికాలంలో మానవులు స్త్రీ,పురుషులు అనే రెండు విరుద్ధమైన లింగవ్యవస్థతో కూడిన దృక్కోణంలో చూడబడుతున్నారు. ఈవిధమైన అంతరాన్ని తగ్గించడానికి సాహిత్యకారులు స్త్రీ,పురుష సంబంధాలను పెంపొందించే తాత్త్విక దృష్టితో నైతిక బాధ్యత వహిస్తూ రచనలు చేస్తున్నారు. ఈ విధమైన రచనలు నిస్పృహ, నైరాశ్యంతో కూడిన సంఘంలో మానవతావిలువలు పరిమళింపచేసి, ప్రజలలో సామాజికస్పృహను పెంపొందించడంలో ప్రధాన పాత్రను పోషిస్తాయనడంలో సందేహం లేదు.

## 2. సాహిత్యప్రక్రియలు-సామాజికచైతన్యం :-

సమాజానికి, సాహిత్యానికి ఒక విడదీయరాని పరస్పర సంబంధం ఉంది. సమాజంలో ఉన్నవాళ్ళ అలవాట్లు, ఆచారాలు, జీవనవిధానం, ఆలోచనాధోరణులు మొదలైన అంశాల ద్వారా మానవుల మధ్య సమష్టి సంబంధాలు పెంపొందించ వచ్చు. ఒక సమాజంలో ఒక జీవన విధానంలో జీవిస్తున్న రచయిత తాను రచించబోయే కావ్యాల్లో తను పెరిగిన సమాజస్థితిని తప్పనిసరిగా ప్రతిబింబిప చేస్తాడు.అదే సమర్థుడైన రచయిత అయితే తన రచనల ద్వారా వ్యవస్థలో, ప్రజల ఆలోచనా ధోరణులలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి, ఆ సమాజాన్నే మార్చివేస్తాడు. ఇటువంటి రచనలకు ఆధునికతెలుగు సాహిత్యంలో ఒక గురజాడ, ఒక కందుకూరి మొదలైన వాళ్ళే ప్రబల సాక్ష్యాలు. ప్రభుత్వాలు శాసనాల ద్వారా చేయలేనిది కవి తన కలంతో ప్రజలలో, వారి ఆలోచనా విధానాల్లో, జీవన సరళిలో సమూలమైన మార్పులు తీసుకురాగలడు. "అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః' అన్న మాటలు అక్షరసత్యాలు. అందువల్ల సమాజంలో ఉన్న అంశాలు సాహిత్యంలో ప్రతిబింబించినట్లే, సాహిత్యప్రభావం సమాజంలో తప్పనిసరిగా ఉంటుందని చెప్పక తప్పదు. దీనికి కారణం సాహిత్యం సమాజనిష్ఠం.

"సామాజిక స్పృహ, సామాజికచైతన్యం అనే మాటలు సమకాలీన సాహిత్యంలో బహుళ ప్రచారం పొందిన మాటలు. అయితే సరిగ్గా ఈ భావాన్ని ఏ నేపథ్యంలో అర్థం చేసుకోవాలో మొదటిసారిగా శాస్త్రీయంగా వివరించినన మేధావి మార్క్స్ మాత్రమే. సమాజంలోని మార్పుకి దోహదం చేసే సాహిత్యంలో సామాజిక చైతన్యం ఉండాలి అని భావించినప్పుడు ఆ చైతన్యానికి సరైన నిర్వచనాన్ని కూడా అవగాహన చేసుకోవలసి ఉంది.

సాధారణంగా మానవుడి చైతన్యం తన సామాజిక అస్థిత్వాన్ని నిర్ణయిస్తుందన్నది బహుళ ప్రచారం పొందిన సిద్ధాంతం. అందువల్లనే ఒక్క మహానుభావుడు సమాజమంతటినీ మార్చగలడనీ, లేదా మానవుడి మంచి చెడులకు అతడే కారణమనీ చాలామంది భావిస్తారు. ఈ భావనని మొదటిసారిగా తప్పని రుజువు చేసి ఒక కొత్త తాత్త్వికభావనకి తెరతీశాడు. అతని మాటలివి - It is not the consciousness of man that determines their being but on the contrary their social being the determines their conscious ness. (మానవుల చైతన్యం వారి సామాజిక అస్తిత్వాన్ని నిర్ణయించదు. అందుకు విరుద్ధంగా సామాజిక అస్తిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది)"(1)

సమాజానికి, సాహిత్యానికి ఎటువంటి సంబంధం ఉందో సమాజానికి, భాషకు అటువంటి సంబంధం ఉంది. భాషాసాహిత్యాల్లో సాహిత్యమంతా నశించి పోయినప్పటికీ భాష మాత్రం జీవించి ఉంటుంది. అయితే దీనికి కారణం సమాజం. సమాజం అంటే వ్యక్తుల సమూహం. ఆ వ్యక్తుల సమూహం లేనిదే భాషాప్రయోగం లేదు. "ప్రయోగశరణం వ్యాకరణం' అని ఏ విధంగా అంటారో ఆదేవిధంగా భాష కూడా సమాజంలోని వ్యవహర్తలపై ఆధారపడి ఉంటుంది. అలాంటప్పుడే భాషగాని, సాహిత్యంగాని కలకాలం సమాజంలో అస్థిత్వాన్ని కలిగి ఉంటాయి. కాని భాష నశించినా సాహిత్యం జీవించి ఉంటుందనడానికి సంస్కృతం, లాటిన్ వంటి భాషలు, మరియు మాండలిక భాషలే చక్కని ఉదాహరణలు.

## 3. శతకప్రక్రియ-సామాజిక చైతన్యం :

శతకప్రక్రియ ఎంత ప్రాచీనమైందో అంత ఆధునికమైంది కూడా. దీనికి కారణం మార్గ, దేశి ప్రవ ృత్తులు రెండూ శతక ప్రక్రియలో ఇమిడి ఉండటమే. భక్తితత్త్వంతో ప్రారంభమైన శతకప్రక్రియ తెలుగుసాహిత్యంలో శాఖోపశాఖలుగా ప్రయోగవైవిధ్యంతో విస్తరించింది. లౌకిక సంబంధమైన జీవితాన్ని సమకాలీన భావాలతో మేళవించి, భావితరాలకు అందించ గలగడం చేత సమాజంలో విస్తృతంగా వ్యాపించగలిగింది. తెలుగుసాహిత్య చరిత్రలో శతకప్రక్రియ ఒక్కో యుగంలో ఒక్కోవిధంగా విరాజిల్లింది.

"1. శివకవియుగంలో స్తుతిరూప భక్తి శతకాలు ఎక్కువగావచ్చాయి.
2. తిక్కనయుగంలో నీతి శతకాలకు ప్రాచుర్యం హెచ్చింది.
3. శ్రీనాథయుగంలో మధురభక్తి శతకాల ప్రాముఖ్యం గోచరిస్తుంది.
4. ప్రబంధయుగంలో తాత్త్వికభక్తి శతకాలకు గౌరవం ఏర్పడింది.
5. దక్షిణాంధ్రయుగంలో నీతి, అధిక్షేప, శృంగార, భాషా, వ్యాకరణ, నిఘంటు, ప్రహేళికా శతకాలు, అనువాద శతకాలు అధికమయ్యాయి.
6. ఆధునిక యుగంలో భక్తి, నీతి, చారిత్రక, అధిక్షేప, వ్యాజనింద, హాస్య,కథాత్మక, సమస్యాపూరణాత్మక, రాజప్రశంస, మిత్రప్రశంస, ఉద్యమాత్మక, జీవితకథాత్మక, ఆత్మకథారూపక శతకాలు, బూతుశతకాలు, తిట్టుశతకాలు, అధివాస్తవికత శతకాలు, అనువాదశతకాలు, సామాజిక స్పృహగల శతకాలు ఎన్నోరకాలు వచ్చాయి".

(డా. అద్దేపల్లి రామమోహనరావు-ఆధునికకవిత్వంలో సామాజిక-పుట48)

ఈ విధంగా సమకాలీన భావ పరంపరలతో దశదిశలా వ్యాపించింది శతక ప్రక్రియ. ఏ సాహిత్యప్రక్రియ అయినా సమాజ స్థితిగతులను అద్దంపడితే ఆ సాహిత్య ప్రక్రియ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తుంది. వేమనపద్యం రాని సాహిత్య ప్రియుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. ఎందువల్లనంటే సమాజంలోని జీవన విధానాన్ని ప్రజలకు అత్యంత దగ్గరగా చూపించాడు వేమనయోగి. వాస్తవికతను వ్యంగ్యాభివ్యక్తితో, దృష్టాంతాలతో, ఉపమానాలతో చెప్పి, శతక ప్రక్రియ ద్వారా సమాజానికి మేలు చేయడానికి ప్రయత్నించాడు వేమన. శతక ప్రక్రియలోని సామాజిక స్పృహవల్లనే ఈ ప్రక్రియ ఎప్పటికీ నిత్యనూతనంగా భాసిల్లడానికి కారణమైంది. శతకప్రక్రియలో సామాజికస్పృహ ఉందనడానికి గుమ్మావారి శతకాలే ఒక చక్కని ఉదాహరణలు.

ఈ విధంగా దేశకాల పరిస్థితులను ప్రతిబింబింప చేస్తూ, భక్తి,శృంగార భావాలే కాకుండా, లౌకిక సమాజ చిత్రణను కూడా చేసి, నిత్యనూతనంగా విరాజిల్లుతున్న సాహిత్య ప్రక్రియ శతకం. సామాజికస్పృహతో ప్రజలలో సామాజిక చైతన్యం కలిగించిన శతక ప్రక్రియ ప్రజలకు మరింత చేరువైంది. రాజాస్థానాలకే పరిమితమైన సాహిత్యాన్ని ప్రజల దగ్గరకు చేర్చింది శతకం అనడం సత్యదూరం కాదు.

## 4. ఆధునిక తెలుగుసాహిత్యం-సామాజికచైతన్యం :

తెలుగు సాహిత్యంలో సమాజానికి, వాస్తవికతకు దగ్గరగా ఉండేది ఆధునిక తెలుగుకవిత్వం. ఈ వాస్తవికతను సమాజం నుండి ఆకళింపుచేసుకొని, సాహిత్యంలో నిక్షిప్తంచేసే పరంపరలో కాల్పనికవాదం, వాస్తవికవాదం, అభ్యుదయవాదం, హేతువాదం, అధివాస్తవికవాదం, అస్థిత్వవాదం, అనుభూతివాదం, విప్లవవాదం, సంప్రదాయవాదం, రూపవాదం, దళితవాదం, స్త్రీవాదం మొదలైన భిన్నధోరణులు సామాజికస్పృహతో కూడిన సాహిత్య చైతన్యాన్ని మేళవించుకొని ఆధునిక తెలుగు సాహిత్యంలో ఉద్భవించాయి. తనచుట్టూ ఉన్న సమాజాన్ని, అక్కడ ఉన్న సామాజిక పరిస్థితులను ఏ రచయిత అయితే విస్మరిస్తాడో, ఆ రచయిత మనుగడను కోల్పోతాడు. ఏ రచయిత అయితే సమాజాన్ని సాధ్యమైనంత సహజంగా తన కవిత్వంలో ప్రయోగ, ప్రక్రియావైవిధ్యాలతో కళాత్మకంగా దిద్దితీర్చుతాడో ఆ రచయిత తన రచనలద్వారా తరువాతి తరాలవారికి ఆ సమాజస్వరూప స్వభావాలను అందించగలుగుతాడు. సాహిత్యంలో సామాజికస్పృహ అనేది ఆ సాహిత్యంలోని ఆధునికతను బట్టి ఉంటుంది. (సాహిత్యంలో చర్చనీయాంశాలు-ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం-పుట-149).

"సాహిత్యంలో ఆధునికతను రెండు విధాలుగా నిర్వచించవచ్చు. మొదటిది సమకాలీకతనే ఆధునికతగా నిర్వచించడం. ఈ దృష్టిలో సమకాలంలో వచ్చిన ఏ సాహిత్యమైనా సాంప్రదాయకంగాని, నవీనంగాని ఆధునికం అవుతుంది. రెండవది మారిన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు పునాదిగా ఏర్పడిన కొత్త దృక్పథాలు స్వరూపాన్ని సంతరించుకోవటమే ఆధునికత అని నిర్వచించటం. ఈ విధమైన సాహిత్యానికి అంతకు ముందులేని ప్రత్యేక లక్షణాలు, కొత్త విలువలు ఉంటాయి. ఇక్కడ ఆధునికత అనేది కాలాన్ని సూచించేది కాదు. అది ఒక తత్త్వం. సామాజిక ప్రయోజనం. హేతుబద్ధమైన శాస్త్రీయ దృష్టి. వాస్తవికతలపై ఆధారపడిన సాహిత్య దృక్పథాలు తాత్త్విక భూమికగా కలిగిన ఆధునికత ఒకటి. అభ్యుదయవాద, విప్లవవాద, వాస్తవికతావాదాలు కొంతవరకు హేతువాదం ఈ కోవలోకి వస్తాయి. పైన చెప్పిన విలువలు లేకుండా వ్యక్తివాద, అరాచకవాదాలు తాత్త్వికభూమికగా కనిపించే ఆధునికత రెండవది." (ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు - ఆధునికతెలుగుసాహిత్యంలో విభిన్నధోరణులు- పుట-5).

ఈఆధునికతలో ప్రక్రియా వైవిధ్యం,ప్రయోగ వైవిధ్యాలను కలిగి సామాజిక స్పృహను సాధించడం సాధ్యమౌతుంది. సామాజికస్పృహ ఉన్నప్పుడు ఆసాహిత్యంలో సామాజికచైతన్యంతో కూడిన రచనలు వెలువడతాయి. రాయప్రోలు తృణకంకణం, తిరుపతి వేంకటకవుల శ్రవణానందం, విశ్వనాథ ఆంధ్రప్రశస్తి, గుర్రంజాషువా గబ్బిలం, దువ్వూరి కృషీవలుడు, శ్రీశ్రీ మహాప్రస్థానం, తిలక్ అమృతం కురిసినరాత్రి, దాశరథి తిమిరంలోసమరం, కుందుర్తి నయాగరా, ఆరుద్ర త్వమేవాహం, సినారె నాగార్జున సాగరం, శేషేంద్రశర్మ ఆధునికమహాభారతం మొదలైన కావ్యాలు సామాజిక చైతన్యాలతో భాసిల్లుతున్నాయి.

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

# గురజాడ కవిత్వంపై ఆశుసాహిత్య ప్రభావం

డా॥ కె.వి. సత్యనారాయణ
చరవాణి :9440732210
విద్యుల్లేఖ: *drkvsatyam@gmail.com*

తెలుగు సాహిత్యం నిర్జీవమైపోయి చిత్ర, బంధ కవిత్వపు కసరత్తులతో శోషించిన సమయంలో సాహిత్యంలో మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుల్లో శ్రీ గురజాడ అప్పారావు గారు అగ్రగణ్యులు. సాహిత్యం ఏ కొందరి సొత్తో అని అనుకున్న కాలంలో అది ప్రజలసొమ్మని నినదించిన ప్రజాకవి ఆయన. కందుకూరి సాంఘిక విప్లవాన్ని, గిడుగు భాషా విప్లవాన్ని తనలో సమన్వయించుకుని, సరిక్రొత్త విప్లవాన్ని లేవనెత్తిన నవయుగ వైతాళికుడాయన.

గురజాడ ముత్యాలసరాలు, డామన్ పితియస్, కన్యక, లవణరాజుకల, పూర్ణమ్మ, దేశభక్తి, మనిషి, మిణుగురులు, పిల్లలపాటలు మొదలైనవెన్నో కవితలు వ్రాశారు. ఈ కవితలను జాగ్రత్తగా పరిశీలిస్తే గురజాడపై ఆశుసాహిత్య ప్రభావం గణనీయంగా ఉన్నట్లు తెలుస్తోంది. గురజాడ అప్పారావు ఆశుసాహిత్య ధోరణుల్ని ఎందుకు స్వీకరించారు? అనేది చాలా విలువైన ప్రశ్న. అలా స్వీకరించినందువల్లే ఆయనకు మొదట్లో రావల్సినంత గుర్తింపు రాలేదని కొందరి అభిప్రాయం. అదికూడా 1940 తర్వాతే కమ్యూనిష్టు పార్టీ ద్వారా మాత్రమే గురజాడకు గుర్తింపు వచ్చిందని మరికొందరంటారు. గురజాడ కవిత్వాన్ని సరైన రీతిలో విమర్శకులు, పండితులు, కవులు అర్థం చేసుకోకపోవడమే దీనికి కారణమని ఇంకొందరంటారు. ఈ వాదనలు ఎంతవరకు వాస్తవాలో పరిశీలిద్దాం.

## గురజాడపై విమర్శలు :

గురజాడపై వచ్చిన విమర్శలను గమనిస్తే ప్రధానంగా రెండు రకాలని చెప్పవచ్చు. కొందరు ఆయన ఉపయోగించిన ఛందస్సును విమర్శించగా, మరికొందరు ఆయన వాడిన భాషను విమర్శించారు.

గురజాడ కవిత్వాన్ని విమర్శించిన వారిలో కొందరు ఆయనను “అకవి” అన్నారు. మరికొందరు ఆయనను ‘కవి’గా పరిగణించారు. ఇంకొందరు నవ్య కవితా యుగకర్త అన్నారు. గురజాడను ‘అకవి’ అన్నవారు ప్రాచీన ఆలంకారిక మార్గాన్ని అనుసరింపగా, ‘కవి’ అన్నవారు ఆధునిక విమర్శ

రీతులను అవలంబించేవారు. "శృంగార రసస్పర్శ గల భావములు కొన్ని లవణరాజుకల యందు కలవు. రసత్వము వానికి సిద్ధింపలేదు" అని కోటగిరి విశ్వనాథరావుగారు అభిప్రాయపడగా, "ఇందులో శృంగారం అంగిరసం, అద్భుత, శాంత, కరుణ, విప్రలంభాలు అంగరసాలు. ఇందులో విభావాది పౌష్కల్యం లేకున్నా రసస్ఫూర్తికి యిబ్బంది లేదు...." అని సమర్ధన చేశారు శ్రీ కో.వా.

"కవియైన వానికి వస్తువు, ముందు భావనామయమై గాని రచనగా పరిణమించదు. అకవియైన వానిలో వస్తువు భావనాస్పర్శ లేకుండనే యున్నది యున్న పళముగా రచనయగుటకు ప్రయత్నించును. గురజాడ అప్పారావు గారి రచన ఈ శ్రేణిలోనిది" అని పోట్లపల్లి సీతారామారావు గారు విమర్శించారు.

గురజాడ రచనల్ని చక్కగా విమర్శించి, విశ్లేషించిన వారిలో శ్రీ కె.వి. రమణారెడ్డి గారు ఒకరు. ఆయన ఆధునిక కవిత్వాన్ని విమర్శించడానికి ఆధునిక మార్గాలనే ఎంచుకున్నారు. వీరు తమ "మహోదయం"లో గురజాడను, గురజాడ భావాలను చాలా చక్కగా విశ్లేషించారు. కానీ గురజాడ కవిత్వాన్ని విశ్లేషించి వివరించలేదు. అంతేకాదు గురజాడ కవిత్వాన్ని విమర్శించేందుకు అనుసరించదగిన మార్గం పట్ల ఆయనకూ ఒక స్పష్టత లేదేమోననిపిస్తుంది. అందుకే రమణారెడ్డిగారు కూడా అక్కడక్కడ తన విమర్శలో సంప్రదాయకుల మాటనే బలపరిచినట్లు కన్పిస్తుంది.

డా॥ సి.నా.రె లాంటివారు "గురజాడపై ఇరువురు మహాకవుల ప్రభావమున్నది. ఒకరు వర్డ్స్‌వర్త్, రెండవవారు రవీంద్రుడు" అని చెప్పారు.

"ఆదికాలంలో తిక్కన్న, మధ్యకాలంలో వేమన్న, ఆధునిక కాలంలో గురజాడ తెలుగులో మహాకవులని" చెప్పిన శ్రీశ్రీ గురజాడ కవిత్వంలోని ముఖ్యలక్షణాన్ని చెప్పాడు కానీ, ఆయనే మరోచోట "గురజాడ వారి ముత్యాలసరం ఛందస్సు అపరిపక్వమనీ, అది "గనిలోంచి" మొట్టమొదట తియ్యబడిన లోహం వంటిదని" అభిప్రాయపడ్డాడు. శ్రీ కె.వి. రమణారెడ్డి గారు "ఛందస్సు బాగా మెరుగెక్కి నునుపు దేరకముందే అప్పారావు దాటుకున్నాడు" అని అన్నారు. శ్రీ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ గురజాడను 'అకవి' గా అనుకోవడానికి ఆయన కవిత్వంలో అక్కడక్కడ కన్పించే పలచదనం కూడా కారణమై ఉండవచ్చన్నారు.

ఈ విమర్శలన్నిటిని గమనించినట్లైతే విమర్శకులంతా చివరికి శ్రీ.శ్రీ, కె.వి.ఆర్‌లు సైతం సాంప్రదాయకంగా చూసే దృష్టి నుండి బయటపడలేదనిపిస్తుంది. అయితే సి.నా.రె గారు తన "ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయాలు, ప్రయోగాలు" గ్రంథంలో ముత్యాలసరాల ఛందస్సును ప్రస్తావిస్తూ గురజాడ రచనల్ని అచ్చువేసిన తీరులోనే చూడ్డం సరికాదనీ ఉదాహరణ ప్రాయంగా చెప్పారు. 'కన్యక' గేయంలో-

"పసిడి కడవల పాలు పెరుగులు
పళ్ళెరమ్ముల పళ్లు పువ్వులు
మోములందున మొలక నవ్వులు
చెలగి చెలికత్తెల్....."

వెంట నడిచిరి అనే చరణంలో చెలగి చెలికత్తెల్ అని చదివిన తర్వాత "సరిగ్గా 5 మాత్రల కాలమాగి - వెంట నడిచిరి - అన్నచో లయభంగం జరుగదు" అని చెప్తూ గురజాడ రచనల్లో ఛందస్సు అక్కడక్కడ దెబ్బతిన్నదనే వారికి సమాధానమిచ్చారు. ఈ విధంగా సి.నా.రె గారు అచ్చులో ఇరుక్కుపోయిన విమర్శకుల మనస్సుల్ని పాటవైపు మళ్లించిన ఘనత ఆయనదే అయినా అంతకు మించి ముందుకు అడుగేయలేకపోయారు.

అలాగే గురజాడ ముత్యాలసరాలు మొ॥ వాటిల్లో వాడిన భాష గురించి కూడా పండిత లోకంలో చాలా చర్చే జరిగింది.

"గురజాడకు ఏ రెండు శబ్దాలు కలిపితే కవిత్వం అవుతుందో, ఏవి కలిపితే కాదో కూడా తెలియదు" అని శ్రీ పోట్లపల్లి సీతారామారావు గారు, "భాషయొక్క ఆయువుపట్లు పూర్తిగా తెలియవని" శ్రీ నూతలపాటి గంగాధరం లాంటి వారు విమర్శించారు.

"వ్యావహారిక శబ్ద ప్రయోగ దీక్షవల్లే ఆయన కవిత్వభాష ప్రౌఢతను సంతరించుకో లేకపోయింది" అని కే.వి.ఆర్ లాంటివారు అభిప్రాయపడ్డారు. ఆశుసంప్రదాయానికి చెందిన ఛందస్సు, భాషల విషయంలో పండితులు లిఖిత సాహిత్య ప్రమాణాలను వర్తింపజేయడం సరైంది కాదు. అలా చేస్తే ఆయా రచయితలను తప్పుగా అంచనా కట్టడం జరుగుతుందనే విషయం ఏ విమర్శకుడూ గుర్తించలేదు.

## ముత్యాలసరం – ఆశు సంప్రదాయం :

ముత్యాలసరాలు ఛందస్సును చేపట్టి రచించిన గేయకవిత్వం లిఖిత కవిత్వ రూపురేఖలను, స్వభావాన్ని అపూర్వంగా మార్చివేశాయి. ఆశు స్వభావంగల ఈ జానపద ఛందస్సును ఆధునిక భావాల వీచికగా చేసుకోవడం ఒక అద్భుత మేళవింపు నిచ్చింది. అలతి అలతి పదాలతో వీనులవిందైన తెలుగు నుడికారంతో లోకోత్తర భావాలను సూటిగా పలికించాడు.

ఆంధ్రపత్రికలో ఒక శతావధాని ముత్యాలసరాలను విమర్శిస్తూ వ్యాసం రాస్తే దానికి జవాబుగా గురజాడ “ముత్యాలసరాల లక్షణము” అనే వ్యాసం వ్రాశారు. అందులో ఆయన “నా నేర్పుకొలది నేనొక కొత్త తోవ తొక్కితిని” అని చెప్తూ “ఒక జాతి పార్సీ గజలు యొక్క నడక ముత్యాలసరాలలో తెచ్చుటకు నే యత్నించి యుంటిని” అని పేర్కొన్నాడు.

డా॥ సి.నా.రె గారు ‘రజజ్’ అనే జాతికి చెందిన గజల్ అని చెప్తూ, దానిలో లాగే ముత్యాలసరాల్లో కూడా 3 + 4 = 7 మాత్రా గణాలున్నాయనీ చెప్పారు.

అలాగే ముత్యాలసరాలు ప్రాచీన కవిత్వంలోని ‘వృషభగతి రగడ’కు చాలా దగ్గరి పోలికలున్నాయని విమర్శకుల అభిప్రాయం. ఈ రగడలో ఒక్కొక్క పాదంలో 28 మాత్రలుంటాయి. దీనికెటువంటి సంఖ్యానియమం లేదు. ఒక్కొక్క పాదాన్ని రెండుగా విడగొడితే పాదానికి 14 మాత్రల చొప్పున ముత్యాలసరాలకు సరిపోతుంది. ‘ఆంధ్రభారతి’ మొట్టమొదటి సంచికలోనే

“మేలుకొనుమీ భరతపుత్రుడ
మేలుకొనుమీ సుజనమిత్రుడ
మేలుకొనుమీ సచ్చరిత్రుడ
మేలుకొనవయ్యా! వత్సా! మేలుకో”

దీంట్లో “వత్సా! మేలుకో” అనే పదాన్ని తీసేస్తే ముత్యాలసరం అయిపోతుంది.

శ్రీ పాపినేని శివశంకర్ లాంటివారు ముత్యాలసరం మూలాలు వెనకటి యక్షగానాల్లోనే ఉన్నాయంటారు. ముత్యాలసరం నడక ‘త్రిశ్ర’ గతిలో సాగే ‘త్రిపుట’ నడకేనని మరికొందరభిప్రాయం.

దేశి ఛందస్సులో భాగమైన ముత్యాలసరానికి నాలుగోపాదంలో కొంచెం మార్పుచేసి లయలో వైవిధ్యం తీసుకొచ్చారని విశ్లేషకులు అంటారు.

ముత్యాలసరాల్లో గురజాడ పాటించింది దేశికవితాపద్ధతి. దాన్లో సహజత్వం, సరళత్వమే ప్రధానాంశాలు. పాండిత్య ప్రదర్శన వెతికినా కన్పించదు. ఇది ప్రధానంగా ఆశుసంప్రదాయ లక్షణం. ఆశు సాహిత్యం సహజశైలిలో నిసర్గబంధురంగా ఉంటుంది. కృత్రిమమైన వర్ణనలకు, అలంకారాలకు బానిసలైన పండితులకు గురజాడ 'అకవి'గా కన్పించాడనడంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు.

విజయనగరం వీధుల్లో ముఖ్యంగా శీతాకాలంలో తెల్లవారుఝామున పెద్ద పండుగకు ముందు

"గుమ్మడేడే గోపిదేవీ
గుమ్మడేడే ముద్దుగుమ్మ
గుమ్మడేడే కన్నతల్లీ
గుమ్మడేడమ్మ...." అనే పాట ప్రతి ఇంటా, ప్రతి వీధిలో కన్పడుతూ ఉండేది. అలాంటి జానపద బాణీలు, స్త్రీల పాటలు, సామాన్యజనాల నోళ్లలో నానిన పదాలు, వాటిపట్టు, బిగి తెల్సినవాడు గురజాడ. ఈ బాణీలోనే గురజాడ ముత్యాలసరం వ్రాసి ఉండొచ్చని పండితుల అభిప్రాయం.

**ఆశు సంప్రదాయం ప్రత్యేకత :**

నన్నయకు పూర్వం నుండీ ఉండి, నేటివరకూ అవిచ్ఛిన్నంగా ప్రజల నోళ్లలో ఉన్న సాహిత్యమే ఆశుసాహిత్యం. ఆశుసాహిత్యంలో ఆ సాహిత్యాన్ని ఎవరు నిర్మించారో తెలీదు. తరతరాలుగా ఈ సాహిత్యం ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతూ భిన్న పాఠాంతరాలుగా ఉంటుంది. భాషా వ్యవస్థలో భాగాలైన పదాంశాలూ, ఛందో వ్యవస్థలో భాగాలైన ధ్వని సంపుటులూ ఒకదానితో ఒకటి సంవదిస్తాయి. అనగా పద్య నిర్మాణవ్యవస్థా, భాషా నిర్మాణ వ్యవస్థా ఒకటౌతాయి. ఆశుకవి ఆలోచించి ధ్వని సంపుటులతో పద్యనిర్మాణం చేస్తాడు. అంతేగాక ఆశుకవి రచిస్తూ పాడతాడు, పాడుతూ రచిస్తాడు.

లిఖిత సాహిత్యంలో పద్యం ప్రయత్నసిద్ధం. కవి తాను అర్థాన్ని ముందుగా సంకల్పించుకుని తర్వాత ఛందో వ్యవస్థలో బిగించడం చేస్తాడు. అనగా ఆలోచనకి, పద్యనిర్మాణ పూర్తికి మధ్య

సమయం ఉంటుంది. అందువల్లనే లిఖిత సాహిత్యంలో పదాడంబరాలు, క్లిష్టశైలికి దోహదం చేస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.

ఆశుసాహిత్యంలో పాదం ఒక మూర్తి. ఏ పాదానికాపాదం వేరుగా విడిపోతుంది. అలాగే పాద నిర్మాణంలో పడికట్టుపద్ధతి ఉంటుంది. ఇది చరణం కూర్పులోనూ, వర్ణనల కూర్పులోనూ మాత్రమే గాక కథాకథనంలో కూడా కన్పిస్తుంది.

## నీలగిరి పాటలు – ఆశుసంప్రదాయం :

1907 లో ప్రచురింపబడిన నీలగిరి పాటలను చాలామంది విమర్శకులు సాంప్రదాయక గేయపద్ధతికి చెందినవిగా భావించారు. కె.వి. రమణారెడ్డి, డా॥ సి.నారాయణరెడ్డి గార్లు కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వెలిబుచ్చారు. ముత్యాలసరాల ఛందస్సును ఎంతో గొప్ప కవిత్వంగా భావిస్తున్న విమర్శకులు నీలగిరిపాటల సాంప్రదాయానికి పొడిగింపే ముత్యాలసరాలు అని గుర్తించడం లేదు. ఆధునిక ప్రపంచానికి చెప్పవలసిన భావాలని, ఆశు సంప్రదాయం నుంచి తెచ్చిన రీతుల్లో చెప్పడం గురజాడ గొప్పతనం. అందువల్లే గురజాడ నీలగిరి పాటలకి వర్తించే విమర్శా ప్రమాణాలే ఆయన రచించిన ఇతర రచనలకు వర్తిస్తాయని విజ్ఞుల అభిప్రాయం. అయితే నీలగిరి పాటలు చదవడానికి కాక పాడడానికి ఉద్దేశింపబడినవే. వీటిని రాసిపెట్టుకోవడం గాయకుడి జ్ఞాపకార్థమే. కేవలం పాడితేనే వాటికి కవితాస్థితి.

గురజాడ వారు రచించిన ముత్యాలసరాలు, డామన్ పితియస్, కన్యక, లవణరాజుకల, పూర్ణమ్మ, దేశభక్తి, మనిషి, మిణుగురులు మొదలైనవి పాడితే వినవలసిన రచనలే. అలాకాక కేవలం అచ్చులో చూస్తే అవి చాలా చోట్ల కుంటుతాయి. ఛందస్సు మెరుగెక్కలేదనో, కవికి ఛందస్సు మీద ఆధిపత్యం ఏర్పడలేదనో అన్పిస్తుంది.

దీనికి కారణం శ్రవ్యకావ్యంగా ఉద్దేశించబడిన రచనని పాఠ్యకావ్యంగా చూడ్డమే. అచ్చువేసిన తీరులో చూస్తే అక్కడక్కడ ఛందస్సు తప్పినట్లు కనిపించే చోటులు ఉన్నా అవి పాటగాడు చమత్కారాలు చెయ్యడానికి వీలు కలిగించే జాగాలని, ఈ పద్ధతి ఆశు సాహిత్యంలోని పాటలలోను, ఆశు సంప్రదాయంలో రాసిన పాటలలోను సర్వసామాన్యమనే డా॥ వెల్చేరు నారాయణరావు గారి అభిప్రాయం సరైంది.

ఒక్కమాటలో చెప్పాలంటే ఆశు సాహిత్యాన్ని విలువకట్టడానికి లిఖిత సాహిత్య ప్రమాణాలేవీ పనికిరావు. గురజాడ ఆశుసాహిత్య సంప్రదాయంలోని మార్గాలను తెచ్చుకున్నాడే గానీ, అసలు సిసలు ఆశుకవి కాడు. ఆ సంప్రదాయంలో తన భావాలు చెప్పినవాడాయన. దీనివల్లనే గురజాడ కవిత్వంలో రూపం ఆశు సంప్రదాయానిది. భావం ఆధునిక కవిత్వానిది.

"గురజాడ రచనల సంఖ్య చాలా తక్కువ. అందులో ప్రఖ్యాతికి వచ్చిన రచనలు ఇంకా తక్కువ. అందుకు కారణం గురజాడ రచనలు చదువుకోవడానికి తగినవి కాకపోవడమే. పాటపాడి ప్రచారం అయినవి ఎక్కువ ఆదరణ పొందాయి. లేనివి పుస్తకంలో ఉండిపోయాయి" అన్న వెల్చేరు నారాయణరావు అభిప్రాయం అక్షర సత్యం.

## గురజాడ ఆశుసాహిత్యాన్ని ఎందుకు స్వీకరించాడు :

నన్నయ నుండి ప్రారంభమైన కవిత్వాన్ని మార్గకవిత లేదా లిఖిత కవిత్వం అన్నారు. ఆయన కంటే పూర్వం తుమ్మెదపదాలు, జాజరపదాలు, పల్లెపదాలు, స్త్రీల పాటలలో అపార సాహిత్యం ఉంది. దీనినే ఆశు సాహిత్యం అంటారు. ఈ ఆశుసాహిత్యం ఎంతో ప్రబలంగా, ప్రభావవంతంగా ఎప్పుడో ప్రాచీనకాలంలో ప్రారంభమై ఇప్పటికీ అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. మార్గసాహిత్యం ఒకవైపు, ఆశుసాహిత్యం మరోవైపు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయనే చెప్పవచ్చు. అయితే ఆశుసాహిత్యం ఒక్కొక్కప్పుడు ఎక్కువగా, మరొకప్పుడు తక్కువగా లిఖితసాహిత్యంపై ప్రభావం చూపింది. లిఖిత కవిత్వం జనానికీ, జీవితానికి దూరం అయిపోయినప్పుడల్లా ఆశు సాహిత్య సంప్రదాయం వల్ల ప్రభావితులైన ఏ ఒకరో, కొందరో కవులు కవిత్వాన్ని ప్రజాముఖంగా తిప్పడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. పాల్కురికి సోమనాధుడులాంటి శివకవులు, తిక్కన, ద్విపద రామాయణం రచించిన రంగనాధుడు, వేమన, అన్నమయ్య వంటి పదకవులు మొదలైన వారు కొందరు. ఆ కోవలోకి వచ్చేవాడే మన గురజాడ కవి.

పడికట్టు ప్రశంసలతో, క్లిష్టమైన, గహనమైన వర్ణనలతో కవిత్వంలో శబ్దం నిరర్ధకంగా తయారై మూసకట్టు భావాలను ప్రకటించేదిగా ఉన్న తెలుగు కవిత్వాన్ని గమనించిన గురజాడ నిర్జీవమైన కవిత్వానికి ప్రాణవంతమైన చైతన్యాన్ని కల్గించాలనుకున్నాడు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

గారి మాటల్లో చెప్పాలంటే భాష ఎంతగా శృంఖలాబద్ధం కావాలో అంతగానూ శృంఖలాబద్ధమై పోయాకా, సాహిత్యం ఎంతగా దిగజారిపోవాలో అంతగానూ దిగజారి పోయాకా, భవిష్యత్తు ఎంతగా దిగజారిపోవాలో అంతగానూ అంధకార బంధురమైపోయాక పుట్టుక వచ్చాడీ మహాకవి.

శ్రీ వెల్చేరు నారాయణరావు గారి మాటల్లో చెప్పాలంటే "కరకుగా, మొరటుగా, స్వచ్ఛంగా, పదునుగా ఉండే గురజాడ భాష ఆనాటి కవిత్వాన్ని అతి మార్దవంలోంచి, అసహజ లాలిత్యంలోంచి, నిరర్థక సౌకుమార్యంలోంచి, నిర్జీవప్రౌఢిలోంచి తప్పించడానికి అవసరమైన సంజీవని."

అందుకనే గురజాడ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆశుసంప్రదాయంలో తన భావాలను చెప్పాడు.

"సమాజం పట్ల నాకొక మహత్తరమైన బాధ్యత ఉంది" అని చెప్పుకున్న గురజాడ తన కవితను ప్రజాకవితగా తీర్చిదిద్ది సాహిత్యలోకంలో ప్రభారవిగా మిగిలిపోయాడు.

# స్మృతులు - ఆధునిక జీవనశైలి

డా॥ యస్. దివిజాదేవి

డి.కె.డబ్ల్యూ. మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెల్లూరు.

చరవాణి : 9246806307

## I. స్మృతులు అంటే ఏమిటి?

### 1. అర్థం :

స్మృతులు అంటే సామాజిక నియమాలను వివరించే ధర్మశాస్త్ర గ్రంథాలు. అంటే వ్యక్తిని, కుటుంబాన్ని, వివిధ వృత్తులవారిని, పరిపాలకులను, సమాజ, దేశ రక్షకులను ఉద్దేశిస్తూ ఎవరే విధంగా మెలగాలో చెప్పినవే స్మృతి గ్రంథాలు. అంటే నేటి రాజ్యాంగం న్యాయశాస్త్ర గ్రంథాల లాగా అన్నమాట.

"మహర్షిభి: వేదార్థ స్మరణ పూర్వకం రచితత్వాత్ స్మృతి:" అని అమరకోశంలో చెప్పబడింది.

అనగా మహర్షుల చేత వేదార్థ పర్యాలోచన పూర్వకంగా నిర్మింపబడింది స్మృతి అని అర్థం. "ఆంధ్ర శబ్ద రత్నాకరం"లో స్మృతి అనగా తలపు, గుర్తు, జ్ఞప్తి అనే అర్థాలతోపాటు చట్టము, మనువు మొదలైన వారు చెప్పిన ధర్మశాస్త్ర గ్రంథం అనే అర్థాలు చెప్పబడ్డాయి.

### 2. సంఖ్య :

స్మృతి గ్రంథాల రచనకు ముందు మన ఆచార వ్యవహారాలను నిర్దేశించిన గ్రంథాలు వేద బ్రాహ్మణ అరణ్యకాలు. వివిధ విదేశీ జాతుల వారు హిందూ జాతితో మమేకమవడం వల్ల భిన్నజాతులు ఏర్పడ్డాయి. వారందరికి నీతి, నియమాలను ఏర్పరచే ప్రత్యేక ధర్మశాస్త్రాలు అవసరమయ్యాయి. అలా ఏర్పడ్డవే కాలానుగుణంగా మార్పు చెందుతూ వచ్చిన స్మృతులు. యాజ్ఞ్యవల్క్యుడు అష్టాదశ స్మృతులను పేర్కొన్నాడు. అలాగే అష్టాదశ ఉపస్మృతులను కూడా పేర్కొన్నాడు.

**స్మృతులు :**

1) మను స్మృతి 2) పరాశర స్మృతి 3) వశిష్ఠ స్మృతి 4) శంఖ స్మృతి 5) లిఖిత స్మృతి 6) అత్రి స్మృతి 7) విష్ణు స్మృతి 8) హారీత స్మృతి 9) యమస్మృతి 10) ఆంగీరస స్మృతి 11) ఉశన స్మృతి 12) సంవర్తనస్మృతి 13) బృహస్పతి స్మృతి 14) కాత్యాయన స్మృతి 15) దక్షస్మృతి 16) వ్యాస స్మృతి 17) యాజ్ఞ్యవల్క్య స్మృతి 18) శతాతప స్మృతి.

**ఉపస్మృతులు :**

1) కణ్వ స్మృతి 2) కపిల స్మృతి 3) లోహిత స్మృతి 4) దేవల స్మృతి 5) కాత్యాయన స్మృతి 6) లోకాక్షి స్మృతి 7) బుధ స్మృతి 8) శతాతప స్మృతి 9) అత్రి స్మృతి 10) ప్రచేత స్మృతి 11) దక్ష స్మృతి 12) విష్ణు స్మృతి 13) వృద్ధ విష్ణు స్మృతి 14) వృద్ధమను స్మృతి 15) ధౌమ్య స్మృతి 16) నారద స్మృతి 17) పౌలస్త్య స్మృతి 18) ఉత్తరాంగీరస స్మృతి.

వేద ప్రతిపాదితాలైన ధర్మాలకు భంగం కలుగకుండా, కొన్ని సామాన్య విషయాల మార్పుల కారణంగా ఇన్ని స్మృతులు ఆవిర్భవించాయి. మరి ఇన్ని స్మృతులు ఉన్నప్పుడు ఏ రెండు స్మృతివాక్యాల మధ్యనైనా విరోధం కనిపిస్తే అప్పుడు లోక వ్యవహారంలో ఉన్న పద్ధతిని ఉపయోగించాలి అంటాడు యాజ్ఞ్యవల్క్యుడు.

ప్రధానంగా గుర్తింపబడ్డ స్మృతులన్నింటిలోను ఆచారం, వ్యవహారం, ప్రాయశ్చితం అనే మూడు అంశాల ప్రతిపాదన జరిగింది. వర్ణవ్యవస్థ, సమాజ న్యాయం, కుటుంబ వ్యవస్థ, షోడశ సంస్కారాలు,వసుదైక కుటుంబం రాజశాసనం, దండనీతి, ఆర్యసార్వభౌమ చక్రవర్తిత్వం, వైదికశాసనం మొదలైనవి స్మృతుల్లో నిర్దేశించిన అంశాలు.

**3) కాలం : -**

కశ్యపుడు, అత్రి, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, జమదగ్ని, వశిష్ఠుడు అను సప్తర్షులు ఋగ్వేద సూత్ర ద్రష్టలు. వీరందరి పేర స్మృతులున్నా వీరిలో గౌతమ భరద్వాజులు సూత్రకర్తలు కూడా.

అంగిరసుడు, ఉషనసుడు, ప్రజాపతి, విష్ణువు, యముడు, బృహస్పతి, సంవర్తుడు, దేవలుడు, నారదుడు, ముద్గలుడు, పరాశరుడు, మనువు మొదలైన వారు ఋగ్వేద సూక్త ద్రష్టలలో ఉన్నారు.

యాజ్ఞవల్క్యుడు శుక్ల యజుర్వేద కర్త. హారీతుడు, శంఖుడు, లిఖితుడు, వ్యాసుడు, పులస్త్యుడు, శతాతపుడు, దక్షుడు మొదలైన వారు పురాణేతిహాసాలలోనివారు.

ఆపస్తంభుడు, అశ్వలాయనుడు, బోధాయనుడు, గోబిలుడు, కాత్యాయనుడు సూత్రకర్తలలోని వారు దీనిని బట్టి చూచిన స్మృతులు వివిధ కాలాలలో వచ్చినట్టు తెలుస్తుంది. ఈ మహర్షుల కాలాన్ని ఆధారంగా చేసుకొని అవి క్రీ.పూ. 600 నుండి క్రీ.శ. 1800 వరకు వచ్చినట్టు నిర్ణయించవచ్చు.

ఇపుడు మనకు లభిస్తున్న స్మృతులన్నింటిలో అతి ప్రాచీనమైనది మనుస్మృతి. వాల్మీకి రామాయణంలో, యాస్కుని నిరుక్తంలో, పతంజలి అష్టాధ్యాయిలో, మనుస్మృతిలోని శ్లోకాలు

ఉదహరింపబడ్డాయి. కాబట్టి వీటన్నింటికన్నా ప్రాచీనమైందిగా మనుస్మృతిని నిర్ణయించవచ్చు. దీనిని ఆధారంగా చేసుకొనే ఇతర స్మృతులు కాలానుగుణంగా మార్పు చెందుతూ వెలువడ్డాయి.

## II.తెలుగులో స్మృతి సాహిత్యం :

స్మృతులు తొలిదశలో సంస్కృతంలోనే కనిపిస్తున్నాయి. సంస్కృతం కన్నా ముందే ఉన్న ప్రాకృతాది దేశభాషల్లో ఆయా సామాజిక నియమాలు ఉన్నాయి. సమాజంలో నియమాలు పెద్దలు చేస్తారు. ప్రజలు వాటిని పాటిస్తారు.

సంస్కృతం రాజభాషగా, శాస్త్రభాషగా, కావ్యభాషగా నిలదొక్కుకున్న తర్వాత ఆ భాషలోకి ఈ సామాజిక నియమాలు ప్రవేశించాయి. స్మృతి కారులు తమంతట తాముగా ఇవి వ్రాసినవి కావు. సమాజాన్ని పరిశీలించి వేదాల్లోని కొన్ని సామాజిక నియమాలు గ్రహించి స్మృతికారులు వీటిని ధర్మశాస్త్ర గ్రంథాలుగా రచించారు.

సంస్కృతంలో ఉన్న స్మృతి గ్రంథాలు వివిధ భాషలలోకి అనువాదమయ్యాయి. యాజ్ఞవల్క్య స్మృతికి మితాక్షరమనే వ్యాఖ్యను విజ్ఞానేశ్వరుడు రచించాడు. దీనిని తొలిసారిగా తెలుగులోనికి కేతన అనువదించారు. దానిపేరు విజ్ఞానేశ్వరీయం. ఇదే తొలి తెలుగు ధర్మశాస్త్ర గ్రంథం. యాజ్ఞవల్క్యుడు చెప్పని ఆనాటి సంఘంలో ఆచరిస్తున్నట్టి ధర్మాలను కూడా కేతన తన విజ్ఞానేశ్వరీయంలో ఉదహరించాడు.

ఇక ఆధునిక కాలంలో మనుస్మృతి, పరాశర స్మృతి, యాజ్ఞవల్క్య స్మృతులకు తెలుగులో టీకా, తాత్పర్య సహిత వ్యాఖ్యానాలు అనేకం వెలువడ్డాయి. వెలువడుతూనే ఉన్నాయి.

## II. మనుస్మృతి ప్రతిపాదించిన విషయాలు :

మనుస్మృతిలోని ప్రథమాధ్యాయంలో ఉన్న మొదట శ్లోకాన్ని బట్టి మనువు మనుస్మృతిని రచించినట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు ఆరు మన్వంతరాలు గతించాయి. ప్రస్తుతం ఏడవ మన్వంతరం నడుస్తుంది. ప్రతి మన్వంతరానికి అధిపతులైన మనువులు ఏడుగురున్నారు. మరి వీరిలో ఏ మనువు మనుస్మృతి రచించాడు అనే దానికి ఆధారం యాస్కుని నిరుక్తం. ఇందులో ఇతడు మనుస్మృతిలోని స్వాయంభువ మనువు ప్రతిపాదించిన దాయాభాగ విషయక శ్లోకాలను ఉదహరణగా చూపాడు. దీనిని బట్టి స్వాయంభువ మనువుచేతనే మనుస్మృతి రచించబడ్డట్టు తెలుస్తుంది. ఇతడు ప్రథమ మనువు. ప్రస్తుతం వైవస్వత మన్వంతరం నడుస్తుంది.

షోడశ సంస్కారాలు, వర్ణాశ్రమ ధర్మాలు, స్త్రీ ధర్మాలు, వ్యసనాలు, రాజ ధర్మాలు, దండన విధానం, పరిపాలనా విధానం ఆస్తి పంపకం, తూనికలు, కొలతలు, ప్రాయశ్చిత్త విధానం, వివాహ వ్యవస్థ, నిత్యకర్మలు, దానఫలాలు, వ్యవసాయ ధర్మాలు, మనోవాక్కాయ కర్మలు, జీవాత్మ పరమాత్మలు, సంబంధం... ఇలా ఎన్నో విషయాలు మనుస్మృతిలో ప్రతిపాదించబడ్డాయి.

**1) షోడశ (కర్మలు) సంస్కారాలు :**

సంస్కారం అంటే సంస్కరింపబడుట. శరీరమును, మనస్సును శుద్ధం చేయునవి సంస్కారాలు. అంటే ఒక వస్తువును ఒక విశిష్ట ప్రయోజనం కొరకు యోగ్యమగునదిగా చేయునది సంస్కారము. ఇది ఆ పదార్థంలోని దోషమును పోగొట్టి గుణమును కలిగించును.

ఉదాహరణకు ఒక తెల్లని గుడ్డకు మూడురంగుల సంస్కారాన్ని కలిగించి జాతీయజెండాగా గౌరవిస్తున్నాం. అలాగే కొత్తగా ఉద్యోగంలో చేరినవారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగానికి తగురీతిలో సంస్కరిస్తున్నాం. చిలుము పట్టిన పాత్రను తోమి తళతళలాడేలా చేస్తాం. అలాగే పుట్టినప్పటి నుండి గిట్టువరకు జీవునికి పట్టిన మాలిన్యాలను పోగొట్టడానికి సంస్కారాలు అవసరం.

ప్రతి ఒక్కరూ ఆచరింపవలసినదిగా స్మృతులు పదహారు సంస్కారాలను పేర్కొన్నాయి అవి 1) గర్భాదానము 2) పుంసవనము 3) సీమంతము 4) జాతకర్మ 5) నామకరణం 6) నిష్క్రమణము 7) అన్నప్రాసన 8) కర్ణవేధ 9) చూడాకరణం (పుట్టువెంట్రుకలు తీయుట) 10) అక్షరాభ్యాసము 11) ఉపనయనం 12) కేశాంతం13) స్నాతకము 14) వివాహము 15) అగ్నిహోత్రం 16) అంత్యేష్ఠి.

**IV. ఆధునిక జీవన శైలిలో స్మృతుల పాత్ర :**

**గార్భైర్హామై ర్జాతకర్మ చౌళమౌంజీ నిబంధనై:**
**బైజికం గార్భికం చైనోద్విజానామపమృజ్యతే** మను. 2.27

ద్విజులైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు గర్భాదానం మొదలైన శరీర సంస్కారాలన్నింటినీ వేదమంత్రాలచే వాటిలో చెప్పబడిన వైదిక కార్యాలచే చేయాలని మనువు చెప్పారు.

ఇక్కడ మనువు చెప్పిన ద్విజత్వము వంశపారంపర్యంగా వచ్చింది కాదు. విద్యలేనివాడు బ్రాహ్మణుడు కాదు అని “వేదమును పఠింపకున్నచో వెంటనే శూద్రత్వం పొందునని” చెప్పాడు. కావున వంశపారంపర్యం అనేది మధ్యకాలంలో కన్పించే అనాచారం. ఆధునికంలో ఏర్పాటు చేసుకున్న ఒక వసతి మాత్రమే (Reservation)

గర్భాదానము, జాతకర్మ, చూడాకరణము, ఉపనయనం అనేవి మాతృగర్భంలో నివసించుట వలన కలిగే దోషాలను పోడగొడతాయి. సాధారణంగా పదవరోజు జాతకర్మ చేసి శిశువుకు తేనే, నెయ్యి తినిపిస్తారు. దాంతో శిశువు గర్భంలోని మలినాలు తొలుగుతాయి. పదకొండవ రోజు నుండి నెలలోపు మంచిరోజు చూసి నామకరణం చేయాలని మనుస్మృతిలో ఉంది.

నాలుగవ నెలలో పుట్టినింటి నుండి శిశువును బయటకు తీసుకెళ్ళడం, ఆరవ నెలలో అన్నప్రాసన, ఒకటి లేదా మూడు సంవత్సరాలలో చూడాకర్మ చేయడం, ఐదవ సంవత్సరం ఉపనయనం చేసి పాఠశాలకు పంపడం, విద్య పూర్తయ్యాక స్నాతకకర్మను, సంపాదనాపరుడయ్యాక వివాహాన్ని చేయడం, వివాహానంతరం గృహస్థునిచే వివిధ యజ్ఞాలు, వ్రతాలు చేయించడం, ఇవన్నీ స్మృతుల్లో చెప్పబడిన సంస్కారాలు. నేటికీ వీటన్నిటినీ మనం ఆయా ప్రాంతాల వారీగా కొద్ది కొద్ది మార్పులతో ప్రతిఒక్కరూ పాటిస్తున్నవే.

వీటిని పాటించకపోవడం వలన ఏమైనా జరుగుతుందేమోనన్న భయం మనిషిని ముందుకు నడిపిస్తుంది. ఈ ఆచార వ్యవహారాల్లో ఏదో ఒక శక్తి, ప్రేరణ ఉంది. అందుకే నేటి ఆధునిక మానవుడు ఆచరిస్తున్నాడు.

**"స్వాధ్యాయేన వ్రతైర్హోమై స్రై విద్యేనేజ్యయా సుతై:**
**మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రహ్మీయం క్రియతే తను:"** –మను. 2.28

వేదమునభ్యసించినందువలన, మధుమాంసాదులను విసర్జించి వ్రత నియమములతో ఉండుటవల్ల, ప్రాత: సాయంకాలము లందు చేయు హోమముల వల్ల గృహస్థాశ్రమును స్వీకరించిన పిదప ధర్మాన్ని ఆచరించుటకై సంతానం పొందుట, బ్రహ్మయజ్ఞాది మహా యజ్ఞాలు, జ్యోతిష్టోత యజ్ఞాలవల్ల మానవుడు పరబ్రహ్మను పొందగలుగుతాడు. అందుకే –

**ఇంద్రియాణాం ప్రసంగేన దోషమృచ్ఛత్య సంశయమ్**
**సన్నియమ్య తు తాన్యేవ తతస్సిద్ధిం నియచ్ఛతి** – మను 2.93

మనస్సును జయిస్తే తక్కిన జ్ఞానకర్మేంద్రియాలను జయించినట్లే, మానవునిలోని పరిపూర్ణత ఇంద్రియ జ్ఞానం వల్ల సిద్ధిస్తుంది.

అలాగ ఇవన్నీ కూడా మనలో ఒక క్రమశిక్షణను కలిగిస్తాయి. ఆ క్రమశిక్షణకు మూలం వేదం. వేదాలలో చెప్పిన ధర్మాలన్నింటిని పూర్తిగా తెలుసుకోవడమన్నది సామాన్య మానవునికి సాధ్యం కాదు. ఆ వేదసారాన్ని ఆకళింపుకున్న కొందరు మునులు ఆయా కాలాలలో ధర్మ

ప్రతిపాదితాలైన అనేక గ్రంథాలు రచించారు. వేదార్థాన్ని స్మరించి వాటిలో వీటిని నిక్షిప్తం చేయడం చేత వీటికి స్మృతులు అనిపేరు. మొత్తం మీద ఈనాడు మనం ఆచరిస్తున్న ఆచార వ్యవహారాలన్నింటికీ మూలం ఆ ధర్మశాస్త్రాలే.

కొన్నివేల సంవత్సరాల క్రితం స్మృతుల్లో చెప్పిన ఆచార వ్యవహారాలే ఈ నాటికీ పాటించడం జరుగుతుంది. దీనిని కొందరు గతానుగతికం అనవచ్చుగాక, కానీ ఆయా స్మృతుల్లో నిర్దేశించబడ్డ ధర్మసూత్రాలు సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించేవిగా ఉన్నాయి. అందువల్ల అవి నాటికీ నేటికీ ధర్మశాస్త్ర గ్రంథాలుగానే నిలిచి ఉన్నాయి.

స్మృతుల్లో ప్రతిపాదిత ధర్మంతోపాటు ఆనాటి స్థితిగతులను ప్రతిబింబింపజేసే ఆపద్ధర్మం కూడా ప్రతిపాదించబడింది. లోక వ్యవహారమూ ప్రామాణికమే అని చెప్పాయి స్మృతులు ఇంకా –

**వేదోఖిలో ధర్మమూలం స్మృతి శీలే చతద్విధామ్**

**ఆచారశ్చైవ సాధునా మాత్మన స్తుష్ఠిరేవచ** – మను. 2.6

ధర్మానికి వేదాలు ప్రమాణాలు. వేదానికి విరుద్ధం కాని స్మృతులు, వేదాంగాలు తెలిసిన సత్పురుషుల ప్రవర్తన కూడా ధర్మ విషయంలో ప్రమాణమౌతుంది. ఇంకా ధర్మాధర్మ విచక్షణ కలిగినప్పుడు సత్పురుషుల మనస్సు కూడా ప్రమాణమౌతుంది. అని మనుస్మృతిలో చెప్పబడింది. కావున మన స్మృతులేమీ కఠినమైనవి కావు విశాల ధృక్పథం కలవని తెలుస్తుంది.

ఈ సంస్కారాలన్నీ మనం పాటిస్తున్నా వాటిల్లోని అంతస్సూత్రత లోపించింది. ఈ సంస్కారాలన్నీ మనిషికి సంస్కారం నేర్పట్లేదు. కారణం ఆయా సంస్కారాలపుడు చదివే మంత్రాలు మనకు అర్థంకాని సంస్కృతంలో ఉండటం ఒక కారణం. వాటి అర్థాన్ని క్రతువు చేయించేవారు విడమర్చి చెప్పకపోవడం మరో కారణం మరో ముఖ్యకారణం భయం. ఆ భయంలో స్వార్థముంది కాని లోకకళ్యాణ స్థాపనా లక్ష్యం లేదు.

ఫలితం దిగజారుతున్న విలువలు. మార్కులే లక్ష్యంగా విద్యాసంస్థలు నడుపుతున్న యాజమాన్యం, మార్కులే లక్ష్యంగా పిల్లల స్వేచ్ఛను హరిస్తున్న తల్లిదండ్రులు, మార్కులే లక్ష్యంగా పాఠ్యాంశాల్ని బోధిస్తున్న ఉపాధ్యాయులు. ఇన్ని లక్ష్యాలతో ఉన్న విద్యార్థుల్లో అల్లకల్లోల మనస్తత్వం అనిశ్చితి ఏం చెయ్యాలో తెలీని పరిస్థితుల్లో వారిని మంచి కన్నా చెడే ఎక్కువ ఆకర్షిస్తుంది. ఫలితమే ప్రస్తుత అనిశ్చిత పరిస్థితి.

## ఉప సంహారము : -

సమున్నత సంస్కృతి పరిఢవిల్లినట్లుగా చెప్పుకున్న **"గ్రీసుదేశం బట్టకట్టనపుడే, రోముతలెత్తనపుడే, ఆధునిక ఐరోపావాసుల పూర్వీకులింకా ఆటవిక జీవితం సాగిస్తున్నపుడే, ఇంకా చెప్పాలి అంటే చరిత్రకందని కాలానికన్నాముందే ఈ దేశంలో మానవ సంస్కృతి పరిఢవిల్లింది"** అన్నాడు వివేకానందుడు. అంత గొప్ప సంస్కృతి మనది.

తరతరాలుగా ఆ సంస్కృతీ వారసత్వాన్ని మనకందిస్తున్నవి వేదాలు, ఉపనిషత్తులు, స్మృతులు... ఇలా ఎన్నో. ఈ సంస్కృతీ వినీలాకాశంలో ఎక్కడో ఆవగింజంత లోపం ఉంటే ఉండొచ్చు. దానికి మసిపూసి మారేడుకాయ చేసి, భూతద్దంలో చూపి, గోరంతను కొండంతలు చేస్తూ నిందించడం ఎంతవరకు సబబు,

మొన్నా తప్పు జరిగింది (త్రేతాయుగం), నిన్నా జరిగింది (ద్వాపరయుగం), నేడూ జరుగుతుంది (కలియుగం) రేపూ జరుగుతుంది. అంతే అనుకుంటే అది చేతగానితనం. ప్రతి యుగంలోనూ అధర్మానికి వ్యతిరేకంగా ధర్మ యుద్ధం జరిగింది. సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్న నేటి మానవునికి "విలువల" ఆయుధంతో ధర్మయుద్ధం చేయడం అసాధ్యం కాదు.

కాబట్టి ఆ విలువలు నేర్పే సంస్కృతీ వైభవాన్ని నిలుపుకుందాం. ముందు తరానికి ఆ ఆధ్యాత్మిక ఆస్తిని అందిద్దాం. దిగంతరాల్లో మన భారతీయ సంస్కృతీ పతాకాన్ని రెపరెపలాడిద్దాం. ప్రస్తుత అవినీతి, అరాచక, అల్లకల్లోక పరిస్థితుల్లో ఇది ప్రతి భారతీయుడి బాధ్యత.

"ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోయి ఎదుటివారిని నిందించడం కన్నా ఆ కర్తవ్యాన్ని మన భుజస్కంధాలపై ధరించి ముందుకు సాగుదాం. నవనవోన్మేష భారతీయ పునర్మిర్మాణంలో మనందరినీ ఏకతాటిపై నడిపేది ధర్మం. అదిచ్చే ధైర్యంతో, స్థైర్యంతో ముందుకు సాగుదాం.

## ఉపయుక్త గ్రంథాలు : -

1) మనుస్మృతి - డా॥ ఎన్.యల్. నరసింహాచార్య
2) భారతీయ సంస్కారములు - దేవరకొండ శేషగిరి రావు
3) జీవన సౌందర్యం - ఐ.వి.చలపతి రావు

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

# పద్మశ్రీ ఇనాక్ గారి కథల ముగింపు – విశ్లేషణ

**డా॥ గోపవరం పద్మప్రియ, తెలుగు అధ్యాపకులు**

**చరవాణి : 9177355538,**

**విద్యుల్లేఖ:*gpppadma@gmail.com***

సాహితీ సృజన ఆయా ప్రాంతీయ, భౌగోళిక, సామాజిక నేపథ్యాలననుసరించే జరుగుతూ ఉంటుంది. రచయితలందరూ అన్ని కోణాలను స్పృశించినా వారి సామాజిక నేపథ్యంలో వచ్చిన రచనలే ప్రసిద్ధి పొందాయి. రాయలసీమ రచయితలు సీమకథల్ని (జీవితాల్ని) చిత్రించడం ద్వారానే ప్రసిద్ధి పొందారు. రావి శాస్త్రి కోర్టు వాతావరణం, చట్టపరమైన వాస్తవికతలను 'సారాకథలు'గా మలచిన సందర్భంలోనే ఎక్కువ గుర్తింపు వచ్చింది. అలాగే ఇనాక్ గారు ఎన్నో విధాలైన రచనలు చేసినప్పటికీ కుల వాస్తవికత మీద రాసిన రచనల ద్వారానే ఒక ప్రత్యేక స్థానాన్ని పొంది 'పద్మశ్రీ' బిరుదును పొందారు. ఆచార్య ఇనాక్ గారి గురించి మాట్లాడుకోవడమంటే దళిత కథల పుట్టుక, వికాసాల గురించి మాట్లాడుకోవడమే. ఎన్నో ఏళ్ళుగా అణగదొక్కబడిన జీవన వాస్తవిక దృక్పథాన్ని, కళాతత్త్వాన్ని విమర్శించడమే.

కథా లక్షణాల్లో సంఘర్షణ ఒక్కటి. ప్రకృతి, మానవునికి మధ్యనున్న సంఘర్షణను రాయలసీమ రచయితలు చిత్రిస్తున్నారు. భావోద్రేకాల మధ్య సంఘర్షణను బుచ్చిబాబు; స్త్రీ, పురుషుల మధ్య అసమానతను, అనైతకత, ఆర్థిక సూత్రాలు సృష్టించిన సంఘర్షణను స్త్రీ వాదులు చిత్రిస్తున్నారు. అలాగే వ్యవస్థకు, సమాజానికి మధ్య సంఘర్షణను ఆచార్య ఇనాక్ చిత్రిస్తున్నారు.

ఆచార్య ఇనాక్ గారు కథ రాసినా, నాటక శిల్పం చెక్కినా, నవలా ప్రపంచం సృష్టించినా కవితా కాంతకు పీఠం వేసినా, విమర్శనా రూపానికి జీవం పోసినా, వ్యాసమణిహారాన్ని చిత్రించినా, ఏ సాహిత్య ప్రక్రియ చేపట్టినా వాస్తవికతకు కిరీటం పెట్టి, అభ్యుదయానికి సింహాసనం వేశాడు. వీటిలో ఇనాక్ గారి కథలు విశిష్టమైన శైలితో పలుకుతాయి. పాఠకులను పలకరిస్తాయి. ఇంకా వీరి ముగింపులు ఇంకా కొత్తగా వుంటాయి. ఇనాక్ గారి కథల్లో కథావస్తువుతో పాటు ముగింపు ఒక ప్రత్యేకతను కలిగి వుంటుంది. వీరి కథల్లో కథానాయకుడు మాత్రం సమాజానికి భిన్నంగా ప్రవర్తిస్తూ బూర్జువా తత్త్వాన్ని ఎదుర్కొంటూ కొత్త ముగింపును ఇస్తుంటారు. వీరి కథా ముగింపులన్నీ అభ్యుదయ

దృక్పథంతో, విప్లవాత్మకంగా, సమాజానికి సందేశాన్ని, సంకేతాల్ని (దళితాభివృద్ధి, సాధికారత) అందిస్తూ దళితాభివృద్ధిని కాంక్షిస్తుంటాయి.

వీరి కథల్లో ఆకలి, ఊరబావి, విఘ్ననాయకుడు, కాకి, కట్టడి, గెలుపు, జబ్బు, పొట్టపేగులిబ్బంది గోడు, (దళిత కథలు)) ముగింపులను పరిశీలిద్దాం. ఒక్కొక్క కథ ఒక్కొక్క సరికొత్త ముగింపునిస్తుంది.

ఆకలి కథలో పేద చిన్న ముగింపును కథా ప్రారంభంలో ప్రతీకాత్మకంగా చిత్రిస్తాడు. తెల్లారగట్లో ఎప్పుడో రాత్రి రోడ్డు మీద గోంద్రుకప్ప చచ్చింది. కారో లారో ఏదో తొక్కిపోయింది. కప్పనాలుక్కాళ్ళు నేలకి కర్చుకు పోయాయి. పొట్ట టమోటోలాగ చిట్లింది. పేగులు రక్తం మాంసం కలగా పులగంగా కలిసిపోయి చిందిపడ్డాయి. కప్ప పొట్ట, వీపు కలిసి నేలకత్తుకుపోయాయి. ఈ కప్ప ఇక ఎగరదు, దూకదు. చచ్చేముందు చురుగ్గా దూకుతూ, చలాకీగా ఎగురుతూ వచ్చి ఉంటుంది. ఏంతిందామని వచ్చిందో! ఏం పొంకుందామని చూచిందో! చచ్చిపోయింది.

గోంద్రు కప్ప చావును ఎందుకు వర్ణించాడనే ఊహల్లో పాఠకులుండగానే కథనంతా చెప్పేసి ముగింపును కథా ప్రారంభంతో ముడిపెడతాడు. డిటెక్టివ్ పద్ధతిలో కప్పచావును ఎక్కడ ముడిపెడతాడా అని ఉత్కంఠతతో చదువే చదువరికి దాన్ని పేద చిన్ని ఆకలి చావుతో ప్రతీకగా ముడిపెడతాడు.

విఘ్ననాయకుడి కథ వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించింది. ఈ కథలో తప్పెటకొట్టే నరసప్ప కథానాయకుడు. దళితులు మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకొని ఎదుగుతున్నారు. ఆగ్రామ అగ్రకుల మోతుబరి రైతుబిడ్డ తెలివైన వాడైనప్పటికి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోకుండా, వున్న వృత్తిని సరిగా చేసుకోలేక తనతోటి దళిత పిల్లల అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక పోయాడు. కిందటేడు జరిగిన ఉత్సవాల్లో గొడవల రూపంలో వృద్ధిలోకి వచ్చిన నలుగురు దళిత పిల్లల్ని హతమారుస్తారు. వారిలో నరసప్పకొడుకూ ఒకడు. ఈసారి వినాయకుడిని దళిత వాడలో నిలపడానికి భయపడుతుంటే నరసప్ప పూనుకొని వినాయకుడిని నిలుపుతాడు. గొడవలు జరుగుతాయని ఇరు వర్గాలు భయంతో చర్చలు జరుపుతారు. ఈ సంభాషణల ద్వారా అగ్రవర్ణాల సంఖ్య కంటే గ్రామంలో కింది తరగతుల సంఖ్య ఎక్కువ. ఏ హాని తలపెట్టినా తిరగబడే అవకాశం ఉందని

సూచిస్తాడు. వినాయక నిమజ్జనాలు వేరు వేరుగా ప్రశాంతంగా ముగుస్తాయి. హింసను ఆపగలిగినా పల్లె ప్రజల సోదరత్వాన్ని సాధించలేదన్న విషయాన్ని ముగింపులో పలుకుతాడు. ఈ ముగింపు ప్రశ్నోత్తర పద్ధతిలో సాగుతుంది. ఇక్కడే రచయిత కళాత్మకత ద్యోతకమవుతుంది. వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా ముగియడంతో కథ ముగిసింది. రచయిత ఆశయం మాత్రం తీరలేదు. ఆశించిన లక్ష్యాన్ని చివర ముగింపులో వ్యక్తపరుస్తారు.

ఎందుకు చావలేదు? భయం వల్ల; ఎవరి భయం? జనభయం; ఏ జనాలు? ఊరిజనాలు. ఇది జయమా? పరాజయం! రానున్న విజయాలకు పరాజయం సంకేతం!; ఏం విజయం? పల్లె ప్రజల సోదరత్వం.

ఆ ఊరి కామందు జయన్న వెంట ఉన్న వాళ్ళకు నరసప్ప సమాధానాలు గ్రామాల్లో నివశించే ప్రజలందరు ఒకరిపై ఒకరు ఆదారపడి బ్రతకాలి కాబట్టి వారి మధ్య కుల, మత, రహిత సోదర భావాన్ని కలిగి వుండాలని కవి ఆకాంక్ష. భయంతో బతుకును ఎన్నో రోజులు కొనసాగించలేము. ఒకర్ని మరొకరు ఏదో చేస్తారనే భయంతో అణగి వుండడాన్ని కవి నిరసించాడు. అందుకే గొడవలు జరగక పోయిన ప్రశాంతంగా ముగిసిన అది పరాజయంగానే భావించాడు. మరి కథ ఏ ఫలితాన్ని ఆశిస్తుందంటే పల్లె ప్రజల సోదరత్వం అనేది సమాధానమవుతుంది.

కట్టడి, కాకి మొ॥న కథలు మాదిగలను ఆశ్రయించుకున్న ఉపకులాలను వారు అడుక్కునే విధానాన్ని తెలియ జేస్తాయి. మాదిగ సంస్కృతిలో ఒక భాగాన్ని కవి చిత్రిస్తాడు. కథా ముగింపు సామాన్యంగా వుంటుంది. ముగింపును ఆశ్రయించి వుండే కథా ఫలితాన్ని కథ మధ్యలోనే పెద్దోడి సందేహాల ద్వారా కట్టడి కథలో తెలియజేస్తాడు. ఈ అడుక్కోవడాన్ని నిరసిస్తాడు. ఈ హింసాత్మక చర్యలను ఖండిస్తారు. అడుక్కోవడం......దేనికిది ప్రత్యామ్నాయం? దేనికిది పర్యవసానం? దేనికిది పరిష్కారం? కవి యాచక వృత్తిని నిరసిస్తాడు. ఓటు అడుక్కోవడం, ఉద్యోగం అడుక్కోవడం, అధికారం అడుక్కోవడం....., అంటూ వ్యవస్థ వైఫల్యాన్ని ఎండగడతాడు. ఇది సంస్కృతి పరాజయం! లేకపోతే దేనికిది పరాకాష్ఠ? పెద్దోడి చిన్న బుర్రలో లెక్కలేనని చిక్కుముళ్ళు. మనువుకు ముందునుంచి కొనసాగుతున్న యాచక వృత్తిని సంస్కృతీ పరాజయంగా సూచిస్తున్నాడు. మన నోటికాడిది పెట్టాలా? ఇది రూలా? అని సంప్రదాయాన్ని ప్రశ్నిస్తున్నాడు. ఆశ్రిత కులాల యాచక వృత్తి స్వరూపాన్ని,

సంస్కృతిని వివరిస్తే సరిపోతుంది. కాని అది సరైనదా? కాదా? అనే విషయాన్ని కథ మధ్యలోనే వివరిస్తాడు. సంస్కృతి సంప్రదాయాలలోని లోతుపాటుల్ని వెతికి కథా ఫలితాలుగా ప్రతిఫలింప చేస్తారు. శ్రమ జీవన సౌందర్య వెల్లి విరియాలనే లోలోతుల్లోని రచయిత ఆకాంక్ష పెద్దోడి సందేహాల్లో కనబడుతుంది.

'గెలుపు' కథ సాధికారతను ప్రదర్శించిన పాఠశాల విద్యార్థి సన్నోబులు కథ. కొత్త జత బట్టలు కొనుక్కోవడం కోసం ఒకే జత బట్టలున్న సన్నోబులు జడ్.పి.టి.సి. మెంబరుగా గెలిచిన శంకర రెడ్డి విజయోత్సవాల్లో తప్పెట వేస్తాడు. వారి విద్యలు ప్రదర్శించిన అందరూ శంకర రెడ్డి భార్య కాళ్ళకు మ్రొక్కి తువ్వాలు పట్టి డబ్బులు వేయించుకుంటారు. సన్నోబులు ఆమె కాళ్ళకి మొక్కడు. శ్రమకు ఫలితం ఇస్తున్నారు. అంతే వారి కాళ్ళకు దాసోహం అనాల్సిన అవసరం లేదన్నది ఓబులేసు భావన. సంప్రదాయాలకు, వ్యవస్థకు విలువనిస్తూ తువ్వాలు లేకపోవడంతో గోచిగుడ్డ పడతాడు. వాడి ఆత్మ విశ్వాసాన్ని ఓర్వలేని రెడ్డి భార్య గోచి గుడ్డలో పడకుండా క్రింద వేస్తుంది. క్రిందకు వంగి 100 నోటును అందుకోకుండా వారి అధికారాన్ని, అహంకారాన్ని, గర్వాన్ని ధిక్కరిస్తూ తన గోచిగుడ్డను తలకు కట్టుకొని పరమేశ్వరుడిలా దిగంబరంగా తప్పెట తీసి అడుగు వేస్తూ, దరువేస్తూ ముందుకు సాగాడు.

"మాదిగ నా కొడుకు ! వానికెంత తల బిరుసురా! ఎయ్యంగ్రి మెటేట్లు" అంటూ వెలుపలికి వచ్చిన శంకర రెడ్డి, కరుసుకుని ఉన్న సన్నోబుల్ని, నాగేశ్వరాచారిని చూసి సేద్దగాళ్ళని ఆగిపోమ్మని చెప్పాడు. సన్నోబులు తలచుట్టూ చుట్టుకున్న గోచిగుడ్డ మహారాజుల కిరీటంలాగా కనిపిస్తూ, అతడి తప్పెట దరువు విజయదుందుభిలాగా వినిపిస్తూ వుంది. నాగేశ్వరాచారికి అన్నలతో సంబంధాలున్నాయన్న పుకారు ఆ ఊరిలో ప్రచారం కలదు. అది నిజమో, అబద్ధమో ఎవరీ తెలియదు. బలహీనులను ఆదుకునే వర్గం కూడా వుందని నాగేశ్వరరావు కౌగిలింత తెలియజేస్తుంది. సన్నోబులు తలకు చుట్టిన గోచిగుడ్డ దళితుడి సాధికారతకు విప్లవ సంకేతంగా కన్పిస్తుంది.

'పొట్టపేగులిబ్బందిగాడి" కథలో కథా ఫలితం ముగింపులో కన్పిస్తుంది. ముగింపు కారకుడు రహస్యంగా కథ వెనుకనే ఉండిపోతాడు. ఈ కథలో కరణం దళితుడై నరసిమ్మూతి (నరసింహమూర్తి) పొలం కాజేస్తాడు. దళితులకు పేర్లుండవు వున్నా ఆ పేరుతో పిలవరు. పొలం పోగొట్టుకున్న

నరసింహమ్మూర్తి పొట్ట గడవడం కోసం గొడ్డు మాంసం అమ్ముకునేవాడు. పొట్ట పేగులు మాత్రం ఎవరికీ ఇచ్చేవాడు కాదు. ఈ విధంగా పొట్టపేగులిబ్బందిగాడయ్యాడు. భక్త ప్రహ్లాద నాటకం వేసినప్పటి నుంచి నరసింహమూర్తిలా మారిపోతుంటాడు. లింగరాజు పొట్టపేగులిబ్బందిగోడు నరసింహ స్వామిలాగా పొట్టపేగులు దినడం చూసి, హిరణ్య కశివుడు మనోడే, నరసింహమూర్తి ఆర్యుడని బోధిస్తాడు. మనం ఎవర్ని జంపాలా? అంటే అన్యాయం చేసినోళ్ళని ప్రబోధిస్తాడు. ఆరోజు నుంచి పశువులు కోయడం మానేశాడు. ఒకానొకరోజు "కరణం గోడు సచ్చేడు. ఆడింటిలోనే ఆడు సచ్చేడు. యెట్టా జచ్చేడు, యెవడికి దెల్దు, పీక పిసకలా, గొంతు కొయ్యలా, కత్తితో పొడవలా, యేందిన్నాడో, యెంతకాలం నుంచి దింటన్నాడో, ఎవురెవరి నోటి కాడ కూడు దిన్నాడో, తిని తిని తెగ బలిసిన పొట్ట ఇంక తట్టుకోలేక నిట్టనిలువుగా బగిలిపోయింది. పొట్టలో అలిసిన పేగులు ఆడి తిండి దెబ్బకు తట్టుకోలేక పరారయ్యేయి. ఆ పొట్టలో ఒక పేగుంటే ఒట్టు. సుస్తాగా ఖాళీ!

ఇక్కడ పొట్టపేగుల్ని ఖాళీ చేసింది నరసింహమూర్తి. (పొట్టపేగులింబ్బందిగోడు) అనే విషయం పాఠకుడికి మాత్రమే తెలుస్తుంది. కథలో పాత్రలెవరికి తెలియదు. "నర్మగర్భంగా పొట్టపేగులోడి ఇంటి కూర వాసన పల్లెంతా గుప్పు మన్నట్లు..... "అనే వాక్యాన్ని రచయిత పలుకుతాడు. ఇలాంటి ముగింపే "గొడ్డు దొంగ" లోను కన్పిస్తుంది.

"జబ్బు" కథలో సత్యనారాయణకు జబ్బు చేసింది. అదీ మనో వ్యాధి. సత్యనారాయణ, కోటి ఇద్దరు స్నేహితులు. ఇద్దరు వేర్వేరు కులస్థులు. సత్యం కోరికలకు ప్రతీకగా కోటి కన్పిస్తాడు. అందుకే ఇద్దరి మధ్య స్నేహం కుదిరింది. సత్యం కోటితో పాటు అనంతపురం వస్తాడు. కోటి ఇంట్లో భోజనం చేయడానికి నిరాకరిస్తాడు.

"నేను భోజనం చేయను. నీ ఇంట్లో భోంచేస్తే నీ ఇంట్లో భోం చేస్తే నా బంధువులు నన్ను ఏమని...." వాక్యం పూర్తిచేయలేకపోయాడు సత్యం. కోటికి అర్థమయింది.

"వండి, వార్చి వడ్డించే ఆమె..." కోటి ఆపైన చెప్పలేకపోయాడు.

"ఆమె వండి వడ్డిస్తే తినవచ్చు. కాదన్ను... కానీ ఇది నీ ఇల్లు. నీ ఇంట్లో నేను.... మా బంధువులు సత్యం  నీళ్ళు నమిలాడు.

"నేనింకా – నీకు – ఇంతకాలానికి – ఇప్పటికి కూడా నేన్నీకు....' ఏడుపు వల్ల మాట పూడుకు పోయింది. నాటి నుంచి కోటి గుండె రాయి అయ్యింది.

ఈ అసంపూర్తి వాక్యాలు, అస్పష్ట భావాల్లోనే కథా ముగింపు కన్పిస్తుంది. కోటి అస్పృశ్యుడని ఆయన భార్య అగ్ర కులానికి చెందినదనే విషయం అర్థమవుతుంది. లోకానికి భయపడి సత్యం కోటి స్నేహాన్ని కూడా లెక్క చేయక ఆచారాన్ని పాటిస్తాడు. ఫలితం కోటి స్నేహాన్ని కోల్పోతాడు. చేజారిన తర్వాత స్నేహం విలువ తెలుస్తుంది. ఫలితం కోటి చేత అన్నం తిన్నదాకా ఉగ్గబడతాడు. అది తనకుతాను వేసుకున్న శిక్ష.

ఇలా ఇనాక్ గారి కథల్లో ముగింపులన్నీ కథాంతంలోనే కనబడవు. ఇవి మూడు రకాలుగా వుంటాయి కథా ప్రారంభంలో, మధ్యలో, అంతంలోను వుంటాయి. వీటి స్వరూపం ప్రతీకాత్మకంగా, నర్మగర్భంగా, అస్పష్టంగా, సంభాషణాత్మకంగా వుంటుంది. ముగింపుల్లోని ఫలితాలన్నీ ప్రబోధాత్మకంగా, విప్లవాత్మకంగా, సందేశాత్మకంగా, చైతన్య స్రవంతిలాగా కన్పిస్తాయి.

ఆచార్య ఇనాక్ గారి కథల్లోని ముగింపు స్వరూపాన్ని పట్టిక రూపంలో పరిశీలిస్తే



# కవిత్రయ మహాభారతం - భగవద్గీత

డా.ఎస్.ఎల్.వి.ఉమామహేశ్వరరావు
చరవాణి: +919490256347
విద్యుల్లేఖ:*slvumas@gmail.com*

## సారాంశం: -

మహాభారతానికి ఆత్మ అయిన భగవద్గీతను కవిత్రయం వారు, ప్రత్యేకించి తిక్కన మహాకవి అనువదించారా? ఒకవేళ అనువదిస్తే అది పరిపూర్ణమా? లేక సంక్షిప్తమా? ఒకవేళ సంక్షిప్తమైతే ఎందుకు సంక్షిప్తీకరించారు? ఆ సంక్షిప్తంలో సామంజస్యం ఎంత? యుద్ధరంగంలో కృష్ణుడు బోధించిన భగవద్గీత అసలు అర్జునిడికి అర్థమైందా? విశ్వరూప సందర్శనంతో అర్జునిడికి కలిగింది జ్ఞానమా? లేక భయమా? లోకంలో ప్రచారంలో ఉన్న కర్మ సిద్ధాంతం ఏంటి? వాస్తవానికి భగవద్గీత బోధిస్తున్న కర్మ సిద్ధాంతం ఏంటి? ఆధునిక జీవనానికి భగవద్గీత ఇస్తున్న సందేశం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే ప్రస్తుత వ్యాసం.

భారతీయ తాత్త్విక వేదాంత క్షీరసాగరం నుండి పుట్టిన అమృతసారం భగవద్గీత. ఇది భారతీయతకు, మహాభారతానికి ఆత్మ. చతుర్వేద సారమైన మహాభారతానికి పంచమవేదమని పేరు రావడానికి ప్రధానభూమిక వహించింది ఈ భగవద్గీత. **భగవద్గీతా తత్త్వానికి కథారూపం మహాభారతం. మహాభారతానికి తత్త్వసారం భగవద్గీత.** ఇది మహాభారత గ్రంథంలో అంతర్భాగమే అయినప్పటికీ, భగవద్గీతకు స్వతంత్ర గ్రంథ ప్రతిపత్తి ఉంది.

గీత అంటే బోధ. సాధారణంగా ఎవరు బోధిస్తే వారి పేరు మీద ఆ గీత ప్రసిద్ధమవుతుంది. ఉదాహరణకు ధర్మవ్యాధ గీత, ఉద్ధవ గీత, సరస్వతీ గీత, బ్రహ్మ గీత మొదలైనవి. ఈ గీతను బోధించింది కృష్ణుడు. అందువల్ల దీని పేరు కృష్ణ గీత కావాలి. కానీ అలా కాకుండా భగవద్గీత అయింది. ఎందుకు?

వాల్మీకి మహర్షి రాముణ్ణి గురించి చెప్తూ "రామో విగ్రహవాన్ ధర్మః" అన్నాడు. అదే మాటను ఉట్టంకిస్తూ వ్యాసమహర్షి "రామో విగ్రహవాన్ ధర్మః, కృష్ణస్తు భగవాన్ స్వయం" అని పూర్తిచేసారు. అంటే కృష్ణుడు సాక్షాత్ భగవత్స్వరూపుడని మహర్షి భావన. అందువల్లే

కృష్ణుడు చెప్పిన గీత 'భగవద్గీత' అయింది. అతడు గీతాచార్యుడయ్యాడు. ఆచార్యుడు కేవలం బోధ మాత్రమే చెయ్యడు. ఆచార్యుడు చెయ్యాల్సిన నాలుగు పనుల్లో ఆచరణ కూడా ఒకటి. అందుకే రామావతారంలో తాను ఆచరించి చూపిన దాన్ని, కృష్ణావతారంలో లోకానికి బోధించాడు. ఎందుకంటే "యద్యదాచరతి శ్రేష్ఠః , తత్తదేవేతరోజనాః". అందుకనే ముందుగా తనాచరించి తర్వాత లోకానికి బోధించిన పరమాచార్యుడు కృష్ణ పరమాత్మ.

స్వర్గీయులు, పూజ్యులు ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు మానవ జీవితంలోని ఆధ్యాత్మిక తులాదండానికి అక్షరాకృతి భగవద్గీత. త్రాసులో ప్రధానంగా మూడంశాలుంటాయి. ఒకటి ఎడమవైపు తక్కెడ, రెండు కుడివైపు తక్కెడ, మూడు కొలిచే ముల్లు. అదే విధంగా భగవద్గీతలోని ఆదిమధ్యాంతాల్లోని మూడు శ్లోకాల్ని తీసుకొని గీతాసారాన్ని అర్థం చేసుకోవచ్చు. అవి రెండవ అధ్యాయంలోని 7వ శ్లోకం, తొమ్మిదో అధ్యాయంలోని 22వ శ్లోకం, పద్దెనిమిదో అధ్యాయంలోని 66వ శ్లోకం.

"కార్పణ్య దోషోపహతః స్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మ సమ్మూఢ చేతాః
యచ్ఛ్రేయ స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేహం శాధి మాం త్వాం ప్రపన్నం" (భగవద్గీత 2-7)

యుద్ధరంగంలో అర్జునుడి నిర్వేదం గీతాబోధకు కారణం కావచ్చు. కానీ గీతలోని తాత్త్వికబోధకు మాత్రం సరైన పునాది ఈ శ్లోకం నుండే ప్రారంభమైంది.

"సేనయోర్యుభయోర్మధ్యే రథం స్థాపయ మేచ్యుత"(భగవద్గీత 1-21) 'ఏయ్! డ్రైవర్ బండి తీయ్!' అన్నంత అహంకారంతో ప్రారంభమైంది అర్జునుడి ప్రవర్తన. అందుకనే ఎక్కడ నిలబెట్టాలో అక్కడ నిలబెట్టాడు, సారథి బాధ్యతల్ని స్వీకరించిన పరమాత్మ. ఎదురుగా కన్పించిన తాతలు, తండ్రులు, గురువులు, స్నేహితులు, సోదరులు, బంధువులు అందర్నీ చూడగానే "పెన్నం మీద నుంచి ఎగిరి పొయ్యిలో పడ్డట్టు" అహంకారంలో నుంచి మమకారంలో పడ్డాడు అర్జునుడు. చేతిలో నుంచి గాండీవం జారిపోయింది. ఒళ్లంతా చెమటలు పట్టింది. శరీరంలో నిస్సత్తువ ఆవహించింది. అంతకు ముందున్న అహంకారానికి నాలుగింతలు మమకారం ముంచెత్తింది. అది ఎంతగా అంటే 'కౌరవులు నన్ను సంహరించినా సరే! నేను మాత్రం వాళ్ళను చంపను' అనేంత. ఇదే సన్నివేశాన్ని కరుణశ్రీ గారు తమ "విజయశ్రీ" కావ్యంలో తేటతెలుగు మాటల్లో చక్కగా వర్ణించారు .

International Journal of Indian Languages and Literature,Vol.1 Issue.2 ,March-2016, ISSN(O):2455-1678

“కత్తుల చీల్చినన్, శరముఖంబుల గ్రుచ్చినన్, కార్ముకమ్ముల
మొత్తిన, నెత్తిపై గదల మోదిన, నెత్తురు పీల్వసాగినన్,
కుత్తుక నొక్కి పైన బడి కొట్టిన తిట్టిన శాంతితోడ నో
రెత్తక మిన్నకుండుదు నెవరేది యొనర్చిన చూచుచుండుదున్”

అంతేకాకుండా సాక్షాత్ కృష్ణ పరమాత్మకే ధర్మం గురించి, పాపపుణ్యాల గురించి బోధించడం మొదలుపెట్టాడు.

‘రెండువైపులా సైన్యం మోహరించి ఉన్న సమయంలో నీ వంటి వీరుడికి ఈ రకమైన హృదయ దౌర్బల్యం పనికి రాదు. ముందు కింద నుండి లేవవయ్యా పరంతపా!’ అంటూ కృష్ణుడు అర్జునుణ్ణి ఉత్సాహపరిచే ప్రయత్నం చేశాడు. ఇక్కడ కృష్ణుడి సంబోధన ‘పరంతపా!’ అని. అంటే పరుల్ని తపింపజేసేవాడని అర్థం. కానీ అర్జునుడు పరుల్ని తపింపజేయకుండా తానే తాపానికి గురై ఉన్నాడు. అంటే తన ధర్మనిర్వహణ నుండి పక్కకు తప్పిపోయి ప్రవర్తిస్తున్నాడు.

మొత్తంమీద అహంకారం నుంచి మమకారంలో పడి, ఆ మమకారం శోకంగా పరిణమించి, ఆ సందర్భంలో తనేం చెయ్యాలో తెలీక, కార్పణ్య దోషోపహత చేతస్కుడై తనకు మార్గదర్శనం చెయ్యమని కృషుణ్ణి ప్రార్థించాడు అర్జునుడు. కార్పణ్యం అంటే కృపణత్వం. కృపణత్వం అంటే పిసినారితనం అని లౌకికార్థం. కానీ కృపణత్వం అంటే “యః ఆత్మానం అవిదిత్వా అస్మాన్ లోకాః ప్రయతీతీ కృపణః” అని నిర్వచనం. అంటే తనను తాను తెలుసుకోకుండా లౌకిక బంధాల్లో కొట్టుమిట్టాడే వాడు కృపణుడు. అంటే యుద్ధరంగంలో ప్రవేశించిన తర్వాత తన ధర్మాన్ని తాను నిర్వర్తించకుండా తాతలు, తండ్రులు, గురువులు, స్నేహితులు, సోదరులు, బంధువులు అంటూ అనవసర బంధాలతో మనసు దుర్బలంగా చేసుకొనేవాడు. ఇది దోషం. దోషంవల్ల బుద్ధి పనిచెయ్యడం మానివేస్తుంది. అప్పుడు తన ధర్మం విషయంలో అంటే కర్తవ్యం విషయంలో సందేహం కలుగుతుంది. అప్పుడు మంచేదో, చెడేదో తెలుసుకొనే విచక్షణ పోతుంది. ఇదీ! ప్రస్తుతం అర్జునుడి స్థితి.

అయితే ఆ సమయంలో మోహంలో మునిగిపోయి ఉన్నప్పటికీ అర్జునుడు సహజంగా చిత్తసంస్కారం కలిగినవాడు, అందుకనే ‘ఎదుటి వాళ్ళు తనను చంపినా, తను మాత్రం వాళ్ళను చంపను’ అన్న తన మాటలపై మూర్ఖంగా నిలబడకుండా తనకు కర్తవ్యోపదేశం చెయ్యమని పరమాత్మను ఆశ్రయించాడు. నిరాశా, నిస్పృహలతో అర్జునుడు కుంగిపోయినట్లే, అర్జునుడి మనసులోని ఆధ్యాత్మిక తులాదండం కూడా కార్పణ్య దోష భారం చేత ఒకవైపు కుంగిపోయింది.

పూర్తిగా ఒకవైపు కుంగిపోయిన ఆధ్యాత్మిక తులాదండాన్ని సంతులన స్థాయికి తీసుకొచ్చేందుకు కృష్ణపరమాత్మ అర్జునుడి నెపంతో లోకానికిచ్చిన భరోసా ఇది-

"సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ!
అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ" (భగవద్గీత 18-66)
"క్రందుకొను సర్వ వికల్పములను
నెడల విడిచి దృఢంబుగ నేనొకండ
శరణముగ నాశ్రయింపుము సకల దురిత
ములకు దొలగింతు నిన్ను బ్రమోదమొంద" (భీష్మపర్వం 1-224)

సర్వధర్మాల్ని వదిలిపెట్టి నన్నొక్కడినే శరణుపొందు, సర్వపాపాల్నుండి నిన్ను విముక్తుణ్ణి చేస్తానని పరమాత్మ భరోసా ఇచ్చాడు. అయితే ఆ భరోసా ఇవ్వడానికి ముందు, అసలు కర్మ అంటే ఏంటి? కర్మసన్యాసం అంటే ఏంటి? భక్తి అంటే ఏంటి? ధ్యానం అంటే ఏంటి? జ్ఞానమంటే ఏంటి? మొత్తం అర్జునుడికి విపులంగా వివరించాడు పరమాత్మ.

కార్పణ్య దోషభారం చేత పూర్తిగా ఒకవైపు కుంగిపోయిన అర్జునుడి ఆధ్యాత్మిక తులాదండం గీతాబోధ చేత సమానస్థాయికి చేరింది. ఆ తులాదండం సూచించే ముల్లే ఈ కింది శ్లోకం-

"అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాస్యతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం"(భగవద్గీత 9-22)

భగవద్గీతను ఎన్నిసార్లు చదివామనే దానికంటే, ఎంత అర్థం చేసుకున్నామనేది ప్రధానం. భగవద్గీత మొత్తం చదివినా, ఈ ఒక్క శ్లోక తాత్పర్యం మనసులో నిలిచి, ఆచరణలో కార్యరూపం దాలిస్తే చాలు. ఏ ఇతర ఆలోచనలు లేకుండా, ఎవరైతే భగవంతుడి గురించి ఆలోచిస్తూ, ధ్యానిస్తూ ఉంటారో వాళ్ళ యోగక్షేమాల్ని తనే చూసుకుంటానని సాక్షాత్ పరమాత్ముడిచ్చిన అభయముద్ర ఇది. అయితే ఒక్కవిషయం ఇక్కడ జాగ్రత్త పడాలి. భగవంతుడి గురించి ఆలోచిస్తూ, ధ్యానిస్తూ అంటే ముక్కు మూసుకొని తపస్సు చేస్తూ కూర్చోమని కాదు. మనం చేసే ప్రతిపనిలో భగవంతుణ్ణి చూడమని, చేసే ప్రతిపనిని భగవదర్పణంగా చెయ్యమని. అంటే చేసే పనినే పూజగా భావించి చెయ్యమని పరమాత్మ ఉద్దేశ్యం.

సాధారణంగా ఎవరైనా ఒక మహాకవి ఒక రచన చేసేటప్పుడు ఆ రచనలో తాను చెప్పాలనుకుంటున్న విషయాన్ని అత్యంత సంక్షిప్తరూపంలో మొదటిపద్యం లేదా శ్లోకంలోనే

నిక్షేపిస్తాడు. దీన్నే నాందీపద్యం లేదా శ్లోకం అంటారు. ఇందులో భావికథార్థ సూచన ఉంటుంది. సాధారణ కవులే ఇంత మెలుకువగా ఉంటే ఇక మహర్షుల విషయం చెప్పేదేముంది? రచన మహర్షిది, వాక్కు సాక్షాత్తు పరమాత్మది. అందువల్లనే భగవద్గీతలోని మొదటి శ్లోకంలోనే భగవద్గీతా సారాంశాన్ని నిక్షిప్తం చేశాడు వ్యాసమహర్షి.

"ధర్మక్షేత్రే కురుక్షేత్రే" అని మహర్షి వాక్కు. దీన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే 'క్షేత్రే క్షేత్రే ధర్మం కురు' అని తెలుస్తుంది. అంటే ఎవరు ఏ రంగంలో ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా ధర్మాన్ని ఆచరించమని మహర్షి ఉపదేశం. ఏ ధర్మాన్ని ఆచరించాలని మనకు సందేహం కలగవచ్చు.

"యత్ర యోగీశ్వర కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః

తత్ర శ్రీ విజయోరూతిః ధృవానీతిర్మతిర్మమ" భగవద్గీతలోని ఈ చిట్టచివరి శ్లోకం లోని చివరి పదాన్ని గమనిస్తే అది 'మమ'. భగవద్గీతలోని మొదటి శ్లోకం లోని మొదటిపదం ధర్మం. మొదటి శ్లోకం లోని మొదటి పదాన్ని చివరి శ్లోకం లోని చివరి పదాన్ని కలుపుకుంటే 'ధర్మం-మమ'. అంటే మమ ధర్మం. ఎవరి ధర్మాన్ని(పనిని)వారు చిత్తశుద్ధితో భగవదర్పణంగా ఆచరించినట్లైతే అదే గీతాసారం, అదే మోక్షసాధనామార్గం అని అంతరార్థం. దీనికి ప్రత్యక్ష నిదర్శనం కృష్ణ పరమాత్మ జీవితం. కృష్ణుని ధర్మాచరణ తెలియాలంటే ఇక్కడ మనమొక విషయాన్ని తెలుసుకోవాలి.

కృష్ణుడు అర్జునుడికి రథసారథిగా ఉండడానికి అంగీకరించాడు. సారథి రథికుడి (రథంలో ఉండే వ్యక్తి) కాళ్ళ దగ్గర కూర్చోవాలి. అదీకాక మామూలు సమయాల్లో సారథ్యం వేరు, యుద్ధ సమయంలో సారథ్యం వేరు. యుద్ధసమయంలో రథికుడు సారథికి సూచనలివ్వాల్సి వస్తే మౌఖిక ఆదేశాలివ్వడం కుదరదు. ఎందుకంటే ఆ రణగొణ ధ్వనుల్లో ఆ ఆదేశాలు వినబడే అవకాశం ఉండదు. అటువంటి సమయంలో చేతిలోని ఆయుధంతోనో, లేదా చేత్తోనో వీపు మీద నెట్టి చెప్తారు. అంతకంటే ఘోరమైన విషయమేంటంటే, ఆయుధం ఉపయోగంలో ఉన్న సమయంలో సారథికి కుడివైపుకు వెళ్ళమనో లేదా ఎడమవైపుకు వెళ్ళమనో సూచనలివ్వాలంటే రథికుడు సారథి నడుము భాగంలో తనకు కావాల్సిన దిక్కువైపు కాలితో తన్ని చెప్తాడు. అప్పుడు సారథి ఆ దిక్కువైపుకి రథాన్ని మళ్లిస్తాడు.

కృష్ణుడు సాక్షాత్ పరమాత్మ అయినప్పటికీ సారథ్య బాధ్యతలు స్వీకరించాక సారథిగానే వ్యవహరించాడు. అర్జునుడి కాలి తన్నులు తిన్నాడు. ఇంతకంటే ధర్మనిర్వహణ మరొక్కటి లేదు.

యుద్ధంలాంటి పెద్ద విషయాల్లోనే కాదు, చిన్న చిన్న విషయాల్లో కూడా కృష్ణుడు తన ధర్మాన్ని నిర్వర్తించడంలో ఏమరపాటుకు అవకాశమివ్వడు. కృష్ణుడు రాయబారిగా హస్తినకు వెళ్ళినప్పుడు ధృతరాష్ట్ర, దుర్యోధనుల దగ్గర నుండి కౌరవసభలో ఉండే సేవకుల వరకు అందరూ ఎదురేగి నమస్కరించారు. కానీ అదే కౌరవసభ నుండి తను బయటకు రావాలనుకున్నప్పుడు (అప్పటికింకా రాయబారం ప్రారంభం కూడా కాలేదు) ధృతరాష్ట్రుని అనుమతి తీసుకొని బయటకు వచ్చాడు. అలానే కురుక్షేత్ర యుద్ధంలో అన్నీ తానై పాండవులకు విజయం కట్టబెట్టిన తర్వాత కూడా అశ్వమేధపర్వంలో యాగం తర్వాత కృష్ణుడు ద్వారకకు వెళ్ళడానికి ధర్మరాజు అనుమతి కోసం రోజుల తరబడి ఎదురుచూశాడు. చివరకు ధర్మరాజు నుండి అనుమతి ఇప్పించమని అర్జునుణ్ణి వేడుకున్నాడు. ఈ రకంగా చిన్న చిన్న విషయాల దగ్గర నుండి అంటే రథం తోలడం దగ్గరనుండి రాజచక్రం తిప్పేంతవరకు ఏ పనిలో ఉంటే ఆ ధర్మాన్ని నిర్వర్తించాడు కృష్ణుడు. తను ఆచరించే ఇతరులకు బోధించాడు. అందుకే అతడు ఆచార్యుడు, జగద్గురువు.

చిన్నతనంలో అర్జునుడు తను మట్టిలో ఆడుకొని వస్తే ఆ మట్టి బట్టలతోనే అర్జునుణ్ణి ఒళ్లోకి తీసుకొని లాలించిన భీష్ముడు, ధనస్సును ఎలా పట్టుకోవాలో తెలియజెప్పిన కృపాచార్యుడు, అందులో నైపుణ్యాన్ని నేర్పించిన ద్రోణాచార్యుడు, చిన్నతనం నుండి ఒక కంచం, ఒక మంచం అన్నట్లుగా కలసి పెరిగిన అశ్వత్థామ, ఎందరో మిత్రులు, బంధువులు అందరూ ఎదుటి పక్షంలో ఉన్నారు. అర్జునుడు తను రాజ్యం కావాలనుకుంది వీళ్ళందరితో కలిసి సుఖంగా జీవిద్దామనే. అటువంటిది వాళ్ళందరినీ చంపితేనే కాని తనకు రాజ్యం వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల తమ రాజ్యమే కాదు యావత్ భూమండలాన్ని తనకిచ్చినా ఇటువంటి పాపకార్యానికి ఒడి కట్టనని భావించాడు అర్జునుడు. ఇరు పక్షాల్లో ఉన్నది పరస్పర బంధువులే కావడంవల్ల యుద్ధంలో గెలిచినా, ఓడినా రెండింటిలో పెద్దగా తేడాలేదు. దుర్యోధనుడు ఇవన్నీ ఆలోచించకుండా మూర్ఖంగా ఘోర యుద్ధానికి తెర తీశాడు. వంశ వినాశనానికీ ఒడికట్టాడు. వాడలా ప్రవర్తించినంత మాత్రాన తను కూడా మూర్ఖంగా ప్రవర్తించడం సరైంది కాదంటూ రథం పై కూలబడిపోయాడు అర్జునుడు.

కృష్ణా! భీష్మ ద్రోణాదుల్ని చంపడం ఎలా ఉచితమో చెప్పు? వాళ్ళను చంపడం ద్వారా వచ్చే రాజ్యం, సంపదా నాకు వద్దు. అంతగా అవసరమైతే భిక్షాటన చేసుకొనైనా జీవిస్తాను కానీ, వాళ్ళను నేను నొప్పించలేను. నా మనసు వశం తప్పిపోతుంది. బుద్ధి పనిచేయడం లేదు. దయచేసి

నాకు మార్గదర్శనం చెయ్యమని కృష్ణుణ్ణి ప్రార్థించాడు. ఈ రకంగా దుఃఖం వల్ల మానసిక క్షోభవల్ల, తన మీద తను పట్టు కోల్పోయి ఆయుధాన్ని వదిలి కూలబడిపోయిన అర్జునుణ్ణి చూసి కృష్ణ పరమాత్మ అర్జునా! దుఃఖించ తగని వాళ్ళను గూర్చి దుఃఖిస్తున్నావు. పైగా పెద్ద తెలిసినవాడిలా మాట్లాడుతున్నావు. నీలాంటి జగదేకవీరుడికి ఇటివంటి మనోదౌర్బల్యం ఎలా వచ్చింది. చేతగానితనాన్ని, అనవసర ఖేదాన్ని విడిచి ముందు లేవమని కృష్ణుడు ఉద్బోధించాడు.

విధి వశం చేత బతికున్నవాళ్ళను గానీ, చనిపోయిన వాళ్ళను గురించి గానీ పండితులైన వారు దుఃఖించరు. ముందు నీ మనస్సును వివేకవంతం చేసుకో. నీలో ఉన్నదుఃఖాలన్నీ నశిస్తాయని పరమాత్మ అర్జునుడికి బోధించాడు.

అర్జునా! ఈ మానవ శరీరం బాల్యం, కౌమారం, యౌవనం, ముసలితనం ఎలా పొందుతుందో అలానే మరణమనేది కూడా శరీరానికి ఒక అవస్థ మాత్రమే. మనుష్యులు చిరిగిపోయిన వస్త్రాలు విడిచి నూతన వస్త్రాలు ధరించినట్లు ఆత్మ జీర్ణమైన ఈ శరీరాన్ని వదిలి కొత్త శరీరాన్ని పొందుతుంది. ఆత్మ ఈ శరీరాన్ని వదిలి వెళ్ళినంత మాత్రాన ఆ ఆత్మ నశించదు. నశించేది శరీరం మాత్రమే. ఆత్మకు చావు పుట్టుకలుండవు. ఆత్మను ఆయుధాలు, అస్త్రాలు బాధించలేవు. ఆత్మ బాధించేది కాదు, బాధపడేది కాదు. ఆత్మ శాశ్వతమైంది. యుద్ధం ద్వారా నువ్వు సంహరించేది కేవలం అశాశ్వతమైన శరీరాన్ని మాత్రమే. అందువల్ల నువ్వు ఎవరికోసమో బాధపడాల్సిన పనిలేదు. యుద్ధంలో ఎవరైనా శరీరాన్ని విడిచిపెడితే దాన్ని కూడా సహజ పరిణామంగానే సరిపెట్టుకోవాలి. ఆత్మ నశిస్తుందన్నా, లేదా నశింపజేస్తుందన్నా అది అవివేకమేనని గుర్తించాలి. ఈ విధంగా ఎన్నో రకాలుగా అర్జునుడికి జ్ఞానబోధ చేసి అతనిలో ఉన్న కృపావేశానికి, దుఃఖానికి మూలకారణాలైన అహంకార, మమకారాల్ని తొలగించి అతణ్ణి ధర్మ(కర్తవ్య) నిర్వహణకు సన్నద్ధుణ్ణి చేశాడు కృష్ణపరమాత్మ. స్వధర్మ కర్తృత్వమే ధర్మం. అర్జునుడు క్షత్రియుడు. క్షత్రియ ధర్మం అన్యాయాన్ని ఎదుర్కోవడం, అందుకోసం అవసరమైతే యుద్ధం చెయ్యడం. ఇందులో పాపపుణ్యాల ప్రసక్తి లేదు.

మనిషి ఫలాపేక్ష లేకుండా కర్తవ్య నిర్వహణ చెయ్యాలి. అంటే కొందరు వ్యాఖ్యానించినట్లు ఫలితాన్ని ఆశించవద్దని కాదు. పని చేసేటప్పుడు నీ దృష్టి పని మీదనే ఉండాలి కానీ ఫలితం మీద కాదని దానర్థం. ఎందుకంటే ఫలితం అనేది మనిషిచేతుల్లో ఉండదు. మనిషి చేతుల్లో ఉండేది పని మాత్రమే. కాబట్టి మన చేతుల్లో ఉండేది మనం సక్రమంగా నిర్వర్తిస్తే ఫలితం వద్దన్నా వస్తుంది.

కృష్ణపరమాత్మ బోధ విని పైకి లేచిన అర్జునుడు కృష్ణా! నా మీది ప్రేమతో అత్యంత రహస్యమైన ఈ తత్త్వబోధను నాకందించావు. నా సందేహాలు, భ్రమలు కొంతవరకు తొలగిపొయ్యాయి. యోగులు నీ రూపాన్ని చూడాలని తహతహలాడుతుంటారు. అనుపమానమైన తేజస్సుతో వెలుగొందే నీ రూపం చూడాలని నాకు కోరికగా ఉంది. వీలైతే ఆ నీ రూపాన్ని నాకు చూపించి నా కన్నులకు ఆనందాన్ని కలగజెయ్యమని కృష్ణుణ్ణి కోరాడు అర్జునుడు.

పై సందర్భంలో అర్జునుడి సందేహాలు, భ్రమలు కొంతవరకే తీరాయి పుర్తిగా కాదు. దానికి కారణం అప్పటివరకు కృష్ణపరమాత్మ నుండి తాత్త్వికబోధను కేవలం విన్నాడు. అందువల్ల భ్రమలు పూర్తిగా తొలగలేదు. అతడికి కేవలం సిద్ధాంత జ్ఞానం మాత్రమే కలిగింది. అది కళ్ళ ముందు సాక్షాత్కరిస్తే మరి కొంత బుద్ధిలో కుదురుకొనే అవకాశం ఉంది. వినడం కంటే చూడడం వల్ల మరింత విశ్వాసాన్ని, జ్ఞానాన్ని పొందవచ్చు. ప్రత్యక్షజ్ఞానం, అనుభవం సిద్ధాంతాన్ని బలపరుస్తాయి. కానీ అర్జునుడున్న మానసికస్థితిలో ఆ జ్ఞానం అర్జునుడిలో తాత్కాలిక చైతన్యాన్నే తప్ప, మనసులో శాశ్వతముద్ర వేసిందా? అంటే, లేదనే సమాధానం చెప్పాల్సివస్తుంది. దానికి నిదర్శనం ముందు ముందు తెలుస్తుంది.

కృష్ణా! నాయందు దయ ఉంచి ఈ భయంకరమైన విశ్వరూపాన్ని ఉపసంహరించి నీ సహజసుందరమైన. ముగ్ధ మనోహర రూపాన్ని చూడగోరుతున్నాను. నాకు ప్రసన్నుడవుకమ్మని అర్జునుడు చేతులు జోడించి పరమాత్మను ప్రార్థించాడు. అప్పుడు అర్జునుణ్ణి చూసి కృష్ణపరమాత్మ ఈ విధంగా పలికాడు. అర్జునా! నేను ఈ లోకాలన్నింటిని నాశనం చేసే భయంకరమైన కాలస్వరూపుణ్ణి. ఈ యుద్ధానికి సిద్ధపడ్డవాళ్ళను నువ్వు చంపకున్నా బతికి బట్టకట్టగలిగేవాళ్ళు ఎవ్వరూ లేరు. వీళ్ళందరినీ నువ్వు చంపుతున్నావని భ్రమపడాల్సిన అవసరం లేదు. నువ్వు చెప్తున్న భీష్మద్రోణాదులు అందరూ చావవల్సిందే. వాస్తవానికి నేనే వీళ్ళందరినీ చంపుతున్నాను. నేను చంపిన వాళ్ళందరినీ నువ్వు చంపినట్లుగా కన్పించి విజయాన్ని పొంది రాజ్యాన్ని ఏలుకో! ఇందుకు సంబంధించిన పాపపుణ్యాలతో నీకు సంబంధం లేదు. ఇక లేచి యుద్ధాన్ని ప్రారంభించమని కృష్ణపరమాత్మ అర్జునుణ్ణి ఆదేశించాడు.

కృష్ణపరమాత్మ మాటల్ని విన్న అర్జునుడు వణుకుతూ చేతులు జోడించి నమస్కరించి గద్గద స్వరంతో ఈ విధంగా పలికాడు. కృష్ణా! ఈ విశ్వంలోని పంచభూతాలు, సూర్యచంద్రులు, అన్నీ నువ్వే. ఈ లోకంలో శాశ్వతంగా ఉండి వీటిన్నంటినీ నడిపేవాడివి నువ్వే. పరమాత్మా!

నీ అసలు తత్త్వం తెలియక యదువంశలో జన్మించిన మానవమాత్రునిగా, స్నేహితునిగా, మేనబావగా తలచి నీతో కలిసి ఆడడం, తినడం, తిరగడం, వేళాకోళం చెయ్యడం లాంటి అజ్ఞానకృత్యాలు చేశాను. దయచేసి నా తప్పులన్నింటినీ మన్నించమని అర్జునుడు వేడుకొన్నాడు.

కృష్ణా! ఇంతకు ముందు నా ఊహకు కూడా అందని నీ విశ్వరూపాన్ని దర్శించాను. కానీ నీ ఈ రూపాన్ని ఎక్కువసేపు చూడగల శక్తి నాకు లేదు. నాకు నీ తేజస్సును భరించగల సామర్థ్యం లేక బాధ కలుగుతుంది. అందువల్ల నాపై దయ ఉంచి నీ సహజ సుందరమైన శాంతస్వరూపాన్ని ధరించి నాకు ప్రసన్నుడవై ఆనందాన్ని కల్గించమని అర్జునుడు వేడుకున్నాడు.

అర్జునుడి మాటలు విని దయార్ద్రహృదయుడైన కృష్ణపరమాత్మ 'అర్జునా! అత్యంత కఠోర తపస్సు చేసిన మహర్షులు అనంతమైన భక్తిభావంతో మాత్రమే చూడగల నా ఈ దివ్యరూపాన్ని సాధారణ మానవులు దర్శింపలేరు. అటువంటి దివ్యరూప సందర్శనాన్ని నీకు అనుగ్రహించాను' అంటూ కృష్ణపరమాత్మ తన సహజ సుందరమైన శాంతస్వరూపాన్ని అర్జునుడుకి అనుగ్రహించాడు. అందుకు అర్జునుడు ఆనందంతో కృష్ణా! నేను నీ విశ్వరూపం చూసినప్పుడు కదలికను కోల్పోయి కొయ్యబారి పోయాను. ఇప్పుడు మళ్ళీ యథాస్థితికి వచ్చానని నమస్కరించాడు.

అప్పుడు కృష్ణపరమాత్మ అర్జునా! నా భక్తుడు, నాకిష్టమైన పనులు చేసేవాడు ఎల్లప్పుడూ నన్నే పొందుతాడని చెప్తూ, అనేకానేక అధ్యాత్మిక తత్త్వాల్ని, విజ్ఞానాన్ని బోధించాడు. అర్జునుడికి కలిగిన అనేక సందేహాల్ని తీర్చాడు. అతని మనసులో ఉన్న కలతని పోగొట్టాడు. సర్వోపనిషత్సారాన్ని తెలియజేసి చివరగా ఒక మహత్తర సందేశాన్ని అందించాడు. అర్జునా! అన్నింటినీ మించిన ఈ సందేశాన్ని జాగ్రత్తగా ఆలకించు. లోకంలో ఎన్నో ధర్మాలుండవచ్చు. ఆ ధర్మాలకు అనేక ప్రత్యామ్నాయాలూ ఉండవచ్చు. వాటన్నింటినీ వదిలిపెట్టి రక్షించగలిగేవాణ్ని నేనొక్కడినేనని నమ్మి నన్ను ఆశ్రయించు. నీ పాపాలన్నింటినీ పోగొట్టి నీకు ముక్తిని ప్రసాదిస్తానని అభయమిచ్చి, ఒక ప్రశ్న వేశాడు కృష్ణపరమాత్మ.

అర్జునా! నేను చెప్పిన ఈ పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని విన్నావు కదా! నీ అజ్ఞానం తొలగిపోయిందా? అని పరమాత్మ ప్రశ్నించాడు. అందుకు సమాధానంగా అర్జునుడు కృష్ణా! నా భ్రమలన్నీ తొలగిపొయ్యాయి. నీ పట్ల నాకు పరిపూర్ణ భక్తి, విశ్వాసం కలిగాయి. నీ విశ్వరూపసందర్శనం చేత నాకు జ్ఞానోదయమైంది. నువ్వు ఎలా చెప్తే అలా నడుచుకుంటానని సాష్టాంగ ప్రణామం చేసి, లేచి గాండీవాన్ని ధరించి యుద్ధానికి సిద్ధమయ్యాడు.

ఇక్కడొక ముఖ్యవిషయం గమనించాలి. భగవద్గీత కేవలం ఏకాంతభక్తికి, శరణాగతికి మాత్రమే ప్రాముఖ్యమివ్వలేదు. భగవద్గీత బోధించే వేదాంతతత్త్వం ఐహిక కర్మ విదూరం కాదు. కర్తవ్యాచరణ కొనసాగించమనే చెప్తుంది. అయితే కర్తవ్యాచరణలో అహంకార మమకారాల్ని విడిచిపెట్టమని చెప్పింది. అందువల్లనే గీతాప్రబోధం విన్న వెంటనే అర్జునుడు తన ధర్మాన్ని పాటిస్తూ గాండీవాన్ని ధరించాడే కానీ కాషాయ వస్త్రాలు ధరించి అరణ్యాలకు పోలేదు.

భగవద్గీత కర్మానుష్ఠానాన్నే సమర్థిస్తుంది తప్ప కర్మరాహిత్యాన్ని కాదు. **కర్మల్ని ఆచరిస్తూనే జ్ఞానాన్ని పొందు, జ్ఞానిగా ఉంటూ కర్మల్ని ఆచరించు.** భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో అర్జున విషాదయోగాన్ని వదిలేస్తే మిగిలిన 17 అధ్యాయాలు పూర్తిగా తత్త్వమయం, జ్ఞానమయం. మన సాధారణ జ్ఞానానికి పూర్తి భిన్నం. ఉదాహరణకు భక్తియోగాన్ని తీసుకుంటే, మనకు తెలిసిన భక్తి అరటిపండ్లు, అగరొత్తులు, కొబ్బరికాయలు, కర్పూరం, పసుపూ కుంకుమ, చివరకు తీర్థం ప్రసాదం అంతే. కానీ భగవద్గీతలోని భక్తియోగంలో మనమనుకునే ఏ ఒక్కదాని ప్రస్తావన కూడా కన్పించదు. ఆ తత్త్వం అర్థం కావాలంటే మన ఆలోచనా స్థాయిని, విధానాన్ని పెంచుకోవాలి, మార్చుకోవాలి. మనం చేస్తున్నపని అది చదువుకోవడమైనా, చదువు చెప్పడమైనా, వ్యాపారమైనా, వ్యవసాయమైనా, ఉద్యోగమైనా, ఊళ్లేలడమైనా, చిన్నదైనా, పెద్దదైనా చిత్తశుద్ధితో చేస్తే అది పూజే అవుతుంది. ఇది అర్థమైతే భగవద్గీత అర్థమైనట్లే. ఇక్కడొక చిన్న సంఘటనను ముచ్చటించుకుందాం!

ఒకసారి గాంధీ మహాత్ముడు చెన్నపట్నం వచ్చారు. గాంధీ మహాత్ముని సమయపాలన జగద్విదితమే. గాంధీజీ అనేక పనుల్లో తలమునకలై తీరిక లేకుండా గడుపుతున్న సమయంలో రాజాజీ వచ్చి 'బాపూజీ! నాటక ప్రదర్శనకు వెళ్దామా?' అని అడిగారు. గాంధీజీ రాజాజీ వైపు ఆశ్చర్యంగా చూశారు. గాంధీజీ దగ్గర ఉన్న చనువుకొద్దీ, గాంధీజీకి నాటకాల పట్ల ఉన్న ఆసక్తి తెలిసినవాడు కాబట్టి రాజాజీ మళ్ళీ 'అది మీ సమయాన్ని వృథా చేస్తుందని నేననుకోవడం లేదు' అన్నారు. దానికి సమాధానంగా గాంధీజీ 'సరే! నేను తొమ్మిదిన్నర వరకు మాత్రమే సమయాన్ని కేటాయించగలను, ఆ తర్వాత నేను ప్రార్థన చేసుకొని విశ్రాంతి తీసుకోవాల'ని చెప్పారు. సరిగ్గా అప్పటికి సమయం తొమ్మిదైంది. అక్కడ నుండి నాటక ప్రదర్శనశాలకు వెళ్ళడానికి ఇరవై నిమిషాలు పడుతుంది. అంటే గాంధీజీ కేవలం పది నిమిషాలు మాత్రమే నాటక ప్రదర్శనను చూస్తారన్నమాట. రాజాజీ ఒక్కక్షణం కూడా వృథా చెయ్యకుండా బయలుదేరారు.

బళ్ళారి రాఘవ గారు ప్రదర్శిస్తున్న 'భక్త కబీరు' నాటక ప్రదర్శన అది. రెండు మూడునిమిషాల్లోనే గాంధీజీ నాటకంలో లీనమైపోయారు. పది నిముషాలు పూర్తయింది. రాజాజీ గాంధీజీకి సమయాన్ని గుర్తుచేశారు. గాంధీజీ 'వెళ్దాం వెళ్దాం' అన్నారే కానీ లేవలేదు. మరో 10నిమిషాలు.. 20నిమిషాలు.... 40నిమిషాలు...... గాంధీజీ నాటకంలో లీనమై ఉన్నారు. చివరకు రాజాజీ తప్పదన్నట్లుగా 'బాపూజీ! మీ ప్రార్థనకు సమయం మించిపోతుంది' అన్నారు. అప్పుడు గాంధీజీ చెప్పిన సమాధానం భగవద్గీతా సారం. 'రాజాజీ! ప్రస్తుతం నేను చేస్తున్నదదే కదా!' అన్నారు. గీతాసారాన్ని ఒంట బట్టించుకున్నవాడు కాబట్టే స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపినా, నాటక ప్రదర్శన చూస్తున్నా వాటిని కూడా భగవత్సేవగానే , పూజగానే భావించగలిగాడు. కాబట్టే అతడు లోకానికి మహాత్ముడయ్యాడు.

అన్వయించుకోగలిగితే జిల్లెళ్ళమూడి అమ్మ చెప్పినట్లు 'అంతా అదే'. ఆ అన్వయమే లేకపోతే అజ్ఞానమనే అంధకారంలో అంతా ఏకనలుపే. నిద్రపోతున్న రోగిని బలవంతంగా లేపి నిద్రమాత్ర ఇచ్చే నర్సుది ఎంత అజ్ఞానమో, లోకోపకారం కోసం చేస్తున్న పనిని మధ్యలో వదిలి సహస్రనామం చెయ్యడానికి కూర్చోవడం కూడా నా ద ృష్టిలో అంతే అజ్ఞానం.

పైన మనం చెప్పుకున్నట్లు అర్జునవిషాదయోగం తప్పించి మిగిలిన 17 అధ్యాయాలు పూర్తిగా తత్త్వసారం. అందుకనే జగద్గురు ఆదిశంకరాచార్యస్వామి భగవద్గీతకు రాసిన శంకరభాష్యంలో అర్జునవిషాదయోగాన్ని పూర్తిగా వదిలేసి సాంఖ్యయోగం నుండి భాష్యాన్ని ప్రారంభించారు. శంకరభగవత్పాదులవారు భగవద్గీత మొత్తాన్ని మూడు భాగాలుగా భావించారు. విషాద, సాంఖ్య, కర్మ, జ్ఞాన, కర్మసన్యాస, ధ్యానయోగాల్ని ఆరింటినీ ఒక భాగంగా, విజ్ఞాన, అక్షర పరబ్రహ్మ, రాజవిద్యా రాజగుహ్య, విభూతి, విశ్వరూపసందర్శన, భక్తియోగాల్ని మరొక భాగంగా, క్షేత్రక్షేత్రజ్ఞవిభాగ, గుణత్రయవిభాగ, పురుషోత్తమప్రాప్తి, దైవాసురసంపద్విభాగ, శ్రద్ధాత్రయవిభాగ, మోక్షసన్యాసయోగాల్ని ఇంకొక భాగంగా భావించి చెప్పారు.

పై మూడు విభాగాలకు వేదవాక్యమైన "తత్త్వమసి"ని అన్వయించి చెప్పారు. 1నుండి 6వరకు ఉన్న మొదటి విభాగం 'త్వం' అనే పదార్థాన్ని వర్ణించి చెప్తుంది. అంటే నువ్వెవరు? అనే విషయాన్ని బోధిస్తుంది. "దేహినోస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా" మొదలైనవి మనశరీరం, మనబుద్ధి, మన మనస్సు, అసలు మనమేంటో చెప్తుంది. తర్వాత 6 అధ్యాయాలు విజ్ఞానం నుండి భక్తియోగం వరకు 'తత్'పదార్థాన్ని విశదీకరిస్తాయి. ఇందులో భాగంగానే

విశ్వరూపసందర్శనం ద్వారా భగవంతుడంటే ఏమిటో, ఆత్మ అంటే ఏమిటో వివరిస్తుంది. ఆ తర్వాత ఉన్న క్షేత్రక్షేత్రజ్ఞవిభాగం నుండి మోక్షసన్యాసయోగం వరకు ఉన్న చివరి విభాగం 'అసి' అన్నదాన్ని వివరిస్తుంది. 'అసి' అనే ఈ క్రియాపదానికి 'అవుతున్నావు' అని అర్థం. త్వం నువ్వు, తత్ అది, అసి అవుతున్నవు. అంటే జీవుడిగా ఉన్న నువ్వు దేవుడిగా మారడానికి మార్గాన్ని చూపుతుంది భగవద్గీత.

ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా అరటిపండ్లు, అగరొత్తుల స్థాయిలోనే ఉండిపోతే భగవద్గీత పూజామందిరంలో 'కాష్ఠ్య కుడ్యాస్మ సన్నిభాః' అన్నట్లు ఒక పుస్తకం లాగానే మిగిలిపోతుంది, మనం మన లాగానే మిగిలిపోతాం. అలా కాకుండా ఉండాలంటే భగవద్గీతను చదవాలి. చదివి అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యాలి.

పూజామందిరంలోనే చదవాలి, స్నానం చేసే చదవాలి, ఆరు గంటలకే చదవాలి, అరటిపండ్లు పెట్టే చదవాలి లాంటి తడిబట్ట–మడిబట్ట కార్యక్రమాల్ని పక్కన పెట్టి, పడకగదిలో చదివినా, ప్రయాణంలో చదివినా తత్త్వం అర్థం కావడం ముఖ్యం. అలా అని పూజాగదిని, స్నానాదికాల్ని తక్కువ చెయ్యడం నా ఉద్దేశ్యం కాదు. ఎంత నిష్ఠగా చదువుతున్నామని కాకుండా, ఎంత శ్రద్ధగా చదువుతున్నామనేది ముఖ్యమని చెప్పడం నా ఉద్దేశ్యం. "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం" అని కదా పరమాత్మ ఉపదేశం.

సరే! కాసేపు విషయాన్ని తాత్త్వికం వైపు నుండి సాహిత్యం వైపు మళ్ళిద్దాం. ఈ వ్యాసంలో భగవద్గీతలో మొదటిదైన అర్జున విషాదయోగాన్ని తప్పించి మిగిలిన 17 అధ్యాయాలు పూర్తిగా తత్త్వమయమైనవని చెప్తూనే అందులోని తాత్త్వికాంశాల్ని కేవల రేఖామాత్రంగానే స్పృశించడం జరిగింది. దానికున్న ప్రధానకారణం ఈ వ్యాసానికి ఆధారంగా తీసుకున్న గ్రంథం శ్రీమదాంధ్ర మహాభారతం. అందులో తిక్కన మహాకవి స్పృశించిన భగవద్గీతా భాగాన్ని విపులంగా చర్చించడం జరిగింది. ఇప్పుడు తిక్కన మహాకవి అంత తక్కువ ఎందుకు స్వీకరించాడనేది ప్రశ్న? దాని గురించి చర్చించుకుందాం!

తిక్కన మహాకవి సంస్కృత భారతం నుండి ఎంత స్వీకరించాడనేది ముందుగా చర్చించి, ఎందుకు అంతే స్వీకరించాడనేది తర్వాత చెప్పుకుందాం! సంస్కృత భారతంలోని భగవద్గీతలో ఉన్న 18 అధ్యాయాల్లో ఉన్న మొత్తం శ్లోకాల సంఖ్య దాదాపు 700. అందులో సంజయుడు, ధృతరాష్ట్రుడు, అర్జునుడు మాట్లాడినవి పోగా పరమాత్మ బోధించనవి సుమారు 574.

ఇందులో పరమాత్మ ప్రధానంగా కర్మ, జ్ఞాన, భక్తి మార్గాలన్నింటినీ ప్రబోధించాడు. వ్యాస విరచిత భగవద్గీత నుండి తిక్కన మహాకవి స్వీకరించిన శ్లోకాలు కేవలం 100 లోపు మాత్రమే. అవి కూడా ప్రథమ, ద్వితీయ, ఏకాదశ అధ్యాయాల నుండి మాత్రమే. ఒకటీ అరా 18వ అధ్యాయం నుండి తీసుకున్నాడు. మొదటిదైన అర్జున విషాదయోగం నుండి 40 శ్లోకాలు, రెండవదైన సాంఖ్యయోగం నుండి 14, పదకొండవదైన విశ్వరూప సందర్శనయోగం నుండి 39 శ్లోకాలు, చివరదైన మోక్షసన్యాసయోగం నుండి ఒకటో, రెండో స్వీకరించాడు.

మొత్తం మీద భగవద్గీతలో 700 శ్లోకాలుంటే తిక్కన మహాకవి సుమారు 100 లోపు స్వీకరించి వాటిని కేవలం 60 గద్యపద్యాల్లో సంక్షిప్తీకరించాడు. 60 గద్యపద్యాల్లో కూడా దాదాపు మూడోవంతు అంటే 20 మహాభారత కథాభాగానికి సంబంధించినవే. తత్త్వబోధ కేవలం 40 గద్యపద్యాలకే పరిమితమైంది. అందులో కూడా విశ్వరూప సందర్శన, ఆ సమయంలో అర్జునుడి భావన సింహభాగం. తిక్కన మహాకవి ఎంత తీసుకున్నాడనే విషయం ఇప్పటివరకు చూశాం. ఎందుకు అంతే తీసుకున్నాడనే విషయాన్ని ఇప్పుడు చూద్దాం! ఈ విషయమై స్వర్గీయులు, ఆచార్యులు శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రి గారు, శ్రీ జి.వి.సుబ్రహ్మణ్యం గార్లు విపులమైన చర్చ చేశారు.

తిక్కన మహాకవి మహాభారతాన్ని అనుసృజనం చేస్తున్నప్పుడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు పండితలోకంలో కొన్ని చర్చలకు దారితీశాయి. అందులో భీష్మపర్వంలోని భగవద్గీతానువాదం ఒకటి. మనం పైన చెప్పుకున్నట్లు తిక్కన మహాకవి కేవలం 15శాతం మాత్రమే భగవద్గీతను అనువాదం చేశారు. ఈ వ్యాస ప్రారంభంలోనే మనం చెప్పుకున్నట్లు మహాభారతానికి పంచమవేదమని పేరు రావడానికి ఉన్న ప్రధాన కారణాల్లో భగవద్గీత ఒకటి. అటువంటి భగవద్గీతను అత్యంత సంక్షిప్తీకరించడం వల్ల తెలుగుభారతానికి మూలభారతం కంటే గౌరవం తగ్గిందని కొందరు పండితులు భావించారు.

అయితే ఈ రకమైన అభిప్రాయాన్ని అంగీకరించే ముందు మనం కవిత్రయభారతాన్ని ప్రక్రియాపరమైన విమర్శదృష్టితో చూడాలి. ఈ విమర్శకోణంలో చూస్తే సంస్కృత మహాభారతం ప్రక్రియాపరంగా శాస్త్రేతిహాసం. ఆంధ్రమహాభారతం కావ్యేతిహాసప్రక్రియ. శాస్త్రేతిహాసం కంటే కావ్యేతిహాసంలో కావ్యకళాదృష్టి ఎక్కువగా ఉంటుంది. ఇంకా చెప్పాలంటే కాంతా సంహితత్వం ఉంటుంది. అందువల్ల భగవద్గీతను పూర్తిగా తత్త్వ సంబంధమైన శాస్త్రంగా భావించి తిక్కన మహాకవి సంక్షిప్తీకరించాడని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

కవిత్రయం వారు అనేక శాస్త్రవిషయాల్ని, స్తోత్రాల్ని, రాజుల చరిత్రల్ని తెలుగు చెయ్యకుండా వదిలివేసిన మాట నిజం. కవిత్రయం వారిది అనువాదం కాదు అనుసృజనమనీ, శాస్త్రం కాదు కావ్యమని తప్పించుకోవచ్చు. కానీ ఈ రకమైన విమర్శ మనకు ఆత్మసంతృప్తిని ఇవ్వవచ్చునేమో కానీ, కవిత్రయం వారి ఔన్నత్యానికి శోభనివ్వదు. శాస్త్రవిషయాల్ని, స్తోత్రాల్ని సంక్షిప్తీకరించుకునే సౌలభ్యం కవిత్రయం వారికున్న మాట నిజమే! కానీ భగవద్గీత ప్రత్యేకం. గ్రంథాంతర్భాగమైనప్పటికీ స్వతంత్ర గ్రంథ ప్రతిపత్తి పొందిన భాగం. భారతీయతకు, మహాభారతానికి తలమానికం, సారభూతం. అటువంటి భగవద్గీతను మరీ అంతగా సంక్షిప్తీకరించడంలోని సామంజస్యం ఎంత?

సరే! పై విషయాన్ని మరో కోణంలో నుండి పరిశీలిద్దాం. ఔచిత్య విచార దృష్టితో పరిశీలించినప్పుడు మనకు ఈ సమస్యకు సమాధానం దొరకవచ్చు. అన్నింటికంటే ముందుగా అసలు తిక్కన మహాకవి ఆంధ్రమహాభారతంలో భగవద్గీతను వదిలేశాడా? అన్నది మొదటిప్రశ్న. 'లేదు' అని దీనికి సమాధానం. ఎలా? అన్నది ముందు ముందు వివరిస్తాను. ఇక రెండవ ప్రశ్న. తిక్కన మహాకవి ఆంధ్రమహాభారతంలో భీష్మపర్వంలో భగవద్గీతను వదిలేశాడా?అని. 'అవును' అని దీనికి సమాధానం. ఇప్పుడు వచ్చే ప్రధానమైన ప్రశ్న 'ఎందుకు?' అని. దానికి సమాధానం ఇది!

భగవద్గీతలోని కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగం ఇంకా ఇంకా అనేక తాత్త్విక విషయాల్ని పక్కనపెడితే భగవద్గీత ఆవిర్భావానికి ప్రధాన కారణం అర్జునుడి యుద్ధ వైముఖ్యం, ఇంకా చెప్పాలంటే కర్తవ్య పరాన్ముఖత. దాన్ని తొలగించి అర్జునుణ్ణి కర్తవ్యోన్ముఖుణ్ణి చెయ్యడం భగవద్గీత ఉద్దేశ్యం. దీనికోసం అనేకానేక విషయాల్ని, మార్గాల్ని, పరమాత్మ అర్జునుడికి బోధించాడు. అవేవీ అర్జునుడి బుద్ధికెక్కినట్లు పరమాత్మకు అనిపించలేదు. అందుకనే విశ్వరూపాన్ని చూపాడు. పరమాత్మ విశ్వరూపాన్ని చూసిన తర్వాత అర్జునుడికి జ్ఞానం కలిగిందో లేదో తెలీదు కానీ, భయభక్తులు మాత్రం కలిగాయి.

ఏదైనా ఒకపనిని  చెయ్యాలంటే, దాన్ని ఎందుకు చెయ్యాలి? అన్న జ్ఞానమైనా ఉండాలి, లేదా చెయ్యకపోతే కుదరదన్న భయమైనా ఉండాలి. ఇక్కడ అర్జునుడికి కలిగింది రెండోదే. ఇందులో అర్జునుడి తప్పు కూడా లేదు. అప్పుడు అర్జునుడి చుట్టూ ఉన్న పరిస్థితులు, అర్జునుడి మానసికస్థితి దానికి దోహదం చేశాయి. ఏం చెయ్యాలో అర్థం కాలేదు. అందుకనే "నహి ప్రజానామి తవ ప్రవృత్తిమ్"( భగవద్గీత11-31) అని 'నీ ఉద్దేశ్యం ఏమిటో నాకర్థం కావట్లేదు.

ఏం చెయ్యమంటావో నువ్వే చెప్పు'మని నిర్ణయాన్ని పరమాత్మకు వదిలేశాడు. వెంటనే పరమాత్మ "ఉత్తిష్ఠ! యశో లభస్వ జిత్వా శత్రూన్"( భగవద్గీత11-33) 'లే! శత్రువుల్ని జయించి కీర్తిని పొందు!' అని ఆదేశించాడు. ఒక రకంగా హెచ్చరించాడు.

పై విశ్లేషణ వల్ల తెలియవచ్చే పిండితార్థం ఏమిటంటే అర్జునుడు కర్తవ్యోన్ముఖుడు కావడానికి మూలమైంది విశ్వరూప సందర్శన యోగం. మిగిలినదంతా అర్జునుడి తలలోకి కాకుండా, తలమీద నుంచి వెళ్ళిపోయింది. అందువల్ల కావ్యేతిహాస ప్రక్రియైన ఆంధ్ర మహాభారతంలో తిక్కన మహాకవి సందర్భశుద్ధిని అనుసరించి ఏది ప్రధానమైందో దాన్నే స్వీకరించాడు. తక్కిన బోధ విలువైనదప్పటికీ ఈ సందర్భంలో వ్యర్థమై పోయింది కాబట్టి, కావ్య ఔచిత్యాన్ని పాటిస్తూ తిక్కన మహాకవి స్వీకరించలేదు.

ఇక్కడ మరి రెండు ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. అందులో మొదటి ప్రశ్న. అర్జునుడికి తత్త్వం అర్థం కాలేదని చెప్పడానికి నీకున్న అర్హత ఏంటి? నీ పరిజ్ఞానమెంత? దీనికి సమాధానం ఇది. నిజానికి అర్జునుడికి తత్త్వం అర్థం కాలేదని చెప్పేటంత అర్హత కానీ, పరిజ్ఞానం కానీ నాకు లేదు. కానీ ఆ విషయాన్ని అర్జునుడే అంగీకరించాడు.

"అనికిఁ దొడంగునప్పుడు మదాత్మ కలంగిన, కొన్ని తత్త్వబో
ధన మహనీయ వాక్యములుదాత్త కృపం దగ నీవు సెప్పితే
మనమున వాని యర్థములు మాధవ! నిల్పగఁ జాలనైతి....."(అశ్వమేధ.153)

మాధవా! అప్పుడు నువ్వు చాల గొప్ప విషయాలు చెప్పావు కానీ నా మనసులో వాటి అర్థాలు నిలుపుకోలేకపోయాను. దయచేసి మళ్ళీ చెప్పమని అడిగాడు.

ఇక రెండవ ప్రశ్న. తిక్కన మహాకవి భగవద్గీతను సంక్షిప్తీకరించడానికి ఇచ్చిన సమాధానం సంతృప్తికరమే కానీ, అత్యంత మహనీయవాక్యాల్ని, తాత్త్విక విషయాల్ని కోల్పోయాం కదా! మరి దాని సంగతేంటి? దీనికి సమాధానం 'ఆ మహనీయ వాక్యాల్ని కోల్పోలేదు' అని. ఎలా? అంటే దానికి సమాధానమిది. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ బోధించిన అనేకానేక ఉన్నత తాత్త్విక విషయాల్ని శాంతి, అనుశాసనిక, అశ్వమేధ పర్వాల్లో అడుగడుగునా, తక్కిన పర్వాల్లో అక్కడక్కడా వివరించి చెప్పారు కవిత్రయం. సంస్కృత మహాభారతంలో భగవద్గీత అనేది అత్యంత అందమైన పూలమొక్కలతో నిండిన నర్సరీ లాంటిది. ఆ అందమైన పూలమొక్కల్ని నగరంలోని ప్రతి ఇంటికి పంచి, నగరాన్ని పూలవనంగా మార్చినట్లు ఆంధ్రమహాభారతాన్ని దిద్దితీర్చారు కవిత్రయం. అందువల్ల భగవద్గీతలోని ఆ మహనీయవాక్యాల్ని ఆంధ్రమహాభారతంలో కోల్పోయామని చింతించాల్సిన అవసరం లేదు. మచ్చుకు ఒకట్రెండు ఉదాహరణలు చూద్దాం!

“విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవి హస్తినే
శునిచైవ స్వపాకే చ పండితాః సమదర్శినః”(భగవద్గీత–5–18)

“వినయము విద్యయుం గలుగు విప్రుని యందును గోవునందు నొ
ప్పు నెరయు హస్తియందు నొక పోకకు(బోవని కుక్కయందు దా
ని నడచి తెచ్చి వండి తిను నీచమాలని యందు తుల్య ద
ర్శనము తదంతరాత్ముని నిరంజనునిం గనునట్టి పండితుల్ ”

“సర్వతః పాణిపదం” (గీత–13–14) “కలయంగ నెల్లయెడలం దలలును .........”
“యదృచ్ఛా లాభ సంతుష్టో” (గీత–4–22) “అనఘ! సుఖదుఃఖములు వచ్చినప్పుడు ...”
“శ్రేయాన్ స్వధర్మో విగుణః” (గీత–3–35) “ఒప్పకున్నను నాత్మ కులోక్త కర్మమూర్ధ్వగతి చేర్చు.......”
ఈ విధంగా ప్రత్యక్షంగా కొన్నింటిని, పరోక్షంగా మరెన్నింటిలోనో గీతాసారాన్ని ఆంధ్ర మహాభారతంలో గమనించవచ్చు.

భగవద్గీతలోని చిట్టచివరి శ్లోకం–

“యత్ర యోగీశ్వర కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ విజయోర్భూతిః ధృవానీతిర్మతిర్మమ”

ఎక్కడ యోగీశ్వరుడైన కృష్ణుడు, ధనుర్ధారి అయిన అర్జునుడు (ధనుస్సు వదిలిపెట్టిన అర్జునుడు కాదు) ఉంటారో అక్కడ విజయం, నీతి ఉంటుంది. ఇక్కడ యోగీశ్వరుడైన కృష్ణుడు అంటే దేవుడు, ధనుర్ధారి అయిన అర్జునుడు అంటే కర్తవ్య నిష్ఠాగరిష్టుడైన జీవుడు, వీళ్ళిద్దరూ ఉంటే విజయం తథ్యం అని అర్థం. అంటే కృష్ణుడు దైవానుగ్రహానికి, అర్జునుడు మానవప్రయత్నానికి ప్రతీకలు.

మానవ ప్రయత్నం + దైవానుగ్రహం = విజయం.

ఇదే భగవద్గీతా సారం

ఉపయుక్త గ్రంథసూచి:

భగవద్గీత– వ్యాస భగవానులు
శ్రీమదాంధ్ర మహాభారతం – పూజ్య కవిత్రయం
మహాభారతంలో గీతలు – డా. ఎస్.ఎల్.వి.ఉమామహేశ్వరరావు

# करण-सम्प्रदान-अपादानानां तद्धितप्रदर्शनम्

डा. यस् वि बि के वि गुप्ता

डा. यस्. यल्. नरसिंहम्

Mobile No: +919441788551

E Mail: *svbkvgupta@gmail.com*

तिङ्प्रत्ययस्य कर्तृकर्मार्थबोधकत्वशक्तिः यथा अस्ति, तथा करणादि-कारकबोधकत्वशक्तिः नास्ति। तादृशशक्तिःकृत्प्रत्ययानामेव अस्ति, 'कृत्यल्युटो बहुलम् (पा.सू.3-3-113), करणाधिकरणयोश्च (पा.सू.3-3-117)इत्यादिभिः केषाञ्चित् कृत्प्रत्ययानां तच्छक्तिबोधनात् । अतः तद्धितविधायकेषु येषाम् अर्थः कारणार्थककृत्प्रत्ययान्तैः निर्दिश्यते, ते प्रत्ययाः करणार्थकतद्धिताः इति भावनीयम् ।

**यथा -**

'तस्य व्याख्यान इति च व्याख्यातव्यनाम्नः (पा.सू.4-3-66)'इति सूत्रे तद्धितार्थः'व्याख्यान' इति पदेन निर्दिष्टः । स च करणल्युडन्तः । अत एव काशिकायां व्याख्यानशब्दस्य 'व्याख्यायते अनेन' इति विवरणं दत्तम्[1] ।

**अतश्च-**

सुपां व्याख्यानः = सौपःग्रन्थः = सुप्प्रत्ययकर्मकव्याख्यानकरणभूतः

तिङां व्याख्यानः = तैङः ग्रन्थः = तिङ्प्रत्ययकर्मकव्याख्यानकरणभूतः

कृतां व्याख्यानः = कार्तः ग्रन्थः= कृत्प्रत्ययकर्मकव्याख्यानकरणभूतः

इत्यादौ अण्रूपतद्धितः करणार्थकः । एवम्-

शङ्का हननी = यातव्या

रक्षसां हननी = रक्षस्या

---

[1]का.वृ. तृ.भा. पृ 659

इत्यत्र रक्षो-यातुशब्दाभ्यां यत्प्रत्ययविधायके'रक्षो-यातुभ्यां हननी (पा.सू.4-4-121)'इति सूत्रे तद्धितार्थः 'हननी' इति करणल्युडन्तेन निर्दिष्टः । अत एव काशिकायां 'हननी' पदस्य 'हन्यते अनया' इति विवरणं दत्तम्[2] । ततश्च यातु-रक्षः 'कर्मकहननसाधनभूता' इत्यादिरीत्या अर्थबोधः भवति ।

एवम् एकादशानां पूरणः = एकादशः इत्यादौ 'डट्' प्रभृतिप्रत्ययविधायकेषु 'तस्य' पूरणे डट् (पा.सू. 5-2-48), द्वेस्तीयः (पा.सू. 5-2-54)'इत्यादिसूत्रेषु तद्धितार्थः 'पूरण 'इति करणल्युडन्तेन निर्दिष्टः । अत एव 'पूर्यते अनेन इति =पूरणम्, येन, सङ्ख्या (=सङ्ख्यानम्) पूर्यते (= सम्पद्यते) सः तस्याः पूरणः'इत्युक्तं काशिकायाम्[3]। ततश्च 'एकादश' इत्यादिभ्यः 'एकादशत्वसङ्ख्यासम्पत्तिसाधनभूतः' इत्यादिरीत्या बोधः भवति ।

एवं घटस्य भावः = घटत्वम्, घटता इत्यादौ 'त्व-तल्'प्रत्ययविधायकेषु 'तस्य भावस्त्वतलौ (पा.सू.5-1-119)'इत्यादिसूत्रेषु तद्धितार्थबोधनाय निर्दिष्टः 'भाव' शब्दः करणघञन्तः । अत एव 'भवन्ति= अर्थबोधनाय प्रवर्तन्ते अनेन इति भावः इति करणे घञ्'इत्युक्तम् 'तस्य भावस्त्वतलौ (पा.सू.5-1-119)'इति सूत्रे इहच्छेखरे[4]।

'घटस्य भावः'इत्यादिविग्रहेषु घटादिशब्दाः शब्दपराः, न त्वर्थपराः ततश्च घटादिशब्दकर्तृकप्रवृत्तिकरणम् (निमित्तं जात्यादिः) इति बोधः । एवं पूर्वोक्तसूत्रविहित- प्रत्ययान्तस्थले करणविशेष्यकबोधजननात् ते प्रत्ययाः करणार्थकाः इति सम्भाव्यन्ते ।

## सम्प्रदानार्थकतद्धितप्रदर्शनम्

येषाम् अर्थः सूत्रेषु सम्प्रदानार्थकप्रत्ययान्तेन निर्दिश्यते, ते सम्प्रदानार्थकाः तद्धिताः । अत्र अयं विशेषः- कर्त्रर्थकतद्धितस्थले तद्धितार्थः तिङन्तेन, कृदन्तेन, तृतीयान्तेन इदंशब्देन च त्रेधा निर्दिष्टः । कर्मार्थकतद्धितस्थले तिङन्तेन कृदन्तेनेति द्वेधा एव । करणार्थकतद्धितस्थले केवलं कृदन्तेन । सम्प्रदानार्थकतद्धितस्थले तु केवलं चतुर्थ्यन्तेन इदंशब्देन- इति । ततश्च येषु सूत्रेषु चतुर्थ्यन्त इदंशब्दः साक्षात् अनुवृत्तिद्वारेण वा निर्दिष्टः तत्सूत्रविहिताः सम्प्रदानार्थक-तद्धितप्रत्ययाः - इति सम्भावयितुं शक्यते।

'अग्रे भोजनं नियुक्तं दीयते अस्मै = आग्रभोजनिकः' इत्यादौ अणादिविधायकेषु 'तदस्मै दीयते नियुक्तम्[5](पा.सू.4-4-66)इत्यादिसूत्रेषु तद्धितार्थः 'अस्मै'इति चतुर्थ्यन्तेन निर्दिष्टः ।

---

[2]काशिका वृत्तिः. तृ.भा. पृ 797

[3]काशिका वृत्तिः तृ.भा. पृ 170

[4]बृ.श.शे. पृ 1433.

पञ्च वृद्धिः दीयते अस्मिन्/ अस्मै

पञ्च आयः दीयते अस्मिन् / अस्मै

पञ्च लाभः दीयते अस्मिन् / अस्मै

पञ्च शुल्कः दीयते अस्मिन् / अस्मै

पञ्च उपदा दीयते अस्मिन् / अस्मै

-इत्यादौ 'कन्' प्रत्ययविधायके 'तदस्मिन् वृद्ध्यायलाभशुल्कोपदा दीयते (पा.सू.5-1-47)इति सूत्रे यद्यपि तद्धितार्थः'अस्मिन्' इति सप्तम्यन्तेन निर्दिष्टः तथापि 'चतुर्थ्यर्थ उपसंख्यानम् (पा.वा)' इति तत्सूत्रवार्त्तिकबलात् **अस्मै** इति चतुर्थ्यन्तवाच्यतद्धितार्थतया स्वीकृतः ।

एवं 'मोदकः ( = मोदकभक्षणं), हितम् अस्मै = मौदकिकः इत्यादौ ठक् प्रत्ययविधायके 'हितं भक्षाः (पा.सू.4-4-65)' इति सूत्रे,'तदस्य पण्यम् (पा.सू.4-4-65)' इति सूत्रात् 'तदस्य' इत्यनुवर्तनेन तद्धितार्थः 'अस्य'इति षष्ठ्यन्तेन निर्दिष्ट इव भाति, तथापि 'हित' शब्दयोगे चतुर्थ्याः न्याय्यत्वात् अनुवृत्तस्य 'अस्य' इत्यस्य चतुर्थ्यन्ततया परिणामः ऊह्यते । अत एव तत्र काशिकायाम्-'ननु हितयोगे चतुर्थ्या भवितव्यम् तत्र कथं षष्ठ्यर्थे प्रत्ययो विधीयते ? एवं तर्हि सामार्थ्यात् विभक्तिविपरिणामो भविष्यति । अपूपभक्षणं हितम् अस्मै = आपूपिकः' इत्युक्तम्[6] ।

एवं पूर्वोक्तस्थले तद्धितानां सम्प्रदानमुख्यविशेष्यकबोधजनकत्वात् सम्प्रदानार्थकत्वमिति सम्भाव्यते । यदि हितयोगे चतुर्थी न सम्प्रदानार्थिका किं तु उपपदविभक्तिरेव इत्युच्यते, तर्हि ततोऽन्यदेव पूर्वप्रदर्शितं सम्प्रदानार्थकतद्धितस्य उदाहरणम् ।

## अपादानार्थकतद्धितप्रदर्शनम्

येषाम् अर्थः सूत्रेषु अपादानार्थकप्रत्ययान्तेन निर्दिश्यते, ते अपादानार्थकतद्धिताः इति सम्भाव्यन्ते । 'शेते (पा.सू.4-2-92)' इति सूत्रव्याख्याने प्रक्रियासर्वस्वे- 'श्रृङ्गारे =(शङ्गारप्रकाशे) तु अणोऽन्येऽपि प्रत्ययाः उक्तादन्यत्रार्थे दर्शिताः-

अग्निः पतति अस्मात् = आग्नेयः ग्रावा

---

[5]सिद्धान्तकौमुद्यां तु **तदस्मै दीयते नियतम्** इति निर्दिष्टम् अस्ति । तदनुसारेण तु **अग्रभोजनं नियतं दीयते अस्मै**इत्येवम् अर्थः प्रदर्शनीयः ।

[66]काशिका वृत्तिः. तृ.भा. पृ 769.

नद्यः स्यन्दन्ते अस्मात् = नादेयः शैलः

कुक्षिं रक्षन्ति अस्मात् = कौक्षेयकः (कृपाणः) इति[7] - इत्युक्तम् ।

'शेते (पा.सू.4-2-92)' इति सूत्रम् अपत्यादिचतुर्थ्यर्थभिन्नार्थे सामान्याकारेण 'अण्' प्रत्ययविधायकम् इत्यभ्युपगतं काशिकाकारादिभिः, शङ्गारप्रकाशकारस्तु- अण् अतिरिक्त- प्रत्ययविधायकत्वमपि स्वीकृतवान्[8]।तेन 'आग्नेय' इत्यादीनाम् अपादानार्थकत्वं सिध्यति ।

**किञ्च-**

मुद्गानां भवनं क्षेत्रम् = मौद्गीनम्

व्रीहीणां भवनं क्षेत्रम् = व्रैहेयम्

यवानां भवनं क्षेत्रम् = यव्यम्

--इत्यादौ खञादिप्रत्ययविधायकेषु 'धान्यानां भवने क्षेत्रे खञ्(पा.सू.5-2-1)' इत्यादिसूत्रेषु प्रत्ययार्थबोधकतया निर्दिष्टं भवनपदम् अपादानप्रत्ययान्तम् इति सम्भाव्य शृङ्गारप्रकाशे –

मुद्गाः भवन्ति अस्मात् = मौद्गीनं क्षेत्रम्

व्रीहयो भवन्ति अस्मात् = व्रैहेयम् क्षेत्रम्

-इति मौद्गीन-व्रैहेयपदव्युत्पत्तिर्दर्शिता[9]।

परन्तु भवनपदस्य अपादानार्थकप्रत्ययान्तत्वस्वीकारे 'कृत्यल्युटो बहुलम् (पा.सू.3-3-113)इति सूत्रं विना अन्यत्सहायकं नास्तीत्याभाति ।अत एव काशिकादौ- 'भवन्ति= जायन्ते, अस्मिन् इति भवनम्' इत्याधिकरणव्युत्पत्तिरेव दर्शिता ।

यदि शृङ्गारप्रकशप्रदर्शितरीत्या आग्नेयः ग्रावा, नादेयःशैलः कौक्षेयकः कृपाणः, मौद्गीनं क्षेत्रम्, व्रैहेयम् क्षेत्रम् इत्यादीनाम् अर्थः अभ्युपगम्यते, तदातत्प्रत्ययाः अपादानार्थकतद्धितप्रत्ययाः भवन्ति, अपादानविशेष्यकबोधजनकत्वात् । एतादृशेभ्यः भिन्नाः अपादानार्थकाः तद्धिताः प्रायेण पाणिनिना नोक्ताःएवइति सम्भाव्यते।

## <u>उपयुक्तग्रन्थसूचि</u> -

1. जानकीप्रसादद्विवेदी, 1975, कातन्त्रव्याकरणविमर्शः, वाराणसी, संपूर्णानन्दसंस्कृत विश्वविद्यालयः।

---

[7]प्रक्रिया सर्वस्वः. तृ.भा. पृ 62, 63.

[8]शृ. प्र. द्वि.प्र पृ 88.

[9]शृ. प्र. द्वि.प्र पृ 88.

2. नागेशभट्टः, 1938, लघुशब्देन्दुशेखरः, वाराणसी, चौकाम्बा संस्कृतकार्यालयः।

3. नागेशभट्टः, 1960, बृहच्छब्देन्दुशेरवरः, वाराणसी, वारनाशीय संस्कृत विश्वविद्यालयः।

4. नागेशभट्टः, 1962, परिभाषेन्दुशेखरः, पूणे, भन्डार्कर ओरियन्टल् रीसर्च इन्स्टिट्यूट्।

5. पाणिनिः, 1937, अष्टाध्यायी सूत्रपाठः, मद्रास्, बालमनोरमा प्रेस्, मैलापूर।

6. भर्तृहरिः, 1983, वाक्यपदीयम्, दिल्ली, मोतीलाल् बनारसीदास् जवहर् नगर्।

7. भट्टोजीदीक्षितः, 1939, प्रौढमनोरमा, वाराणसी, बेनारस् हिन्दू विश्वविद्यालयः।

8. भट्टोजीदीक्षितः, 2006, वैयाकरणसिद्धान्तकौमुदी, दिल्ली, मोतीलाल् बनारसीदास्।

9. यम् यम् नरसिंहाचार्या, 1973-1983, महाभाष्यप्रदीपव्याख्यानानि, पाण्डिच्चेरी, फेन्चू इन्स्टिट्यूट्।

10. वामन-जयादित्यौ, 2008, काशिका, हैदराबाद्, संस्कृतपरिषत् ग्रन्थवली, उस्मानिया विश्वविद्यालयः।

# अलंकारशास्त्रे उपयुक्ताः लौकिकन्यायः

**आवुल प्रियांका**
**Mobile No: +919489139658**
**E Mail:** ***priyanka.avula@ifpindia.org.***

## प्रस्तावना:

संस्कृतवाङ्मये न्यायानां विनियोगस्सर्वत्र दृश्यते। रामायणादि काव्येषु, पुराणादिषु, शास्त्रेषु चान्यान्यरचरीतिषु सर्वत्रापि न्यायाः यथावसरं प्रयुक्ताः। स्थूलतया न्यायाः द्विप्रकारकाः। लौकिकन्यायः, शास्त्रीयन्यायः। अत्र लोकमात्रप्रयुक्ता लौकिकन्यायः, शास्त्रमात्रप्रयुक्ताः शास्त्रीयन्याया इति। लोकव्यवहारे लब्धान् काञ्चनानुभवानाधारीकृत्योत्पन्नाः न्यायाः लौकिकन्याया इति, शास्त्रपरिभाषामनुसृत्य निबध्दाः शास्त्रीयन्याया इति च कथ्यते। एवं प्रसिध्दिं, प्रयोजनं चानुसृत्यैवात्र न्यायेषु लौकिक, शास्त्रीयरूपेण विभागः कृतः। अलङ्कारशास्त्रेपि लौकिकन्यायाः शास्त्रेषु तत्तद्विषयसमर्थने, विवरणाय लौकिकन्यायानां आश्रितवन्तः। शास्त्रवेत्तारः बहुविधप्रयोजनानि मनसि विचिन्त्यैव न्यायानाश्रयन्ते। आलंकारिकाः काव्यप्रकाश ग्रन्थस्य अलंकारेषु न्यायस्य विनियोगः कृतः केषाञ्चनालङ्काराणा सुलभतया लक्षणसमन्वयार्थं आलंकारिकाः बहवो न्याया अलङ्कार शास्त्रे स्वीक्रियन्ते।

## लौकिकन्यायपरिचयः

लोके शास्त्रेषु च स्वाभिप्रायसमर्थनार्थं, वक्तव्यांशं विशदीकर्तुं च ग्रन्थकर्तृभिस्तथा शास्त्रकारैश्च बहुविधदृष्टान्ताः परिकल्प्यन्ते। ते च दृष्टान्ताः कदाचित् लोकोक्तिरूपेण, सुभाषितरूपेण, कथारूपेण, बहुविधान्यरूपैश्च दृश्यन्ते।। अत्र लोकोक्तेरेवैकः प्रकारो लौकिकन्यायः। संस्कृतवाङ्मये लौकिकन्यायानांमत्यन्तप्राचुर्यं वर्तते। ग्रन्थकारेषु शास्त्रकारेषु च बहवः ग्रन्थग्रथनसमये, शास्त्ररचनावसरे च लौकिकन्यायान् प्राकरणिकौचित्यमनुसृत्य सुलभबोधनार्थमाश्रयन्ते।। लौकिकन्यायानां लक्षणप्रयोजनैतिहासिक चित्राणादिविचारात् पूर्वमस्य शब्दस्य शाब्दिकार्थिकस्वरूपनिरूपणायात्र प्रयत्यते।

लौकिकन्याय इति शब्दो विशेषणपूर्वपदकर्मधारयसमासः। अत्र पदद्वयमस्ति लौकिक इति,न्याय इति।।लोके विदितः प्रसिध्दः हितः, लोकं वेत्ति वा लैकिकः। "लोकृ दर्शने" इति धातोः "लोकृ भाषाया" मित्यस्माद्वा "लोक्यते असा" वित्यर्थे लोक शब्दो निष्पाद्यते। अयं भुवने,दर्शने,जन्चार्थे विद्यते।।लोके विदितः इत्यर्थे "लोकलर्वलोकाठ्ठञ्" इति ठञि लौकिकः। लोकव्यबहारप्रसिध्द इत्यर्थः। अथवा भवार्थे "अध्यात्मादेः ठञिष्यते"(वा) इति ठञि लौकिकः प्रसिध्द इत्यर्थः। लोकाय हित इत्यर्थे च णिक प्रत्ययनिष्पन्न इति मुग्धबोध व्याकरणम्। एवञ्च लोकिकशब्दस्य लोकप्रसिध्द इत्यर्थः फलति।

**निरूक्तिः**

**न्यायः नयः, नीतौ,नीतिसाधन ,उपाय ,यछार्थज्ञान,निर्णय,जयोपाय,युक्तिः**[10]

**प्रमाणानुग्रहकस्तकौ न्यायः। निश्चितमीयते निर्णीयतेऽनेन इति न्यायः।**[11]

**यथा–नियमेणईषतेइतिन्यायः युक्तम्, औपयिकम्,लभ्यम्, भजमानम्,अभिनीतम्,कल्पनम्,विद्यौ,ताच्छील्ये,आमर्षणे च।**[12]

अयं न्याय निर्वचनः सर्.मोनियर् विलियम्स ग्रन्थस्य स्वीकृतवान्।

लोकव्यवहारे, वेद, इतिहासपुराणादिषु, शस्त्रेषु, स्मृतिषु, वेदान्तेषु, काव्यनाटकादिषु, सर्वस्मिन् वाङ्मये विषयसमर्थनार्थमिप्राय लौकिकन्यायान् आश्रितवन्तः। आलंकारिकाः अलंकारशास्त्रेपि केषांचिदलङ्काराणां न्यायमूलत्वं विद्यते।खलोकपोत न्याय स्समुच्चयालङ्कार, काकतालीयन्याय स्समाध्यलंकार, दण्डापूपन्यायः काव्यार्थापत्त्यलङ्कार एव मेव बहवो न्याया अलङ्कार शास्त्रे स्वीक्रियते।

## लौकिकन्यायनामैतिहासिकचित्रणम्

- **बृहदारण्यकोपनिषदि** अस्मलोष्चन्यायः प्रथमतो वेदेष्येव दृश्यते।पदार्थयोर्विषमता सध्द्येऽयं न्यायः प्रयुज्यते। लोष्ठस्य तुलाद्यपोक्षया काठिनयेपि अस्मापेक्षया मृदुत्वं यथा, तथा यस्य यदपेक्षया वैषम्यादिकं विवक्ष्यते तत्रास्यप्रवृत्तिः। अल्पान्तरत्व विवक्षायां तु पाषाणेष्टिका न्यायोवतरति ।
- **प्रशनोपनिषदि** मक्षिकान्यायः अस्ति। अत्र यथा मक्षिकामधुरराजमुत्क्रामन्तं सर्वा एवोत्क्रामन्ते तस्मिंश्च प्रतिष्ठमाने सर्वा एव प्रतिष्ठन्त एवं वाङ्मनश्चक्षुः श्रोत्रं च ते प्रीताः प्राणं स्तुवन्ति।

---

[10]राजाराधकान्त देव, शब्दकल्पद्रुम vo.l.2 नाग् पब्लिषर्स दिल्लि.2003.

[11]तर्कवाचस्पति वाचस्पत्यम् – वारणासि – चौकम्बा संस्कृत आफीस् 2003.

[12]अमरसिंहः - अमरकोशः द्वितीयकाण्ड चौकम्बा संस्कृत आफीस् वारणासि 2008.

- **रामायणंस्य** अयोध्यकाण्डे गतजलसेतुबन्धनन्यायः दृश्यते। अत्र जले स्थिते एव सेतुनिर्माणं कर्तव्यं भवति, गते जले तु सेतुबन्धनं निरर्थकमेवेति न्यायोऽयं विवृतः प्राक्।
- **महाभारते** शान्तिपर्वस्य ईषुकारन्यायः अस्ति। मनस एकाग्रतां ज्ञापयत्यं न्यायः।यथा कश्चन ईषपकार ईषून् कुर्वन् स्वकार्य व्यग्रतया समीप एव सपरिवारं गच्छन्तं राजानं नावलोकितवानिति न्याय स्वरूपम।
- **पूर्वमीमांसायाम्** गुडजिह्विकान्यायः पुरस्कारेण वेदेऽपि अर्थवादद्वारा कष्टसाध्य यज्ञयागादिकृतुषु मनुजानां प्रवृत्तिः कल्पयति। यथा तिक्तताभिया निम्बपानमकुर्वाणस्य बालस्य जिह्वायां गुडलेपं दत्वा पित्रादिस्तं निम्बं पाययति एव मर्थवाद वाक्यानि बह्वायाससाध्ये कर्मण्यप्रवर्तमानं पुरूषं स्वर्गाक्षय्यादिकं क्षावयति प्रवर्तयति ,फलश्रुतिरपि रोचनार्थ इति वाचस्पत्यम्।
- **पतञ्जलिमहाभाष्यं** स्थालीपुलाकन्यायः दृष्यते। लौकिक व्यवहार निमित्तीकृत्य प्रवृत्तोऽयं न्यायः। पुलाकः सिध्दभक्तकः। स्थाल्यामेकमोदनं सिध्दं दृष्ट्वा सर्वं पक्वं जातमित्यनुमीयते। यत्र लिङ्गमेकत्रापि दृश्यमानं तुल्यन्यायानां सर्वेषां धर्मवत्तां ज्ञापयति तत्रास्य न्यायस्य प्रवृत्तिः।
- **तैत्तिरीयभाष्ये** शाखाचन्द्रन्यायः आस्तीत्। तरूशाखाग्रदृष्टयैव सोमं यद्वत्प्रदर्शयेत् विष्कोशं कोशदृष्टयैव प्रतीचि ब्रह्म दर्श्यते। नन्वत्र सूत्रे ब्रह्मस्वरूप लक्षणं नोक्तं न च तदन्तरेण स्वरूपमवगम्यते प्रकृष्टप्रकाशात्मत्वमनुत्तवा शाखाग्रे चन्द्र इत्येवोक्ते चन्द्रस्वरूपानवगमात्।
- **काव्यप्रकाशे** शतपत्रपत्रशतभेदन्यायः दृश्यते। अत्र कासांचित्क्रियाणां किञ्चित्कालभेद संभवेऽपि शतपत्रपत्रशतभेदन्यायेन यौगपद्यं विरहातिशयद्योतनाय विवक्षितमिति लक्षणानुगतिः। अत्र व्यग्यप्रतीतेर्विभावादिप्रतीतिकारणकत्वात्क्रमोऽवश्यमस्ति किन्तूत्फल पत्रशतव्यतिभेदवल्लाधवान्न संलक्ष्यते।
- **कामन्दाकिनीतिसारं** अत्र सुंन्दोपसुन्दन्यायः अन्योन्यनाश्यनाशक भावविवक्षितायां सुन्दोपसुन्दन्यायः। यथा हि सुन्दोपसुन्द सञ्ज्ञौ सहोदरावसुरौ तिलोत्तमार्थ वध्यधातकभावेनोभावापि नष्टाविति भारते प्रसिध्दम्। तथा वीचीतरङ्गन्यायेनोत्पन्नानां कार्यशब्दनाश्यानामन्त्योपान्त्यशब्दौ परस्परेण नाश्यावन्त्या उपान्येनोपान्त्यान्त्येनेति केचित्तार्किकाः। ननु परस्परविरोधशीला गुणाः सुन्दोपसुन्दवत्परस्परं ध्वसन्त इत्येव युक्तं प्रागेव तेषामेकक्रियाकर्तृतायाः।

- **कुमारसंभव** काव्यस्य विषवृक्षन्यायः दृश्यते। अन्यो वृक्षस्तावदास्ताम् विषवृक्षोपि कुतश्चित् कारणात् सम्यग् वर्धयित्वा स्वयं छेत्तुमनर्ह इति न्यायार्थः। एवं स्वार्जितस्य निकृष्टस्यापि स्वयं नाशनं न युक्तमिति विवक्षयामास्य प्रवृत्तिः।
- **नैषधीयचरितम्** याचितकमण्डन न्यायः दृश्यते। विवाहाद्युत्सवदिवसेषु स्त्रियस्सामान्यतः स्वबन्धुभ्यः मित्रेभ्यो वा आभरणानि स्वीकृत्यात्मानं मण्डयन्ति। उत्सवसमाप्तेरनन्तरं च तानि तेभ्यो ददति इति न्यायस्वरूपम्। अत्र याचितवस्तुसमुदायेन यथात्मने मण्डनं भवति तथाऽत्रापि भावः।
- **शिशुपालवधस्य** धुणाक्षरन्यायः दृश्यते। अत्र धुणः कीटभेदः तेन यथेष्टं वंशस्य खोदने कृते ततो रेखासन्निवेश भेदेन दैवाद्यथाक्षरा कृतिनिष्पत्तिः एवमन्यार्थं प्रवृत्तस्य दैवादन्यार्थस्य यत्र निष्पत्तिर्विवक्ष्यते तत्रास्य प्रवृत्तिः।

**अलंकारशास्त्रेलैकिकन्यायः**

## 1.दण्डापूपिकान्यायः

**कैमुत्येनार्थसंसिध्दिः काव्यार्थापत्तिरिष्यते**

**स जितस्त्वन्मुखेनेन्दुः का वार्ता सरसीरूहाम् इति।**

अत्र इतः पूरिव पद्ममानि येनजितानि स चन्द्र एवेदानीं त्वन्मुखबिम्बेन जित इत्युक्त्या पद्मानांजितत्वं दण्डपूपिकान्यायेन सिध्यत्येव। दण्डाकर्षणे तदवलम्बिनामपूपानामाकर्षणं यथार्थ सिध्दं भवति, तद्वत्। अयं न्यायस्य दण्डस्याखुना भक्षणे प्रतीते तत् संलग्नस्यापूपस्य भक्षणमर्थात् यथा प्रतीयते, एवं दुष्करे कस्मिंश्चिदर्थे कृतमन्यस्य सुकरस्य कृतत्वमर्थात् सिध्दं प्रयीयते इति विवक्षायामासस्य प्रवृत्तिः। भुक्तेति कुवलयानन्दः।।

## 2.शतपत्रपत्रशतवेदनन्यायः

**बहूनां युगपदभावभाजं गुम्फः समुच्चयः** इति लक्षणम। अविरोधेन सम्भावित यैगपद्यादीनां गुम्फनं समुच्चयो भवति। यथा – बिभ्राणा हृदये त्वया विनिहितं प्रेमाभिधानं नवं शल्यं यद्विदधाति सा विधुरिता साधो तदाकर्ण्यताम् रोपे शुष्यति, ताम्यति,प्रलयति प्रम्लायति प्रेह्वति , भ्राम्यत्त्युल्लुठति प्रणस्यति गलत्युन्मूर्धति, त्रुद्यति इत्यत्र कासांचित् शयन भ्रमणादि क्रियाणां किञ्चित् कालातिशय द्योतनार्थम्। **3.प्रदीपन्यायः**

**वदन्ति वर्ण्यावर्ण्यानां धमैक्यं दीपकं बुधाः** इति लक्षणम्।

प्रस्तुतानामप्रस्तुनामेकधर्मान्वयो दीपकं भवति। यथा मणिः राणोल्लीढः समरविजयी हेतिदलितो मदक्षीणो नागः शरदि सरितः श्यान पुलिनाः कलारोषश्चन्द्रः सुरतमुदिता बालवनिता तनिम्ना शोभन्ते गलितविभवाश्चार्थिषु नृपाः अत्र प्रस्तुतानां नृपाणामप्रस्तुतानां मण्यादीनां च शोभैक धर्मान्वयः। प्रस्तुतैकनिष्ठः समानो धर्मः प्रसङ्गादन्यत्रोपकरोति। प्रसादार्थमारोपितो दीपोभ्ययामिव इति प्रदीप सादृश्याद्दीपकमित्युच्यते।

## 4.खलेकपोतन्यायः

अहं प्रथमिकाभाजामेककार्यान्वयेपि सः कुलं रूपं वयो विद्या धनं च मदयन्त्यमुम् इति यत्रैकः कार्यसिध्दिहेतुत्वेन प्रकान्तस्तत्रान्येपि यद्यमहमिकया खले कपोतन्यायेन तत्सिध्दिं कुर्वन्ति सोपि समुच्चयः। यथा मदे आभिजात्य मेकं समग्रं कारणं ताद्वत् रूपादिकमपि तत्साधनत्वेनावतरति। यत्र सर्वे पदार्थाः युगपत् परस्परेणान्वयिनो भवन्ति तत्रास्य न्यायस्य प्रवृत्तिः।

## 5.काकतालीयन्यायः

अतर्कितेष्टलाभे अतर्कितानिष्टलाभे चायमवतरति। तथाहि अकस्मात् महाफलस्यागरे पतनात् काकस्योपभोगलाभः एवं तत् फलस्य शिरसिपतनात् काकस्यानिष्टलाभः। तत्रानिष्टलाभे – फलन्ति काकतालीयं तेभ्यः प्राज्ञा न बिभ्यति इति (वेणी संहारे) उदाहरणं भवति।

**इष्टवाप्तौ यत्तयामेलनं तत्र लाभो मे यश्च सुक्षुवः।**

**तदेतत्तु काकतालीयमवितर्कितसंभवम् (चंन्द्रालोकः)**

इत्युदाहरणं भवति। एतत् तालफलं यथा काकेनोपभुक्तं रहोदर्शनक्षुभितहृदया तन्येवं मया।

## उपसंहारः

अलङ्कारशास्त्रे केषांचिदलङ्काराणां न्यायमूलत्वं विद्यते। अस्मिन् पत्रे लौकिकन्यायशब्दनिर्वचनं, न्याशब्दस्यार्थिकविचारं , लौकिकन्यायलक्षणानि, तेषां प्रयोजनानि लौकिकन्यायाः प्राचीनैः वेदवाङ्मये च कुत्र कुत्र प्रयुक्ता इति विचारणपूर्वकमैतिहासिकचित्रणं यथाप्रकरणं निरूपिताः। परन्तु, एवं प्रेणापि कर्तृ शक्यत इति ज्ञापनायैव कश्चन मार्ग अनुसृतः। अस्मिन् सन्दर्भे मम दृष्टिपथमागतानां पञ्च न्यायनां विवरणादिकं दत्तमासीत्। अथअलङ्कारशास्त्रान्तर्गतानां अलंकारानां ,दृष्टान्तानां ,व्यवहाराणां ,प्रयोगाणां च विवरणं किञ्चिदेव दत्तम्। अलंकारशास्त्रे एतेषामानवश्यकता निरूपणाय चात्र प्रयत्नं कृत्वा तेषामपि प्राधान्येन सम्पूर्णो भवति।

## संन्दर्भग्रन्थसूची

1.**अमरकोशः**– अमरसिंहः, चौखम्बा संस्कृत सिरीज् आफीस् , वाराणसी, १९७०.

2.**अथर्ववेदः** – सार्वदेशिक आर्यप्रतिनिधिसभा,महर्षि दयानन्दभवन, नई दिल्ली.

3.**ऋग्वेदः**– सार्वदेशिक आर्यप्रतिनिधिसभा नई दिल्ली.

4.**काव्यप्रकाशः** – पुल्लेलश्रीरामचंन्द्रः,संस्कृत आकाडमी,हैदराबाद्.

5.**काव्यालङ्कारसूत्राणि**– वामनः, चौखम्बा प्रकाशनम् , वाराणसी,१९७१.

6.**महाभाष्यम्**– पतञ्जलिः ,चौखम्बा विद्याभवन, वाराणसी, १९८८.

7.**महाभारतम्** –व्यासः ,भण्डारकर ओरियण्टल् रूसर्च इन्स्टिट्यूट् ,पूना.

8.**मनुस्मृतिः** – मनुः मोतीलालबनारसीदास, दिल्ली,१९८३.

9.**रघुवंशम्** – कालिदासः, चौखम्बा संस्कृत सङ्घटन् ,वाराणसी,१९८५.

10.**रामायणम्** – वाल्मीकिः, विजयमुद्रशाला , चित्तूरु,आन्ध्रप्रदेशः।

11.**निरूक्तम्**– यास्कः, चौखम्बा संस्कृत प्रतिष्ठान् , दिल्ली, १९८९.

**इति शम्**

# कुमारसम्भव महाकाव्ये पर्यावरणस्य परिशीलनम्

**चन्दा प्रकाशः,**

Mobile No: +919395127264

E Mail: *anjaliprakashchanda@gmail.com*

**'सम्'** पूर्वकात् 'डुकृञ् करणे' धातोः **क्त** प्रत्यये कृते संस्कृतशब्दो निष्पद्यते। यस्यार्थो भवति परिष्कृतो दोषरहितः शुद्धो वा । महापुरुषैः शिष्टपुरुषैर्मननसीलैर्वा विद्वद्भिर्व्यवहृता भाषा संस्कृतभाषोच्यते । एवं सुरवाणी, देववाणी, गीर्वाणवाणी, सुरभारती, देवभाषा प्रभृति नामभिर्लोके विख्यातेयं संस्कृतभाषा । भाषेयं विश्वस्य प्राचीनभाषासु विशिष्टरूपेण नैकविषयपरिगण्यते । एषा भाषा रम्या, दिव्या, सरला, सरसा गुणैरुपशोभते। इयं दिव्यायत एषा भाषा परिष्कृता, यथोक्तमपि ---

**"यत् परिष्कृतं तदेव संस्कृतम्"** इति ।

संस्कृतभाषा संसारस्य सर्वासां भाषाणां जननी, भारतस्यापूर्वो निधिः सुविशालसाहित्यमणिमाणिक्या इति सर्वेषामेव भाषाविज्ञानविदुषां निर्विवादो विषयः । इयं भाषा वैदिकं–लौकिकभेदेन द्विविधं भवति । वैदिकसाहित्ये चत्वारो वेदाः, लौकिकसाहित्ये महर्षेर्वाल्मीकेरादिकाव्यं रामायणं मकुटायते ।

जीवननिर्माणार्थं, नैतिकोन्नत्यै, आध्यात्मिकशान्तेः परिवर्तनाय च ये मानवीयगुणानामावश्यकास्ते सुमधुरविवेचनमत्र प्राप्यते । अत एवं श्लाघ्यते---

**"संस्कृतं नाम दैवी वागन्वाख्याता महर्षिभिः"**

कवेश्शब्दार्थयोः प्रयोगे जागरूकतया शब्दानां परिवृत्त्यसहिष्णुता शब्दार्थयोरर्थवैचित्री व्यञ्जकत्वे अन्योन्यसहकारिता च कवितायां दृश्यते । कवयः क्रान्तदर्शिनः । यत्र रविरश्मिर्न प्रविशति तत्रापि गच्छति खलु कविर्दृष्टिः । यत्र क्रान्तदर्शित्वं तत्र कवित्वमिति । कवेः कर्म काव्यम्, कविं एवं प्रस्तूयते ---

**अपारे काव्यसंसारे कविरेव प्रजापतिः ।**

**यदस्मै रोचते विश्वं तथेदं परिवर्तते ।**।य.वे.40-7

संस्कृतकाव्यस्योदयो यद्यपि प्रशान्तपावने तपोवने जायत, तथापि तस्य विकासो राज्ञां प्रसादेष्वभूदिति कथनं सत्यादपेतम् । राज्ञामाश्रये कवित्वं प्रस्फुटति स्म । राज्ञामेव रङ्गशालासु तेषां कृतयोऽभ्यनीयन्त ।

राज्ञामाश्रयमवाप्यैव संस्कृतकाव्यं सर्वांशतो विकासमभजत । प्राज्ञैः प्रतिपादितं काव्यलक्षणमानन्दवर्धनः ध्वन्यालोके **शब्दार्थशरीरं काव्यमिति** कथयति । दण्डिना काव्यादर्शे **शरीरं तावत् इष्टार्थव्यवच्छिन्नापदावली** इति **तददोषौशब्दार्थौ सगुणावदलङ्कृती पुनः क्वापि** इति मम्मटः काव्यप्रकाशे विशदयति । जगन्नाथपण्डितः रसगङ्गाधरे **रमणीयार्थप्रतिपादकः शब्दः काव्यमिति** । विश्वनाथः साहित्यदर्पणे **वाक्यं रसात्मकं काव्यम्** इति उट्टङ्कयति । नगरार्णवशैलादि अष्टादशवर्णनात्मकं काव्यं महाकाव्यमित्युच्यते ।

एवं भूतः स्वप्रतिभाद्यद्भुतगुणैर्विभूषितः कविकुलकमलदिवाकरो महाकविकालिदासः इति साधु निरूपयति । कविशिरोमणिः कविसम्राट् इति एतत्पदमद्यापि अलङ्करोति । संस्कृतसाहित्यजगति अस्य महाकवेः तदेव स्थानं विद्यते । यथा आंग्लसाहित्ये षेक्स्पीयर् अनन्तख्यातिं लेभे । तद्वत् कविकुलगुरुः संस्कृतसाहित्य-जगति विशिष्टख्यातिं उपलभ्यते ।प्राचीनकालात् राष्ट्रकविरिति अन्वर्थं नाम जग्राह एवम्...

**पुरा कवीनां गणनाप्रसङ्गे कनिष्ठिकाधिष्ठितकालिदासः ।**

**अद्यापि तत्तुल्यकवेरभावादनामिका सार्थवती बभूव ।।** अप्प.दी.कुव.प्रस्ता

सामान्यतो महाकविरसौ चन्द्रगुप्तद्वितीयस्य राज्यकालेऽवस्थित अभूदित्याधुनिकविदुषां मतम् । साक्षात् वाग्देव्याः सरस्वत्याऽऽवतारोऽभूदसौ । एतस्य खलु महाभागस्याद्भुता कल्पनाशक्तिः, सर्वतोमुखी प्रतिभा उत्कृष्टपूर्वं प्रकृतिप्रेम, प्रौढतरं श्रव्यदृश्यकाव्यनिर्माणकौशलं च आसीत् । कालिदासस्य कालः ईशवीयपूर्वि प्रथमशताब्दिरिति केचन पण्डितैः प्रतिपाद्यते ।

कवितिलकः कालिदासः कुमारसम्भवम्, रघुवंशः इति महाकाव्यद्वयम्, ऋतुसंहारः, मेघदूतम् इति गीतिकाव्यद्वयम्, मालविकाग्निमित्रम्, विक्रमोर्वशीयम्, अभिज्ञानशाकुन्तलम् चेति त्रीणि नाटकानि व्यरचयत् । एताः कृतयः संस्कृतसाहित्यस्यामूल्यनिधिरूपेण विराजन्त इति कथनेन काचित् विप्रतिपत्तिः ।

एतद्धि सप्तदशसर्गनिबद्धं महाकाव्यमस्ति । अस्यान्त्या नवसर्गाः कालिदासोत्तरकालभवेन केनचित् कविना विरचित इति केचन विदुषां मतम् । अत्र न केवलं दैत्यानामपितु जगति यत्किञ्चन भव्यमस्ति । तस्य सर्वस्य विनाशार्थं बद्धपरिकरं तारकं नाम असुरं व्यापादयितुमवतीर्णस्य गौरीशङ्करयोः सुतस्य कार्तिकेयस्य जन्मकथा साधु निबद्धा ।

कुमारसम्भवकथा शिव-पद्मपुराणयोः मध्ये उपलभ्यते । तां कथां एव कविः इतिवृत्तरूपेण स्वीकृतवान्। प्रथमसर्गे देवगन्धर्वाणामपि क्रीडास्थलायमानस्य हिमवतः रमणीयं वर्णनमारभ्य पार्वतीजननम्, विद्याभ्यासः शिवस्य तपः, मदनदहनम्, पार्वत्याः तपः, ब्रह्मचारी वेषधारणेन शिवेन पार्वत्याः परीक्षा, शिवपार्वत्योः विवाहः,

तयोः श्रृङ्गारक्रीडा, कुमारजननम्, कुमारेण तारकासुरसंहरणमित्यादि प्रधानसन्निवेशाः अस्मिन् काव्ये वर्णिताः। प्रत्येकः काव्यारम्भे हिमालयवर्णनम्, तृतीयसर्गे वसन्ततु वर्णनम्, चतुर्थसर्गे रतीविलापः, पञ्चमसर्गे शिवपार्वत्योः संवादश्च कवेः प्रतिभाजनितसन्निवेशाः ।

यथा कामतः एव स्पष्टीभवति कालिदासस्य कुमारसम्भवं नाम महाकाव्यं कुमारकार्तिकेयस्य जन्मकथा। कार्तिकेयः शिवपार्वत्योः पुत्रः । ननु अस्य जन्म तारकासुरं संहर्तुमेवाभवत् । पर्यावरणदृष्ट्या शिवोऽस्ति परमपुरुषस्य रूपम् । पार्वती च पृथिव्यां प्रकृत्याः रूपम् । पुरुषप्रकृत्योः समागम एवं सृष्टेः कारणम् । अतः कार्तिकोयोऽस्ति सृष्टिरूपम् । यदा कदा पर्यावरणविनाशकः तारकासुर एनां प्रकृतिं विनाशयति तदा सृष्टिसंरक्षकरूपेण कार्तिकेयः अस्यासुरस्य संहरणं करोति।एवं एतत्काव्यं पर्यावरणस्य प्रतिबिम्बरूपेण शोभते।

मानवजीवने पर्यावरणस्य स्थानं प्रमुखं भवति । अव्यक्तस्य सूक्ष्मस्य चेतनस्य कश्चिद् पदार्थस्य स्थूलसाकारयोः व्यक्तस्वरूपः तत्सर्वं पर्यावरणपदेनावगम्यते । जीवानां निर्जीवानां मध्ये सम्बन्धतत्त्वमेव आवरणशास्त्रमिति (Ecology) कथ्यते । अस्य पदस्य प्रथमोपयोगकर्ता जर्मन् महोदयः रीटर् । आवरणस्य संयोगे अनेकमूलक्रियात्मकपदार्थाणामवसरञ्च अनिवार्यतां सूचयति । एतदेव आवरणव्यवस्था इति (Eco system) नाम्ना प्रस्तूयते । अस्यपदस्य प्रथमप्रयोक्ता जर्मन् महोदयः ट्रान्सिले । जीवानां निर्जीवानां मध्ये निरन्तरपदार्थविनिमयव्यवस्था एव **आवरणव्यवस्था** इति वैज्ञानिकशास्त्रं विशदयति ।

